




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com









సంపుటి : 19 | సంచిక : 53 | వెల : 4 | బుధవారం 05 ఫిబ్రవరి 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12


## వికసిత భారత్ తమ ధృడసంకల్పం
# ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం

**రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం**
**రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం**
**తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు**
**కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు**
**ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం**
**రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4:**రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ ధృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు.

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు
## పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
### హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4:** బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీ లోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధి లోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిది లోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు

## ఫిరాయింపుదారులకు షాక్
### సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నోటీసులు



**హైదరాబాద్,ఫిబ్రవరి4:**పార్టీ మారిన ఎమ్మెల్యేకు షాక్ తగిలింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయింపులపై లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని నోటీసుల్లో పేర్కొన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని సుప్రీంకోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది.

## కేంద్రానికి కులగణన దారి చూపిస్తుంది
# కులగణనతో చరిత్ర సృష్టించాం
### : సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి4:**తెలంగాణలో కులగణన కేంద్రానికి దారి చూపిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. 56 శాతం బీసీలు, 17.5 శాతం ఎస్సీలు మొత్తం 73.5 శాతం ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ప్రధానిపై కూడా ఒత్తిడి పెరుగుతుందని.. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నామని తెలిపారు. సభలో ప్రవేశపెట్టే డాక్యుమెంట్ భవిష్యత్‌లో ఎపుడైనా రిఫరెన్స్ డాక్యుమెంట్ అవుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. దేశంలోనే మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించామని.. పకడ్బందీగా సర్వే చేసి సమాచారం సేకరించామని ముఖ్యమంత్రి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు, మంత్రివర్గ ఉపసంఘం, ఏక సభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం వెళ్తామని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్త శుద్ధి లేదన్నారు. వారిని పరిగణనలోకి తీసుకోవడం లేదని.. ప్రతిపక్ష నాయకుడు సభకు రావాలి కదా అని ప్రశ్నించారు. కులగణన రాజకీయం కోసం చేయడం లేదు ఈ డాక్యుమెంట్ ను డెడికేటెడ్ కమిషన్ తీసుకుటుందని.. కమిషన్ తగిన నిర్ణయం తీసుకొంటుందన్నారు. 88 జనరల్ సీట్లలో 30 సీట్లు బీసీలకు ఇచ్చాం, 33 శాతం సీట్లు ఇచ్చామని తమకు చిత్తశుద్ధి ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్టు ఇచ్చిన క్లిమిలేయర్ ను తిరస్కరించామని.. బీసీ రిజర్వేషన్ల పై కోర్టు ఆదేశాల మేరకు కమిషన్ వేశామన్నారు. కోర్టు ఆదేశాల మేరకే కమిషన్ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అసెంబ్లీ కి రాని వారు అసెంబ్లీ టైం గురించి మాట్లాడుతున్నారుని విమర్శించారు. ఉదయమే సభ ప్రారంభించి వెంటనే వాయిదా వేయడంపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. సమగ్ర కుటుంబ సర్వే గురించి కొంత మంది మాట్లాడుతున్నారని.. ఆ రిపోర్ట్ ఎక్కడ ఉందో కూడా తెలియదని రేవంత్ చెప్పుకొచ్చారు.

# యధాతథంగా పాతపన్ను విధానం
## రద్దు చేసే ఆలోచన లేదన్ననిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4:**యధాతథంగా పాతపన్ను విధానం ఉంటుందని, దానిని రద్దు చేసే ఆలోచన లేదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. కొత్త పన్ను విధానాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో పాత పన్ను విధానాన్ని రద్దు చేస్తారన్న ప్రచారం నేపథ్యంలో దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. పాత పన్ను విధానం రద్దు చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఇండియాటుడే- బిజినెస్‌టుడే నిర్వహించిన 2025 రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సందర్భంగా దీనిపై మాట్లాడారు. 'పన్ను చెల్లింపుదారులందరూ కొత్త పన్ను విధానంలోకి మారాలని మీరు భావిస్తున్నారా?' అంటూ ఎదురైన ప్రశ్నకు నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పాత పన్ను విధానం రద్దు చేయాలన్న ప్రతిపాదన తమ వద్ద లేదన్నారు. పన్ను ఫైలింగ్ విధానం సరళంగా ఉండాలనే ఉద్దేశంతో కొత్త పన్ను విధానం తీసుకొచ్చినట్లు చెప్పారు. కొత్తగా తీసుకురాబోయే ఆదాయపు పన్ను చట్టం గురించి కూడా ఈ సందర్భంగా ప్రస్తావన వచ్చింది. 1961లో తీసుకొచ్చిన పాత ఆదాయపు పన్ను చట్టం స్థానంలో అనేక మార్పులు, చేర్పులతో కొత్త ఆదాయపు పన్ను చట్టాన్ని ప్రవేశపెట్టనున్నట్టు వెల్లడించారు.

# నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని
## త్రివేణి సంగమంలో స్నానం ఆచరించనున్న మోడీ



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి4:** ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం పాల్గొనన్నారు. ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి దిల్లీ బయల్దేరుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు.

# ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ప్రకటన
## అసెంబ్లీలో ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**వర్గీకరణ అమలుకు కట్టుబడి ఉన్నట్లు వెల్లడి**
**కమిషన్ నివేదిక మేరకు రిజర్వేషన్ల అమలు**
**తనజీవితంలో చరిత్రలో నిలిచిపోయే రోజు**



**హైదరాబాద్,ఫిబ్రవరి4:**ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అమలు కోసం ఏకసభ్య కమిషన్ వేశామని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీలో ముఖ్య మంత్రి ప్రకటన చేశారు. వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిషన్ సిఫారసు చేసింది. కమిషన్ పలు జిల్లాల్లో పర్యటించి సమగ్ర నివేదిక రూపొందించింది. నేరుగా ప్రజలను కలుసుకుని విజ్ఞప్తులు సేకరించింది. మరికొందరు కమిషన్‌కు ఆన్‌లైన్ ద్వారా విజ్ఞప్తులు అందించారు. 82 రోజుల్లో కమిషన్ తన నివేదికను అందించింది. 15 శాతం ఎస్సీ రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను గ్రూప్-1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సిఫారసు చేసింది.గ్రూప్-1లోని 15 ఉపకులాలకు 1 శాతం రిజర్వేషన్ (జనాభా 3.288 శాతం), గ్రూప్-2లోని 18 ఎస్సీ ఉపకులాలకు 9శాతం రిజర్వేషన్ (జనాభా 62.74 శాతం), గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5శాతం రిజర్వేషన్ (జనాభా 33.963శాతం) కల్పించాలని వర్గీకరణ కమిషన్ తన నివేదికలో పేర్కొంది. ఎస్సీ కులాల గ్రూప్‌లకు రోస్టర్ పాయింట్లు, క్రిమీలేయర్ విధానాన్ని కూడా అమలు చేయాలని కమిషన్ సిఫారసు చేసింది. ఎస్సీ వర్గీకరణ, కులగణన.. నా రాజకీయ జీవితంలో అత్యంత సంతృప్తినిచ్చిన అంశాలు. నా రాజకీయ జీవితంలో ప్రత్యేకంగా గుర్తుండి పోతుందని సిఎం రేవంత్ అన్నారు. ఎందరో ముఖ్యమంత్రులకు రాని అవకాశం నాకు వచ్చింది.

## కులగణనకు కేబినేట్ ఆమోదం
### కేటినేట్ భేటీలో సిఎం రేవంత్ రెడ్డి కామెంట్స్



**హైదరాబాద్,ఫిబ్రవరి4:**తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అవడం హాట్ టాపిక్‌గా మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. ఫిరాయింపు మీద లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. తాజాగా ఈ వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రొసీజర్‌లో భాగంగానే ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ అయ్యాయని తెలిపారు. సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.


## టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్
# ఫలితాలకు మార్గం సుగమం




**హైదరాబాద్,ఫిబ్రవరి4:** తెలంగాణ రాష్ట్రంలో టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలకు మార్గం సుగమమైంది. ఈ ఫలితాల విడుదలకు అడ్డుగా ఉన్న రెండు కేసులను సుప్రీంకోర్టు కొట్టేసింది. దీంతో వచ్చే 10, 12 రోజుల్లోనే గ్రూప్ 1 మెయిన్స్ ఫలితాలను విడుదలకానున్నాయి. ఈ మేరకు టీజీపీఎస్సీ కసరత్తు చేస్తుంది. జీవో 29ను సవాలు చేయడంతోపాటు వికలాంగుల రిజర్వేషన్ అంశాలపై పలువురు గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. దానిపై టీజీపీఎస్సీ కేవియట్ పిటిషన్ దాఖలు చేయగా.. ఇటీవల అత్యున్న ధర్మాసనం విచారణ జరిపి అభ్యర్థుల పిటిషన్లను కొట్టివేసింది. దీంతో గ్రూప్ 1 ఫలితాల విడుదలకు అన్ని అడ్డంకులు తొలగినట్లైంది. తెలంగాణ రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే టీజీ ఐసెట్ 2025 నోటిఫికేషన్ మార్చి 6న విడుదల కానుంది. ఈ మేరకు ఉన్నత విద్యా మండలి వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదల తర్వాత మార్చి 10 నుంచి దరఖాస్తులు స్వీకరన చేపడతారు. టీజీ ఐసెట్ సెట్ కమిటీ సమావేశాన్ని సోమవారం మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో నిర్వహించగా.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఐసెట్‌కు మే 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.

## చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వంతో
# రిటైర్మెంట్ ఉద్యోగులకు ఇబ్బందులు

**కనీసం హాస్పిటల్‌కు వెళ్దామన్న డబ్బుల్లేని పరిస్థితి : హరీశ్‌రావు**



**హైదరాబాద్,ఫిబ్రవరి4:** చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, దీనిలో భాగంగానే రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులూ తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. ఈ పోలీస్ అధికారి ఆవేదన చూస్తే హృదయం కలచివేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. 30 ఏళ్లకు పైగా ప్రభుత్వ ఉద్యోగిగా సేవలందించిన ఠాగూర్ నారాయణ సింగ్ ఇలాంటి పరిస్థితుల్లో ఉండటం చాలా బాధాకరమని హరీష్‌రావు వాపోయారు. ఒకవైపు ఆ అధికారి రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు, మరోవైపు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక ఆర్థిక సమస్యలు చుట్టుముట్టి ఆందోళన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరోగ్య భద్రత కార్డుతో చికిత్స చేయించుకుందామని ఆస్పత్రికి వెళ్తే ఆ కార్డు చెల్లదని పంపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ విశ్రాంత పోలీసు ఉద్యోగికి శాపంగా మారిందని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఒక నారాయణ సింగ్ సమస్య కాదని.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రిటైర్డ్ అయిన 8000 మంది ప్రభుత్వ ఉద్యోగుల జీవన్మరణ సమస్య అని చెప్పారు. రేవంత్ రెడ్డికి ఉద్యోగుల పట్ల ఏమాత్రం ప్రేమ ఉన్న వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. వైద్యసేవలు పొందడంలో అంతరాయం కలగకుండా ఈహెచ్ఎస్, పోలీస్ ఆరోగ్య భద్రత కార్డులు ఆస్పత్రుల్లో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ లో వ్యాపారస్తుల నిరసన



**వరంగల్:** వ్యాపారి మృతి చెందిన ఘటనపై అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహంమార్కెట్లో మౌలిక వసతులు కల్పించాలంటూ డిమాండ్ మార్కెట్ లో ప్రారంభం కాంటాలు

# సమిష్టి కృషితో కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు తెచ్చి మేలు చేద్దాం

**ఢిల్లీ లో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి నారా లోకేష్ సమావేశమైన టీడీపీ ఎంపీ లు**



**న్యూఢిల్లీ:** కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు రాబట్టాలని, ఐక్యత ఉండటం వల్లే విశాఖ స్టీల్ ను కాపాడుకోగలిగాం, రాష్ట్ర ప్రయోజనాల విషయ ంలో ఇక ముందు కూడా ఇదే పంథా కొనసాగిద్దా మని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీలో కేంద్ర మంత్రులు శ్రీనివాస వర్మ, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీ, బైరెడ్డి శబరి , బీజేపీ నేతలు మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ లు కలిసి కట్టుగా పనిచేయడం వల్ల తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు రాబట్టగలిగామని, ఇంకా ఎక్కువ నిధులు తెచ్చేలా పనిచేద్దాం అన్నారు.

# అధిక వసూళ్లకు పాల్పడుతున్న మీసేవ, ఆధార్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి

**- డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెంకల సురేష్**



**మంథని,ఫిబ్రవరి 04(న్యూస్ 9):** మంథని పట్టణంలో నిర్వహించబడుతున్న మీసేవ, ఆధార్ కేంద్రాలు, ఇతర ఆన్లైన్ సర్వీసెస్ కేంద్రాలు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుండి నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని మంథని తాహసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందించడం జరిగింది ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ పథకం అయిన పీఎం విశ్వకర్మ యోజన, మైనారిటీ మహిళలకు ఉచితకుట్టు మిషన్ పథకం ఈశ్రం కార్డ్ లేబర్ కార్డు నమోదు మరియు కుల ,ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, మరియు ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన పథకాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల నుండి అధిక వసూలు చేస్తున్నారని పీఎం విశ్వకర్మ పేరిట ఒక ఆన్లైన్ సెంటర్ ఏకంగా ఐదు వందల నుండి నుండి వెయ్యి రూపాయల వరకు కూడా వసూలు చేస్తుందని మరొక ఆన్లైన్ సెంటర్ ఏకంగా కార్మిక శాఖతో కుమ్మక్కై కార్మిక శాఖ నుండి వచ్చే రాయితీలపైన ఐదు వేలనుండి ముప్పై వేల రూపాయల వరకు నిర్బంధంగా వసూలు చేస్తున్నారని మీసేవ, ఆధార్ కేంద్రాలు బ్రోకర్లకు అడ్డాగా మారిందని అంతేకాకుండా ఈ బ్రోకర్లే నేరుగా కార్యాలయాల్లో తిష్ట వేస్తున్నారని ఏకంగా ఓ కార్యాలయంలో బ్రోకర్లే ఆఫీస్ కార్యాలయం తాళం తీసి సాయంత్రం వరకు ఆఫీసులోనే కూర్చొని లబ్ధిదారుల నుండి బ్రోకర్లు అందిన కాడికి దోచుకుంటున్నారు. పేద మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులు శాఖా పరమైన చర్యలు తీసుకోగలరని పేర్కొన్నారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య ఉన్నారు.

# వృధాగా పోతున్న భగీరథ నీళ్లు



**హత్నూర మండలం ఫిబ్రవరి 4 న్యూస్ 9** గ్రామాలలో తాగునీరు అధిక ప్రజలు అల్లాడుతుంటే అధికారులు నిర్లక్ష్యం కారణంగా భగీరథ నీళ్లు వృధా అవుతున్నాయి. సంగారెడ్డి జిల్లా నర్సాపూర్ వెళ్లే హైవే పక్కన మిషన్ భగీరథ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా భగీరథ నీళ్లు వృధాగా పోతున్నాయి. హత్నూర మండలంలో సంగారెడ్డి వెళ్లే హైవే రోడ్డు పక్కనే మిషన్ భగీరథ పైపు హెర్ వాల్ నుంచి నీళ్లు పోతున్న కానీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు తెలియజేసిన అంట్టీమునట్లు వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భగీరథ నీళ్లు వృధాగా కాకుండా ప్రతి గ్రామానికి ప్రతిరోజు భగీరథ నీళ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రశ్నించే వారిని నిర్మూలించాలనుకోవడం మూర్ఖత్వమే









**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**
**- భద్రాచలంలో ఘనంగా ప్రారంభమైన పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్**

**భద్రాచలం :** దేశంలో తాడిత, పీడిత, ఆదివాసీ అట్టడుగు పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ప్రజాస్వామిక వాదులను,కవులు, కళాకారులు, విప్లవ కమ్యూనిస్టులను నక్సలైట్ల పేరిట భౌతికంగా నిర్మూలించాలనుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రాక్షస మూర్ఖత్వపు చర్యలకు నిదర్శనాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు.మంగళవారం భద్రాచలం పట్టణంలోనీ బత్తుల నగర్ లో పి.డి.ఎస్.యు. (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఘనంగా ప్రారంభమైనాయి.ఈ జనరల్ కౌన్సిల్ ను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, దేశ సంపదను అంబానీ, ఆదాని, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో మతోన్మాద కుంపట్లు రాజేసేందుకే విద్య రంగాన్ని కాషాయీకరిస్తున్నదని, కుల, మత, భాషాధిపత్యాలను పునరుద్ధించేందుకు విద్యారంగంలో సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశ లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమైనదని అన్నారు. దేశంలో 30 కోట్ల మంది చదువులు పూర్తిచేసుకున్న విద్యార్థి ,యువతకు ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. దేశంలోని ప్రజల సామాజిక, ఆర్థిక, జీవన స్థితిగతుల్లో సమానత్వాన్ని తీసుకురాకుండా దేశంలో నక్సలిజాన్ని రూపుమాపడం మోడీ, అమిత్ షా ల తరం కాదని తెలిపారు. ప్రభుత్వాలకు ప్రజల అభివృద్ధి పట్ల ఏమాత్రం ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న అందరికీ ఉచిత విద్య, వైద్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు.నేటి విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని దోపిడి, పీడన, కుల, మత,అణిచివేత లేని సమానత్వ సమాజ స్థాపన కోసం జరిగే ప్రజా పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మొదటి రోజు "మతోన్మాద ఫాసిజం-విద్యారంగంపై దాని ప్రభావం"అనే క్లాసు ను విద్యా పరిరక్షణ కమిటీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు రమేష్ పట్నాయక్ బోధించారు. "భారత జాతీయోద్యమంలో విప్లవ విద్యార్థుల పాత్ర" అనే క్లాసును పి.డి.ఎస్.యు. మాజీ రాష్ట్ర అధ్యక్షులు ఆవుల అశోక్ బోధించారు.జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి,హన్మేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కాంపాటి పృథ్వి, ఎస్. అనిల్, నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఖిల్, ప్రవీణ్, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు నరేందర్, వెంకటేష్, సీతారాం, అజయ్, సంధ్య, కావ్య, రాకేష్, మహేందర్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

# చూడు..చూడు పేదల బతుకులు..

**అవి కూలుతున్న గోడలు..**
**తెగిన గాలిపటాలు రాయి..**
**రాయి అవే రాయి..**
**ప్రతీ ఇంటా చీకటే..**
**ప్రతీ కంటా కన్నీరే..**
**నీ అక్షరం అజరామరం..**
**నీ అడుగు రేపటి సూర్యోదయం...**





డి.జే.ఎఫ్ స్టేట్ మీడియా సెక్రటరీ సీనియర్ జర్నలిస్ట్ నాయికోటి పవన్ కుమార్ ప్రజాసమస్యల పరిష్కారానికి అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగేలా చేసేందుకు వార్తా కథనాలు అవసరం. విలేకరులకు ప్రత్యేక గుర్తింపును కూడా కథనాలే సాధించిపెడతాయి. వార్తా కథనం ఎలా సేకరించాలి? ఎలా ప్రారంభించాలి? ఎలా ముగించాలి? అన్న ప్రశ్నలకు కసరత్తు తప్పకుండా చేయాల్సి ఉంటుంది. విలేకరులు తమ సామాజిక బాధ్యతను సంపూర్ణంగా నెరవేర్చేందుకు వార్తలతో పాటు, వార్తా కథనాలు ఎంతగానో దోహదపడతాయి.వివిధ ప్రజాసమస్యలపై విలేకరులు అందించే కథనాలు ప్రభుత్వాన్ని కదిలిస్తాయి. అధికారులు తమ బాధ్యతను గుర్తెరిగేలా చేస్తాయి. సత్ఫలితాలను ఇచ్చే వార్తా కథనాలతో ప్రజల మనస్సును విలేకరులు గెలుచుకు ంటారు. సమాజంలో వారికి వ్యక్తిగతంగా మంచి గుర్తింపును, ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెడతాయి. కథనాలను ప్రచురించిన పత్రికలకు పాఠకుల్లో మంచి ఆదరణ దక్కుతుంది.అయితే నాణ్యమైన కథనాల సేకరణకు విలేకరులు తీవ్రమైన కసరత్తు చేయాల్సి ఉంటుంది. ముందుగా సమస్యను గుర్తించాలి. గుర్తిం చిన సమస్య పూర్వాపరాలను అధ్యయనం చేయాలి.క్షేత్రస్థాయి లోకి వెళ్ళి విలేకరి సమస్య మూలాలను వెతకాలి. బాధితులు, సంబంధిత అధికారులతో మాట్లాడాలి. అవసరమైన ఫొటోలు సేకరించాలి. ఇలా సేకరించిన వివరాలను కథనం రూపంలో తీర్చిదిద్ది ఆకర్శణీయమైన శీర్షికను రాయాలి. పదున్కైన లీడ్ రాయాలి. మధ్యలో బాధితుల అభిప్రాయాలను జోడిరచాలి. చివరగా సంబంధిత అధికారి వివరణ జతచేయాలి. ఇలా అనేక అంశాలు కథనంలో ఉంటాయి. వార్తా కథనాలకు కేస్ స్టడీలే ప్రాణం. ప్రత్యక్ష ఉదాహరణలతో రాసిన వార్తల్లో జీవం ఉట్టిపడుతూ ఉంటుంది. క్షేత్రస్థాయిలోకి వెళ్లి రాయడం వల్ల సమస్య తీవ్రతతో పాటు ఆ తీవ్రతను కళ్లకుగట్టే చక్కని ఫొటోలు, బాధితుల అభిప్రాయాలు కూడా దొరుకుతాయి. ఇలాంటి కథానాలకు పత్రికా ప్రచురణలో ఎనలేని ప్రాధాన్యత దక్కుతుంది. అయితే కథనాల్లో చాలా రకాలుంటాయి. పరిశోధనాత్మక కథనాలు, మానవీయ కథనాలు, శాస్త్రవిజ్ఞాన కథనాలు, క్రీడా, సినిమా సంబంధ కథనాలు ఇలా అనేక రకాల కథనాలు వార్త పత్రికల్లో దర్శనమిస్తుంటాయి. అన్నింటికన్నా ముఖ్యంగా పరిశోధనాత్మక కథనాలకు అత్యంత ప్రాధాన్యత ఉన్నది. అదేవిధంగా మానవీయ కథనాలు పాఠకుల గుండెని తాకి వారి మనస్సులను దోచుకుంటాయి. మానవీయ కథనాలు బాధితులకు బాసటగా నిలుస్తాయి. కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడిచే అవకాశం మీతోపాటు మీరు పనిచేసే పత్రికకూ దక్కుతుంది.' చూడు..చూడు..పేదల వాడలు..చూడు..చూడు పేదల బతుకులు..అవి కూలుతున్న గోడలు..బతకలేని బతుకులు..తెగిన గాలిపటాలు ..రాయి..రాయి అవే రాయి..' ఇలా మానవీయ కథనాలతో యావత్ పాఠకలోకాన్ని కదిలించొచ్చు..కన్నీళ్లు పెట్టించొచ్చు. బాధితులకు భరోసా కల్పించొచ్చు. అందుకే మానవీయ కథనాలు విలేకరులకు ఎనలేని ఖ్యాతిని తెచ్చిపెడతాయి. ఇక విద్య, వైజ్ఞానిక కథనాలు పాఠకుల్లో వివేకాన్ని , విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి. నూతన ఆవిష్కరణలు, సైన్స్ అండ్ టెక్నాలజీ,ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల మీద అందించే విశ్లేషణాత్మక కథనాలతో ఆయా విలేకరులు , పత్రికల ప్రతిష్ట పెరిగేలా చేస్తుంది. భారతదేశానికి వ్యవసాయమే జీవనాధారం. మూడొంతుల మంది ప్రజలు గ్రామీణ ప్రాంతంలో జీవనం కొనసాగిస్తున్నారు. అందుకే వ్యవసాయం, గ్రామీణ జీవన బతుకు చిత్రం మీద విరివిగా కథనాలు రాయాలి. ఈ వ్యవస్థ మీద కథనాలు రాసే సందర్భంలో అధ్యయనం తప్పనిసరి. అలాగే భారత రాజకీయ వ్యవస్థ మీద పార్టీల స్థితిగతులు, కార్యక్రమాలు, ప్రభుత్వాల పనితీరు ఇలా అనేక అంశాల మీద కథనాలు విరివిగా వస్తుంటాయి. ఈ కథనాలు రాసే సందర్భంలో విలేకరులు విశ్వసనీయ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని మాత్రమే కథనాలు రాయాలే తప్ప ఊహలు, ఊహాగానాలు, గాసిప్స్ వంటి అంశాలను ఆధారంగా చేసుకుని కథనాలను వండివార్చరాదు. ఇలా పత్రికా ప్రపంచంలో కథనాలకు ఎనలేని ప్రాముఖ్యత ఉన్నది. రానున్న వ్యాసాల్లో ఒక్కో కథనం మీద మరింత విపులంగా చర్చిద్దాం. మరోరోజు మరో పాఠంతో..ప్రతీ ఒక్కరూ తప్పక చదివి తమని తాము తీర్చిదిద్దుకోవాలనే ఆశయంతో...

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో కూడిన స్పష్టమైన తిరిగి కుల గణన చేయాలి

**- బేడ బుడగ జంగాల జనసమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు....**

**కరీంనగర్ 04 న్యూస్ 9 న్యూస్ రిపోర్టర్ నల్గొండ** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈరోజు వర్గీకరణ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది. కానీ బీసీలకు మాత్రం ప్రస్తుత ఇంటింటి కుటుంబ సర్వే జనాభా లెక్కల ఆధారంగా కుల గణనను వర్గీకరణ చేస్తుంది ఇదెక్కడి న్యాయమని బుడగ బేడ జంగాల జన సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు తెలియజేస్తూ....గతంలో టిఆర్ఎస్ పార్టీ సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి ఎస్సీల జనాభా 64,44,578 గా నమోదు చేయడం జరిగిందని దాదాపు పది సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ కులగనన చేసి ఇప్పుడు ఎస్సీల జనాభాను 61,84,319 గా చెబుతున్నాయని అంటే ఇక్కడ అసలుకన్నా రెండు లక్షల మంది యసి జనాభాను తక్కువగా చూపుతున్నాయని అంటే పది సంవత్సరాలు ఎస్సీ జనాభా పెరగలేదని దాని అర్థమా...! తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కులగనన సరైన పద్ధతిలో జరగలేదని ఈ లెక్కల ద్వారా చెబుతున్నాయని తీవ్రంగా విమర్శించడం జరిగింది.అలాగే ఈరోజు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదంను వెంటనే నిలిపివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ స్పష్టమైన నిబద్ధతతో కూడిన సర్వేను తిరిగి ప్రారంభించాలని కోరుతూ సరైన విధంగా సర్వే చేయించిన తర్వాత తిరిగి అసెంబ్లీలో ఆమోదం తెలిపిన తర్వాత చట్టబద్ధత కల్పిస్తూ కేంద్రానికి నివేదికను పంపించాలని ప్రభుత్వాకి బేడ బుడగ జంగం జన సంఘం తరపున తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిరిపాటి వేణు డిమాండ్ చేయడం జరిగింది.



# నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు

**నంద్యాల :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగానికి ధన్యవాదములు తెలిపేందుకు లోక్ సభలో తనకు అవకాశం కల్పించిన లోక్ సభ స్పీకర్ కు మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కృతజ్ఞతలు తెలిపి ప్రసంగించారు. ఈ సందర్భంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ సారద్యంలో భారత్ అభివృద్ధి పథంలో పయనిస్తుందని, ప్రపంచమంతా భారత్ అభివృద్ధి వైప్ చూస్తూ గమనిస్తున్నాయని, దేశ ప్రజల్లో ఆనందం వ్యక్తం అవుతోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేకూరుతుందని లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సుధీర్ఘ ప్రసంగం చేశారు.

## తెలంగాణలో కొత్త రైల్వే ట్రాకులు.. కేంద్ర మంత్రి కీలక ప్రకటన


**హైదరాబాద్ :**తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులపై కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.39,300 కోట్ల వ్యయంతో 2,529 కి.మీ. పొడవైన 22 కొత్త ట్రైన్ ట్రాక్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. 40 అమృత్‌స్టేషన్లను రూ.1,992 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రైల్వే ప్రాజెక్టులకు మొత్తం రూ.5,337 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. సోమవారం (ఫిబ్రవరి 3) ఢిల్లీలోని రైల్వేశాఖ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.రాష్ట్రంలో 2014 నుంచి ఇప్పటి వరకు 753 కి.మీ. మేర కొత్త ట్రైన్ ట్రాక్ నిర్మించినట్లు చెప్పారు. ఇది యూఏఈ మొత్తం రైల్వే నెట్‌వర్క్‌తో దాదాపు సమానమని అన్నారు. తెలంగాణలో453 ఫ్లైఓవర్లు, అండర్‌బ్రిడ్జిలు నిర్మితమయ్యాయని.. 100 శాతం రైల్వే విద్యుదీకరణ పూర్తయిందని చెప్పారు. 62 లిఫ్టులు, 17 ఎస్కలేటర్లు, 48 స్టేషన్లలో వైఫై సౌకర్యం



కూడా కల్పించినట్లు తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని 7 జిల్లాల మీదుగా ఐదు వందేభారత్ ట్రైన్లు పరుగులు పెడుతున్నట్లు తెలిపారు. రూ.715 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రూ.327 కోట్లతో హైదరాబాద్ రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు ప్రస్తుతం కొనసా గుతున్నా యన్నారు. తెలంగాణలో కవచ్‌ను 1,326 కి.మీ. మార్గంలో ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఇప్పటి వరకు 1,011 కి.మీ. మేర పనులు పురోగతిలో ఉన్నట్లు వెల్లడించారు. 2024 నుంచి ఆరేళ్లలో దేశవ్యాప్తంగా ఉన్న రైల్వే నెట్‌వర్క్‌కు పూర్తి స్థాయిలో కవచ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని టార్గెట్‌గా పెట్టుకున్నట్లు వెల్లడించారు. కాజీపేట రైల్వే యూనిట్ మల్టిపుల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్‌గా ఉంటుందన్నారు. అతి త్వరలో అక్కడ ఉత్పత్తి ప్రారంభమవుతుందని తెలిపారు.దేశవ్యాప్తంగా గతేడాది జులై నుంచి ఇప్పటి వరకు దాదాపు రూ.40 వేల కోట్ల వ్యయంతో కొత్త ప్రాజెక్టులకు ఆమోదం తెలిపినట్లు వెల్లడించారు. తాము ప్రస్తుతం బడ్జెట్‌లో కొత్త రైల్వే ప్రాజెక్టులు ప్రకటించడం లేదని.. ఏడాది పొడవునా ఆ పనులు కొనసాగనున్నట్లు వెల్లడించారు. ట్రాక్‌ల మెయింటెనెన్స్ కోసమే కొన్ని రైల్‌స్టాప్‌లు మార్చినట్లు మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. ట్రాక్ కనీసం 3 గంటల పాటు ఖాళీగా ఉంటేనే మెయింటెనెన్స్ వర్క్ సాధ్యమవుతుందన్నారు. రైల్వే సిబ్బంది భద్రత కోసం ఇది చాలా అవసరమని తెలిపారు.

## యాక్సిడెంట్‌లో ఒకరు.. గుండెపోటుతో మరొకరు.. ఇద్దరు ఎస్సైలు మృతి

**జగిత్యాల :**తెలంగాణ పోలీస్ శాఖలో విషాదం చోటు చేసు కుంది. యాక్సిడెంట్‌లో ఒకరు.. గుండెపోటుతో మరొకరు ఇలా ఇద్దరు ఎస్సైలు ప్రాణాలు కోల్పోయారు. రెండు వేర్వేరు చోట్ల జరిగిన ఘటనలో మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం



చిల్వాకో దూరు ఇవాళ ఉదయం రోడ్డు ప్రమాదం జరిగింది. కారు, ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో మహిళా ఎస్సై ప్రాణాలు కోల్పోయింది. జగిత్యాల జిల్లా పోలీస్ డీసీఆర్‌బీలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న శ్వేతతో పాటు ద్విచక్రవాహనంపై ఉన్న వాహనదారుడు తీవ్ర గాయాలతో మృతి చెందారు.ఎస్ఐ శ్వేత ధర్మారం నుంచి జగిత్యాలకు కారులో వెళ్తుండగా.. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. కారు అతి వేగంగా ఉండటంతో ప్రమాదం తర్వాత రోడ్డు పక్కకు దూసుకెళ్లి ఓ చెట్టును ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలతో ఎస్సై శ్వేత స్పాట్‌లోనే కన్నుమూసింది. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఇద్దరి మృతదేహాలను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శ్వేత గతంలో కోరుట్ల, వెల్గటూరు, కథలాపూర్, పెగడపల్లి ఎస్ఐగా విధులు నిర్వహించారు. దీంతో ఆయా స్టేషన్లలో విషాదం నెలకొంది. ఆమెతో పని చేసిన సహచర పోలీసులు విచారం వ్యక్తం చేస్తున్నారు.ఘోర రోడ్డు ప్రమాదం.. మహిళా ఎస్ఐ స్పాట్‌లోనే కన్నుమూతఇక ఆదిలాబాద్ జిల్లా జన్నారం మండల అదనపు ఎస్ఐ రాథోడ్ తానాజీ నాయక్ హార్ట్ ఎటాక్‌తో కన్నుమూశాడు. ఇవాళ ఉదయం నిద్రలోనే ఆయన గుండెపోటుకు గురయ్యాడు. స్టేషన్ క్వార్టర్స్‌లో ఉంటున్న తానాజీ.. ఛాతీలో నొప్పి వస్తోందని హోంగార్డుకు ఫోన్ చేసి చెప్పాడు. హోంగార్డు వెంటనే అక్కడకు చేరుకొని ఆయన్ను సమీపంలోని ఆసుపత్రికి తరలించాడు. అయితే అప్పటికే తానాజీ మృతి చెందినట్లు వెల్లడించారు. తానాజీ నాయక్ సొంత గ్రామం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం ఏంద గ్రామం. తానాజీ మృతి పట్ల లక్షెట్టిపేట సీఐ నరేందర్, జన్నారం ఎస్ఐ రాజవర్ధన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాగా, మరో 10 నెలల్లో తానాజీ రిటైర్మెంట్ కావాల్సి ఉంది. ఇంతలోనే అతను ప్రాణాలు కోల్పోవటంతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది.

## సిటీ బస్సు ప్రయాణికులకు తీపికబురు.. బస్సు కోసం ఎదురు చూడాల్సిన పనిలేదు, ఇంట్లో ఉండే

**హైదరాబాద్ :**హైదరాబాద్‌లో బస్సు ప్రయాణాలు చేసేవారికి గుడ్‌న్యూస్. నిమిషాలకొద్దీ బస్సుల కోసం ఎదురు చూడాల్సిన పనిలేదు. బస్సు మిస్ అవుతుందన్న టెన్షన్ కూడా లేదు. ఇంట్లో ఉండే ప్రశాతంగా మీరు ఎక్కాల్సిన బస్సు ఎక్కడుందో ఈజీగా తెలుసుకోవచ్చు. ఆ బస్సు బస్టాండ్‌కు ఎంతసేపట్లో వస్తుందో తెలుసుకొని తీరిగ్గా.. అక్కడకు చేరుకోవచ్చు. అందుకోసం జీహెచ్ఎంసీ బస్ ఇన్ఫర్మేషన్ సిస్టం పేరుతో సరికొత్త యాప్ రూపొందిస్తుంది. ఒకవేళ మీ చేతిలో స్మార్ట్‌ఫోన్ లేకపోయినా..ఫర్వాలేదు. బస్టాపుల్లో నిల్చుని పైకి చూస్తే చాలు ఏ బస్సు ఎప్పుడు వస్తుందో నిమిషాలతోసహా.. క్లియర్గా అక్కడ డిస్ప్లేలో కనిపిస్తుంది. హైదరాబాద్ సిటీని స్మార్ట్గా మార్చే కీలక చర్యల్లో భాగంగా ఈ సాఫ్ట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. బస్సులను ట్రాక్




చేసేందుకు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా 2,800 బస్సుల్లో జీపీఎస్ సిస్టం అమర్చనున్నారు. తర్వాత బస్టాప్‌లలో ఉండే స్క్రీన్లు, ప్రత్యేక యాప్‌కు కనెక్ట్ చేస్తారు. స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ తెలియని వారి కోసం నగరవ్యాప్తంగా 1,250 బస్టాపుల్లో ప్రత్యేకంగా డిస్‌ప్లే స్క్రీన్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ స్క్రీన్లపై ఆయా రూట్లలోని బస్సు నంబర్లతో పాటు ఏ ప్రాంతం నుంచి వస్తోంది.. అది ఏ ఏరియాకు వెళ్తుందనే సమాచారం కనిపిస్తుంది. ప్రస్తుతం బస్సు ఏ ఏరియాలో ఉంది? ఎంత సేపట్లో బస్టాప్‌కు వస్తుందో కూడా డిస్‌ప్లే అవుతుంది. దీంతో పాటుగా యాప్‌లో బస్సుల లైవ్ లోకేషన్‌ను ఈజీగా తెలుసుకోవచ్చు. అందుకోసం జీహెచ్ఎంసీ ఆర్టీసీతో కలిసి పని చేస్తోంది. నెలరోజుల్లో ఈ డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేసి, తర్వాత మరో నెలలో సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు.ఈ కొత్త పద్ధతి ద్వారా భారం పడకుండా మోడ్‌లో ఆపరేట్ చేసేందుకు జీహెచ్ఎంసీ అడ్వర్టైజ్‌మెంట్ విభాగం అధికారులు కసరత్తు చేస్తోంది. డిస్ప్లేల బాధ్యతలను టెండర్ల ద్వారా ఏజెన్సీలకు అప్పగించనున్నట్లు తెలిపారు. బస్టాపుల్లో ఏర్పాటు చేసే స్క్రీన్ కింద, పై భాగంలో అడ్వర్టైజ్మెంట్లకు ఖాళీ స్థలం వదలనుండగా.. వాటి ద్వారా ఆదాయం పొందాలని జీహెచ్ఎంసీ అధికారులు భావిస్తున్నారు. దీని ద్వారా వచ్చే ఆదాయం ద్వారానే స్క్రీన్లు, యాప్ మెయింటెనెన్స్ చేయనున్నట్లు సమాచారం. కాగా, బస్సుల్లో సమయానికి స్కూల్స్, కాలేజీలు, ఆఫీసులకు వెళ్లేవారికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

# ‘గవర్నర్..రాష్ట్రపతి’..చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నే టార్గెట్ చేసిన కేజ్రీ



**ఢిల్లీ :**బుధవారం పోలింగ్ జరగనున్న ఢిల్లీలో సోమవారంతో ప్రచారం ముగిసింది. చివరి రోజు ప్రచారం మరింత హోరెత్తింది.అనేక పెద్ద రాష్ట్రాలు.. చిన్న రాష్ట్రాలనూ తేలికగా గెలిచేసిన బీజేపీకి.. కేంద్రంలోనూ మూడుసార్లు అధికారం దక్కిన బీజేపీకి.. పదేళ్లుగా ఏమాత్రం కొరుకుడుపడలేదు ‘ఢిల్లీ’. 72 సీట్లున్న చిన్న ప్రాంతంలోని ప్రజల మనసు చూరగొనలేకపోయింది. అలాంటి చోట మళ్లీ ఇప్పుడు ఎన్నికలు జరగబోతున్నాయి.బుధవారం పోలింగ్ జరగనున్న ఢిల్లీలో సోమవారంతో ప్రచారం ముగిసింది. చివరి రోజు ప్రచారం మరింత హోరెత్తింది. తెలుగు రాష్ట్రాల సీఎంల నుంచి ప్రధాని మోదీ వరకు ఎందరో ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. కాగా, భారత్ వంటి అతిపెద్ద దేశంలో అతిపెద్ద టాస్క్ అయిన ఎన్నికలను నిర్వహించేది కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ). ఇటీవలి కాలంలో జమ్మూ కశ్మీర్ వంటి రాష్ట్రంలోనూ ఎన్నికలను సమర్థంగా నిర్వహించిన చరిత్ర ఉన్న సీఈసీని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ తీవ్రంగా టార్గెట్ చేశారు.దేశ చరిత్రలో ఏ రాజకీయ నాయకుడూ చేయనట్లుగా ప్రధాన ఎన్నికల కమిషనర్ ను కేజ్రీ టార్గెట్ చేశారు. అయితే, దేశంలో సీఈసీపై ఇప్పటివరకు తీవ్రమైన ఆరోపణ వచ్చింది లేదు. కానీ, వ్యక్తిగత ప్రయోజనాల కోసం సీఈసీ ప్రజాస్వామ్యాన్ని పణంగా పెడుతున్నారంటూ కేజ్రీ మండిపడ్డారు. ఈ నెలాఖరులో పదవీ విరమణ చేయబోతున్న రాజీవ్ కుమార్ బీజేపీకి సాగిలపడుతున్నారని పేర్కొన్నారు.కేంద్ర ఎన్నికల కమిషన్ దేశంలో అసలు ఎన్నికల కమిషన్ లేదన్నట్లు బీజేపీకి దాసోహమైందని కేజ్రీ వ్యాఖ్యానించారు. పదవీ విరమణ తర్వాత రాజీవ్ కుమార్ కు పదవిని ఇస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారని.. “గవర్నర్ పదవా? ఏకంగా రాష్ట్రపతి పదవినే ఇస్తున్నారా?” అని కేజ్రీ వ్యాఖ్యానించారు.ఈవీఎంల ద్వారా బీజేపీ పది శాతం ఓట్లను రిగ్గింగ్ చేయొచ్చని.. ఢిల్లీ ప్రజలు తమకు 15 శాతం అధికంగా ఓట్లు వచ్చేలా చూడాలని కోరారు. రాజీవ్ కుమార్ కు చేతులు జోడించి విజ్ఞప్తి చేస్తున్నానని.. మీ విధి మీరు నిర్వర్తించాలని.. ఇంకా పదవులు చేపట్టాలనే దురాశ ఉంటే వదిలేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేయొద్దంటూ మండిపడ్డారు. రాజీవ్ కుమార్ తన బాధ్యతలను నైతిక నిష్ఠతో నిర్వహించాలని విన్నవించారు. ప్రజాస్వామ్యాన్ని పణంగా పెట్టి వ్యక్తిగత ఆకాంక్షలను నెరవేర్చుకోవద్దని హితవు పలికారు.ప్రజలంతా ఓటింగ్ కు పెద్దఎత్తున తరలివచ్చి ప్రతి ఓటూ తమ గుర్తు చీపురుకట్టకే వేయాలని కేజ్రీ కోరారు. 15 శాతం ఓట్ల అధిక్యం వస్తేనే.. వాళ్లు ఎన్ని అక్రమాలు చేసినా ఆప్ నకు విజయ దక్కుతుందని పేర్కొన్నారు. కాగా, కేజ్రీవాల్ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఏకంగా కేంద్ర ఎన్నికల సంఘం ఉనికే ప్రశ్నిస్తున్న ఆయన వ్యాఖ్యల పట్ల సీఈసీ తీసుకుంటుంది.

# అయ్యన్నపై ఆదివాసీల రుసరుస!

**విశాఖ జిల్లా :**స్పీకర్ అయ్యన్నపాత్రుడిది సుదీర్ఘ రాజకీయ అనుభవం. 1983లో రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్న పాత్రుడు.. ప్రస్తుత అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత సీనియర్ నేత.స్పీకర్ అయ్యన్నపాత్రుడిది సుదీర్ఘ రాజకీయ అనుభవం. 1983లో రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్నపాత్రుడు.. ప్రస్తుత అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత సీనియర్ నేత. ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సుదీర్ఘ కాలం మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. ఎంపీగానూ కొన్నాళ్లు సేవలందించారు. ఇప్పుడు స్పీకర్ గా ఉన్నారు. ఒక విధంగా రాష్ట్రంలో ముఖ్య పదువులు అన్నీ అనుభవించిన అయ్యన్నపాత్రుడు ఇటీవల కాలంలో అనుకోని వివాదాలకు కేంద్రంగా మారుతున్నారు. గత ప్రభుత్వంలో ప్రతిపక్ష నేతగా అప్పటి అధికార పార్టీ నేతలతో నువ్వానేనా అన్నట్లు తలపడిన అయ్యన్న ఇప్పుడు అనాలోచితంగానో.. అయాచితంగానో చేస్తున్న వ్యాఖ్యలు వివాదాలకు దారితీస్తున్నాయి.విశాఖ జిల్లాలో రాజకీయాల్లో దాదాపు 40 ఏళ్లుగా కొనసాగుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఇప్పటివరకు ప్రజలతో ఎలాంటి వివాదాలు పెట్టుకోలేదు. హుందాగా రాజకీయం చేస్తారనే పేరు తెచ్చుకున్నారు. మాస్ లీడరుగా అందరికీ దగ్గరయ్యారు. కానీ, ఇప్పుడు ఆదివాసీల ఆగ్రహాన్ని చవిచూడటం అయ్యన్నకు ఓ విధంగా షాక్ అంటున్నారు.



ఇటీవల ఓ కార్యక్రమంలో అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు విశాఖ మన్యంలో మంటలు పుట్టిస్తున్నాయంటున్నారు. అయ్యన్న వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని, లేదంటే ఈ నెల 12న బంద్ చేస్తామని హెచ్చరిస్తున్నారు గిరిపుత్రులు. ఇంతకీ వారిలో అంతటి కోపాన్ని తెచ్చేలా అయ్యన్న చేసిన వ్యాఖ్యలపై ఇప్పుడు పెద్ద చర్చే జరుగుతోంది.ఇటీవల విశాఖలో నిర్వహించిన పర్యాకట దినోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు స్పీకర్ అయ్యన్నపాత్రుడు. ఈ కార్యక్రమానికి స్పీకర్ తోపాటు ఉమ్మడి విశాఖపట్నం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, మూడు జిల్లాల కలెక్టర్లు వెళ్లారు. ఈ సభలో పర్యాటక రంగం అభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు అయ్యన్నపాత్రుడు. ముఖ్యంగా విశాఖ ఏజెన్సీలో ఎన్నో పర్యాటక స్థలాలు ఉన్నాయని, అయితే వాటి అభివృద్ధికి అటవీ హక్కుల చట్టం 1/70 యాక్టు అడ్డు వస్తుందని వ్యాఖ్యానించారు. అభివృద్ధికి ఆటంకంగా మారిన అటవీ హక్కు చట్టాన్ని సడలించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా ఏజెన్సీలో ఎవరూ పెట్టుబడి పెట్టలేని పరిస్థితి ఎదురవుతుందని, ఆ ప్రాంతంలో ఎవరైనా పెట్టుబడి పెట్టాలంటే గిరిజనుల పేరు పెట్టాల్సివస్తోందని అన్నారు. గిరిజనులకు ఆర్థిక స్థోమత లేకపోవడం వల్ల కొన్ని ఇబ్బందులు వస్తున్నట్లు చెప్పారు. ఈ వ్యాఖ్యలపై కొందరు ఆదివాసీ నేతలు మండిపడుతున్నారు. తమ హక్కులను హరించడానికి అయ్యన్నపాత్రుడు ఎవరంటూ ప్రశ్నిస్తున్నారు. తక్షణం స్పీకర్ తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోకుంటే ఈ నెల 12న మన్యం బంద్ చేస్తామని హెచ్చరిస్తున్నారు.సీనియర్ నేతగా ఉన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు రాజకీయ జీవితంలో ఎన్నడూ ఈ తరహా రాజకీయ వివాదంలో చిక్కుకోలేదు. ప్రస్తుత పదవీ కాలం తర్వాత రాజకీయాల నుంచి తప్పుకోవాలని భావిస్తోన్న అయ్యన్న.. ఇప్పుడు అనావసర వివాదాల్లో చిక్కుకోవడం ఆయనకు మైనస్ గా చెబుతున్నారు. ప్రస్తుత పరిణామాల నుంచి ఆయన ఎలా బయటపడతారన్నది ఆసక్తిగా మారింది.

# ఒక విమానం..ఒకటే బాత్రూం..205 మంది.. అమెరికా నుంచి తిరుగు టపా



**అమెరికా :**భారత్ కు చెందిన అక్రమ వలసదారులతో బయల్దేరిన విమానం మన దేశానికి. సీ17 ఎయిర్ క్రాఫ్ట్ లో కొందరిని తరలించినట్లుగా కథనాలు వచ్చాయి.అక్రమ వలసదారులే లక్ష్యంగా అమెరికా చరిత్రలోనే అతిపెద్ద డిపోర్టేషన్ కొనసాగుతోంది. సరైన ధ్రువపత్రాలు లేకుండా తమ దేశంలో ఉంటున్నవారిని గుర్తించి ఆయా దేశాలకు ప్రత్యేక విమానాల్లో పంపించేస్తోంది అగ్రరాజ్యం. ఇలానే భారత్ కు చెందిన అక్రమ వలసదారులతో ఓ విమానం బయల్దేరింది. దీనిపేరు సీ17 ఎయిర్ క్రాఫ్ట్. ఇందులో కొందరిని తరలించినట్లు కథనాలు వచ్చాయి. అయితే, ఎందరు? అనేది సంఖ్య తెలియరాలేదు. కాగా, ఈ విమానంలో 205 మంది భారతీయులు ఉన్నారని ఇంగ్లిష్ మీడియా చెబుతోంది. ఇది పంజాబ్ లోని అమృత్ సర్ చేరుకుంటుందని తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని గంటల క్రితం ఓ విమానం భారత్ కు బయల్దేరింది.కాగా, సీ-17 యూఎస్ మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్. ఇది భారత్ కు చేరేందుకు 24 గంటలు పడుతుందని అంచనా. అంటే.. బుధవారం వరకు వీరు చేరొచ్చు. ఇక అక్రమ వలసదారులపై ట్రంప్ తొలినుంచి ఒకటే మాట మీద ఉన్న సంగతి తెలిసిందే. పదవీ బాధ్యతలు చేపట్టడంతోనే ఆ దిశగా పని మొదలుపెట్టారు. అక్రమ వలసదారుల గుర్తింపు, తరలింపు వేగిరం చేశారు. ఇప్పటికే 538 మందిని అరెస్టు చేసి వారివారి దేశాలకు పంపించారు. ఎల్ పాసో, టెక్సస్, శాన్ డియాగో, కాలిఫోర్నియాలో ఉన్న 5 వేల మంది అక్రమ వలసదారులను తరలించేందుకు అమెరికా రక్షణ శాఖ ప్రధాన కార్యాలయం పెంటగాన్ సిద్ధమైంది. ఇప్పటికే గటేమాలా, పెరు, హోండూరస్ లకు విమానాల్లో పలువురిని తరలించారు.ఒక్కో వలసదారుని తరలించేందుకు అమెరికా 4,675 డాలర్లను ఖర్చు పెడుతోంది అని చెబుతున్నారు. కాగా, అమెరికా నుంచి భారత్ కు చేరిన విమానంలో 205 మంది ఉన్నారని తెలిసింది. అమెరికాలోని పెద్ద రాష్ట్రాల్లో ఒకటైన టెక్సస్ నుంచి సీ-17 సైనిక విమానంలో వీరందరినీ పంపారు. అక్రమ వలసదారులను తిరిగి తీసుకొచ్చే విమానాలలో ఇదే మొదటిది అని భావిస్తున్నారు.బహిష్కరణ ప్రక్రియలో ఢిల్లీ ప్రమేయాన్ని సూచిస్తూ ప్రతి వ్యక్తి గుర్తింపును ధ్రువీకరించారు. సి-17 సైనిక విమానం. దీంతో ఇందులో పౌర విమానం తరహాలో వసతులు ఉండవు. 205 మందిని తీసుకొచ్చినా.. ఈ విమానంలో ఒకటే బాత్ రూమ్ ఉండడం గమనార్హం.అక్రమ వలసదారులపై అమెరికా విధానం పట్ల భారత్ తన స్పందన తెలిపింది. అక్రమ వలసలకు తాము వ్యతిరేకమని, ఈ అంశం అనేక రకాల వ్యవస్థీకృత నేరాలతో ముడిపడి ఉందని పేర్కొంది. వీసా గడువు ముగిసినా లేదా సరైన డాక్యుమెంట్లు లేకుండా భారతీయులు అమెరికాతో సహా ఎక్కడున్నా తిరిగి తీసుకొచ్చేందుకు వీలు కల్పిస్తామని స్పష్టం చేసింది. అమెరికాలో సరైన ధ్రువపత్రాలు లేకుండా భారత్ కు చెందిన వలసదారులు 7.25 లక్షల మంది ఉన్నట్లు అంచనా. వీరిలో 18 వేల మందిని భారత్ కు రూపొందించారు.

# పని గంటల పెంపు చర్చ వేళ.. లోక్ సభలో మంత్రిగారి జవాబు ఇదే



**ఢిల్లీ :**పని గంటల పెంపుపై కేంద్రం ఏమైనా ఆలోచిస్తుందా? దీనిపై ఎలాంటి కసరత్తు జరుగుతోంది? అన్న ప్రశ్నను కేంద్ర కార్మిక.. ఉపాధి కల్పన సహాయ మంత్రి శోభా కరంద్లాజే బదులిచ్చారు.వారానికి కనీసం 70 గంటలు పని చేయాలని ఒక కార్పొరేట్ దిగ్గజం వ్యాఖ్యానిస్తే.. అదేం సరిపోతుంది? కనీసం 90 గంటలైనా పని చేయరా? భార్యల్ని చూడటం మానేసి.. ఇంటి నుంచి ఆఫీసుకు వచ్చి గంటల తరబడి పని చేయాలన్న ధ్యాస పెరగాలన్న హితవులు.. ఇలాంటి వ్యాఖ్యలు తప్పున్న వ్యాఖ్యలు.. ఇలా మొత్తంగా ప్రైవేటు ఉద్యోగులు వీలైనంత ఎక్కువ సమయాన్ని ఆఫీసుల్లోనే వెచ్చించాలన్న వ్యాఖ్యల నేపథ్యంలో లోక్ సభలో ఆసక్తికర ప్రశ్న ఒకటి వచ్చింది.పని గంటల పెంపుపై కేంద్రం ఏమైనా ఆలోచిస్తుందా? దీనిపై ఎలాంటి కసరత్తు జరుగుతోంది? అన్న ప్రశ్నను కేంద్ర కార్మిక.. ఉపాధి కల్పన సహాయ మంత్రి శోభా కరంద్లాజే బదులిచ్చారు. లోక్ సభకు ఇచ్చిన లిఖిత పూర్వక సమాధానంలో ఆమె.. పని గంటల పెంపు నిర్ణయం ఏమీ లేదని స్పష్టం చేశారు. కార్మికుల అంశం ఉమ్మడి జాబితాలో ఉందని.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి పరిధిలో కార్మిక చట్టాల్నిఅమలు చేస్తాయన్నారు.ఫ్యాక్టరీస్ యాక్ట్ 1948, ఆయా రాష్ట్రాల షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టుల పేర్కొన్నట్లుగా గుర్తు చేవారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సుప్రీం తడాఖా: జంపింగులకు నోటీసులు!



**ఢిల్లీ :** తెలంగాణలో రాజకీయాలు వేడెక్కాయి. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు తాజాగా అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. మొత్తం 10 మంది శాసన సభ్యులకు నోటీసులు జారీ చేస్తూ.. అసెంబ్లీ కార్యదర్శి నిర్ణయం తీసుకున్నారు. ఎందుకు పార్టీ మారారు? ఆ అవసరం ఏమొచ్చింది? ఈ క్రమంలో మీపై ఏమైనా వత్తిళ్లు ఉన్నాయా? ప్రలోభ పెట్టారా? అంటూ.. సదరు నోటీసుల్లో పేర్కొనడం మరింత ఆశ్చర్యంగా ఉంది. పార్టీ ఫిరాయించడానికి గల కారణాలు.. పేర్కొంటూ తగిన సమాధానం చెప్పాలని కోరారు.

దీంతో ఆయా ఎమ్మెల్యేలు ఇప్పుడు పెద్ద చిక్కుల్లో పడ్డారు. వారు చెప్పే రీజన్లతో పనిలేకుండా.. స్పీకర్ తగిన నిర్ణయం తీసుకునేందుకు అవకాశం ఉంది. అయితే.. రాజకీయంగా పలు రాష్ట్రాల్లో ఇలాంటి పరిణామాలే జరుగుతున్నందున స్పీకర్లు కూడా పెద్దగా పట్టించుకోవడం లేదు. కానీ, మహారాష్ట్ర ఉదంతం తర్వాత.. తెరమీదికి వచ్చిన తెలంగాణ.. విషయంపై సుప్రీంకోర్టు ఇటీవల సీరియస్ కామెంట్లు చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ నిర్ణయం తీసుకునేందుకు.. ఇంకెంత సమయం పడుతుందని ప్రశ్నించింది.

మహారాష్ట్ర స్పీకర్ మాదిరిగా చేయాలని అనుకుంటున్నారా? అని కూడా సుప్రీంకోర్టు ప్రశ్నించడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజాగా సభ ప్రారంభమైన కొద్ది సేపటికే కార్యదర్శి ఆయా జంపింగులకు నోటీసులు జారీ చేశారు. మొత్తం పది మంది ఎమ్మెల్యేలు.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. వీరిలో దానం నాగేందర్ వంటి సీనియర్లు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ ఎస్ వారిపై చట్ట ప్రకారం వేటు వేయాలని కోరుతోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ప్రసాదరావుకు ఆరు మాసాల కిందటే బీఆర్ ఎస్ ఫిర్యాదు చేసింది. అయినా.. ఆయన ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం తొలుత హైకోర్టు.. తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ ఎలాంటి పురోగతి లేకపోవడంతో బీఆర్ఎస్ సుప్రీం కోర్టును ఆశ్రయించగా.. స్పీకర్‌ను తప్పుపడుతూ.. కోర్టు వ్యాఖ్యలు చేసింది.

# ఇలాంటి వారికి టీటీడీలోమంచి పోస్టు ఇవ్వండి చంద్రబాబు



**తిరుమల:** అధ్యాత్మికత నిండుగా ఉన్న వారికి టీటీడీలో కీలక స్థానాలకు ఎంపిక చేస్తే.. సాదాసీదా భక్తులకు పెద్దపీట వేయటంతో పాటు.. గతి తప్పిన టీటీడీ దారికి వస్తుందన్న సూచనలు లేకపోలేదు. ప్రపంచంలో అత్యంత సంపన్న దేవాలయంగా తిరుమల శ్రీవారి ఆలయం గురించి తెలిసిందే. అలాంటి ఈ దేవస్థానం పాలనా వ్యవహారాల్ని చూసే టీటీడీ మీద పెద్ద ఎత్తున విమర్శలు.. ఆరోపణలు వెల్లువెత్తుతూ ఉంటాయి. సంపన్నులు.. సెలబ్రిటీలు.. రాజకీయనేతలు.. పదవుల్లో ఉన్న వారికి ఇచ్చే ప్రాధాన్యత సాదాసీదా ప్రజలను పట్టించుకోరన్న మాట తరచూ వినిపిస్తూ ఉంటుంది. దీనికితోడు బోలెడన్ని విమర్శలు.. ఆరోపణలు వినిపిస్తూ ఉంటాయి. టీటీడీ బోర్డుకు సంబంధించిన ఎంపిక మొత్తం రాజకీయ ప్రేరేపితంగానే ఉంటాయి తప్పించి.. వ్యక్తిగత ప్రతిభ ఆధారంగా కనిపించవు. ఇలాంటి తీరుకు ఎక్కడో ఒక దగ్గర చెక్ చెప్పాల్సిన అవసరం ఉంది. అధ్యాత్మికత నిండుగా ఉన్న వారికి టీటీడీలో కీలక స్థానాలకు ఎంపిక చేస్తే.. సాదాసీదా భక్తులకు పెద్దపీట వేయటంతో పాటు.. గతి తప్పిన టీటీడీ దారికి వస్తుందన్న సూచనలు లేకపోలేదు. మరెలాంటి వారిని ఎంపిక చేయాలి? అన్న ప్రశ్నకు తాజాగా ఒక ఉదాహరణను చెప్పే అవకాశం దక్కింది. భారత్ తో సహా పలు దేశాల్లో విపత్తులు.. స్పందన విభాగంలో సేవలు అందించిన ఒక మహిళ స్వామివారికి అరవీర భయంకర భక్తురాలు సి.మోహన. తన ఉద్యోగ జీవితంలో పొదుపు చేసిన మొత్తాన్ని తీసుకొచ్చి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి కానుకగా సమర్పించేందుకు తిరుమల వచ్చారు. తన ఉద్యోగ జీవితంలో ఆమె అల్బేనియా.. యెమెన్.. సౌదీ అరేబియా తదితర దేశాల్లో వివిధ హోదాల్లో సేవలు అందించారు. ఆమె ఎక్కడ పని చేసినా గోవిందుని నామస్మరణ చేయటం మర్చిపోలేదు. అంతేకాదు.. ప్రతి సందర్భంలోనూ ప్రత్యేకంగా పొదుపు చేస్తూండేవారు. ఆ సొమ్ము మొత్తాన్ని శ్రీవారికి ఇవ్వాలని భావించారు. ఇందుకు తగ్గట్లే రూ.50 లక్షల భారీ మొత్తాన్ని సోమవారం టీటీడీ అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరిని కలిసి డీడీ ఇచ్చారు. తాను ఇచ్చిన పొదుపు మొత్తాన్ని టీటీడీ విద్యా సంస్థల్లో చదువుకునే అనాథ.. పేద పిల్లల సంక్షేమానికి వినియోగించాలని కోరారు. సి.మోహన స్వగ్రామం రేణిగుంట. చిన్నతనం నుంచి స్వామి వారంటే వల్లమాలిన అభిమానం. ఇలాంటి భక్తజనుల్లో కొందరిని టీటీడీకి సంబంధించి కీలక బాధ్యతలు అప్పజెబితే.. ఉంటుందా? ప్రశ్న.

# అందరూ ఆదినారాయణరెడ్డినే టార్గెట్ చేశారా? దేవగుడి రెడ్డికి కలిసిరాని కాలం



**కడప :** ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే దేవగుడి ఆదినారాయణరెడ్డి ఏ ముహూర్తాన గెలిచిరో కానీ, ఈ దఫా ఆయనకు కాలం కలిసి రావడం లేదనే టాక్ వినిపిస్తోంది. కడప జిల్లా జమ్మలమడుగు రాజకీయాలు ఎప్పుడూ కాకమీదే ఉంటాయి. ఒకప్పుడు ఫ్యాక్షన్ రాజకీయానికి చిరునామాగా నిలిచిన ఆ నియోజకవర్గంలో ఇప్పుడు ఆ ఛాయలు లేకపోయనా, పాలిటిక్స్ లో వేడి మాత్రం అంతకుమించి అన్నట్లే సాగుతోంది. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే దేవగుడి ఆదినారాయణరెడ్డి ఏ ముహూర్తాన గెలిచిరో కానీ, ఈ దఫా ఆయనకు కాలం కలిసి రావడం లేదనే టాక్ వినిపిస్తోంది. ఒకప్పుడు టీడీపీకి కంచుకోటైన జమ్మలమడుగు నియోజకవర్గం 2004 నుంచి ఆదినారాయణరెడ్డి అడ్డాగా మారింది. 2004 నుంచి ఇప్పటివరకు జరిగిన ఐదు ఎన్నికల్లో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు ఆదినారాయణరెడ్డి. అయితే నాలుగోసారి గెలిచిన తర్వాత ఆయనకు పరిస్థితులు ప్రతికూలంగా మారుతున్నాయని టాక్ వినిపిస్తోంది. చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డిని అంతా దేవగుడి రెడ్డి అంటారు. దేవగుడి ఆదినారాయణరెడ్డి స్వగ్రామం. ఒకప్పుడు ఆ గ్రామానికి ఫ్యాక్షన్ నేపథ్యం ఉండేది. దీంతో ఆదినారాయణరెడ్డి అంతా ఊరిపేరుతోనే పిలుస్తుంటారు. 2019లో తప్ప పరాజయం అంటే ఏంటో ఎరుగని ఆదినారాయణరెడ్డి ఈ సారి ఎన్నికల్లో భారీ విజయం సాధించిన వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మొన్నటికి మొన్న పక్క జిల్లాకు చెందిన జేసీ ప్రభాకర్ రెడ్డితో ఫ్లైయాష్ తరలింపుపై యాగీ చోటు చేసుకుంది. టీడీపీకి చెందిన జేసీ.. జమ్మలమడుగులో ఉన్న థర్మల్ పవర్ ప్రాజెక్టు నుంచి బూడిద తరలించుకుపోవడాన్ని ఎమ్మెల్యే ఆది వర్గీయులు అడ్డుకున్నారు. దీనికి జేసీ చాలా సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. చంద్రబాబు గత ప్రభుత్వంలో కూడా తామే బూడిద తరలించామని, ఇప్పుడు అదే పని చేస్తామని మొండికేశారు జేసీ. ఈ పంచాయితీ ముఖ్యమంత్రి చంద్రబాబు వరకు వెళ్లింది. ప్రస్తుతం బీజేపీలో ఉన్న ఆదినారాయణరెడ్డి అంతకుముందు టీడీపీ, దానికన్నా ముందు వైసీపీలో ఉండేవారు. ఆయన వైసీపీలో ఉండగా, ఫ్లైయాష్ తరలింపును ప్రారంభించారు జేసీ.. ఆదినారాయణరెడ్డి టీడీపీలోకి వచ్చినా జేసీదే హవా సాగింది. దీంతో ఇప్పుడు కూడా ఆయనకే వదిలేయాని ప్రభుత్వ పెద్దలు చెప్పడంతో వెనక్కి తగ్గారట ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి. ప్రభుత్వ పెద్దల నుంచి సహకారం లేకపోవడంతో తన అనుచరులకు సర్దిచెప్పి ఇంకో పని చేసుకుందామని సముదాయించుకోవాల్సివచ్చిందని అంటు న్నారు. ఈ వివాదం ఇలా సమసిందని అనుకుంటుండగా, తాజాగా మరో అంశంలోనూ ఎమ్మెల్యేకు ఎదురుదెబ్బ తగిలి ఒదని అంటున్నారు. జమ్మలమడుగు క్లబ్ లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, తక్షణం క్లబ్ ను సీజ్ చేయాలని జిల్లా ఎస్పీకి ఓ లేఖ అందింది. ఈ లేఖ బీజేపీకే చెందిన ఎంపీ సీఎం రమేశ్ రాయడం రాజకీయం రచ్చకు దారితీస్తోంది. బీజేపీ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఎమ్మెల్యే అనుచరులు నిర్వహిస్తున్న క్లబ్ పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ ఎంపీ సీఎం రమేశ్ లేఖ రాయడం దుమారం రేపుతోంది. ఎమ్మెల్యేతో మాటమాత్రమైనా చెప్పకుండా ఇలా అధికారులకు లేఖ రాయడంతో నియోజకవర్గంలో ఎమ్మెల్యే పరిపతి పోయినట్లైందని వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ క్లబ్ ను ఎమ్మెల్యేకు సమీప బంధువైన దేవగుడి నాగేశ్వర్ రెడ్డి నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో ఆదానీ కంపెనీ నిర్మిస్తున్న పవర్ ప్లాంట్ కాంట్రాక్టు విషయంలోనూ ఎమ్మెల్యే, ఎంపీ మధ్య విభేదాలు పొడసూపాయని అంటున్నారు. తమకు సబ్ కాంట్రాక్టులివ్వాలని ఎమ్మెల్యే అనుచరులు కంపెనీ ప్రతినిధులను బెదిరించారని ఆ మధ్య ప్రచారం జరిగింది. ఈ విషయంలోనూ ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకోవడంతో ఎమ్మెల్యే వెనక్కు తగ్గాల్సివచ్చిందని అంటున్నారు. ఇలా నాలుగోసారి గెలిచిన నుంచి ఎమ్మెల్యేకు వరుసగా దెబ్బ మీద దెబ్బ తగులుతోందని చెబుతున్నారు. సీనియర్ ఎమ్మెల్యేగా ఉన్నా తన మాట చెల్లుబాటు కాకపోవడంతో ఎమ్మెల్యే ఆది తన అనుచరుల వద్ద తల ఎత్తుకోలేని పరిస్థితి ఎదుర్కొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది.


# ప్రపంచ దేశాల్ని కబళిస్తున్న క్యాన్సర్ భూతం లెక్క ఇదే




**ఢిల్లీ :** టెక్నాలజీ పెరిగింది. అంతకంతకూ అందుబాటులోకి వస్తున్న సాంకేతికతకు సైతం సవాలు విసిరే క్యాన్సర్ మహమ్మారి ఇప్పుడు పెను సవాలుగా మారుతోంది. టెక్నాలజీ పెరిగింది. అంతకంతకూ అందుబాటులోకి వస్తున్న సాంకేతికతకు సైతం సవాలు విసిరే క్యాన్సర్ మహమ్మారి ఇప్పుడు పెను సవాలుగా మారుతోంది. దేశంలో క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇదే విషయాన్ని భారత వైద్య పరిశోధనా మండలి రిపోర్టు చెబుతోంది. మరోవైపు.. తాజాగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఒక రిపోర్టును విడుదల చేసింది. అందులో క్యాన్సర్ విస్తృతి గురించి ప్రస్తావిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా క్యాన్సర్ తీవ్రత ఎంత ఉందన్న విషయాన్ని చెబుతోంది.

భారత్ లో ప్రతి తొమ్మిది మందిలో ఒకరు తమ జీవితకాలంలో క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉందన్న షాకింగ్ సమాచారాన్ని వెల్లడించింది. తాజాగా విడుదలైన ప్రపంచ ఆరోగ్య సంస్థ రిపోర్టు ప్రకారం భారత్ సహా ఆగ్నేయాసియా అంతటా క్యాన్సర్ కేసులు పెరిగినట్లుగా పేర్కొంది. ఆగ్నేయాసియా ప్రాంతంలో 2022లో కొత్తగా 24 లక్షల కేసులు బయటపడ్డాయని.. వారిలో 56 వేల మంది చిన్నారులు ఉన్నట్లు తెలిపింది. 2022లో క్యాన్సర్ తో 15 లక్షల మంది చనిపోయినట్లుగా వెల్లడించింది. 2050 నాటికి ఆగ్నేయాసియాలో కొత్త క్యాన్సర్ కేసులు.. మరణాలు 85 శాతం పెరిగే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు. మానవాళికి సవాలు విసురుతున్న క్యాన్సర్ గురించి అవగాహన పెంచటం.. దానికి నివారణ చర్యలు తీసుకోవటం.. ముందస్తుగా గుర్తించి.. మెరుగైన చికిత్సను ప్రోత్సహించటం లాంటి లక్ష్యాలతో ప్రతి ఏడాది ఫిబ్రవరి నిర్వహిస్తున్నారు.

# సర్పంచ్, ఎన్నికలపై బిగ్ అప్డేట్.. మంత్రి పొంగులేటి కీలక కామెంట్స్



**ఖమ్మం జిల్లా :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలకు రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ ఉండగా.. ఈ మేరకు కులగణన సర్వే చేపట్టింది. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక అందగా.. నేడు మంత్రిమండలిలో చర్చించి అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఇక ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత మరో రెండు వారాల్లో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించిన పొంగులేటి.. స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక అప్డేట్ ఇచ్చారు. గ్రామ పంచాయతీ ఎన్నికల కంటే ముందే జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గాల ఎన్నికలు ఉంటాయని అన్నారు. మరో 15 రోజుల్లోనే ఎన్నికల షెడ్యూల్ వస్తుందని కీలక ప్రకటన చేశారు. ఈ ఎన్నికలు పార్టీల పరంగా జరుగుతాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలన్నారు. పార్టీ బీ ఫాం ఎవరికి వస్తే వారికి నాయకులు, కార్యకర్తలు సపోర్ట్ చేసి గెలిపించాలని సూచించారు. ఇతర పార్టీల వారిని గెలిపించి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకొస్తామంటే తనకు నచ్చదని చెప్పారు. పోటీ ఉన్న గ్రామాల్లో ఒకరికి ఎంపీటీసీగా అభ్యర్థిగా ఖరారు చేస్తే.. మరొకరికి సర్పంచి అభ్యర్థిత్వం ఖరారవుతుందని అన్నారు. ఇంకొకరికి పార్టీ నుంచి పదవి వస్తుందని.. అందరికీ న్యాయం చేస్తామన్నారు. సాధ్యమైనంత మేరకు ఎక్కువ ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యేందుకు కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు వర్గాలుగా విడిపోయి ఇబ్బందికర పరిస్థితులు సృష్టిస్తే ఏమాత్రం సహించేది లేదని హెచ్చరించినట్లు తెలిసి ంది. కాగా, స్థానాల పునర్విభజన కోసం అధికారులు ఇప్పటికే జిల్లాల నుంచి నివేదికలు తెప్పి ంచారు. నేడు జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశం తర్వాత దీనిపై పూర్తి స్థాయిలో స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది. ఈ నెల 15లోగానే ఎన్నికల సూచనలు కనిపిస్తున్నాయి.

# "హైడ్రా విషయంలో అవసరమైతే జైలుకెళ్తా.. నాపై 173 కేసులు ఉన్నాయి"




**ఖైరతాబాద్ :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హైడ్రా విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తి లేదన్నారు. పోతే జైలుకు పోతానని .. తనపై 173 కేసులు ఉన్నాయన్నారు. తన ఇంట్లో వైఎస్సార్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయని.. ఇంట్లో వైఎస్సార్, కేసీఆర్ ఫొటోలు ఉంటే తప్పేంటి? అని ప్రశ్నించారు. నాయకుల విషయంలో ఎవరి అభిమానం వాళ్లది అని దానం నాగేందర్ స్పష్టం చేశారు. ఖైరతాబాద్ లో హైడ్రా అడుగు పెడితే ఊరుకోనని మరోసారి హెచ్చరించారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో తగ్గే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు చెప్పిన. పేదల ఇండ్లు కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ ఊరుకునే ప్రసక్తే లేదు. నా ఇంట్లో వైఎస్సార్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఫొటో ఇంకా రాలేదు." అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు దానం. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతల సమయంలో దానం వ్యవహరించిన తీరుపై పరిశీలిస్తామని పార్టీ చీఫ్ మహేశ్ గౌడ్ తెలిపారు. తాజాగా ఆయన వ్యాఖ్యలు మరోసారి దుమారం రేపాయి. అయితే ఇటీవల ఆపరేషన్ రోప్ లో భాగంగా ఖైరతాబాద్ లోని చింతల్ బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేత చేపట్టారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న దానం నాగేందర్ అధికారులపై విరుచుకు పడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడ బతకడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మిమ్మల్ని బతకనివ్వరా..? అని ప్రశ్నించారు. అందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. అయితే అధికారపార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై కాంగ్రెస్ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది.

# పదో తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షా సమయాల్లో మార్పు



**హైదరాబాద్ :** రంజాన్ సందర్భంగా స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పదోతరగతి ప్రీ-ఫైనల్ పరీక్షా సమయాలను మార్చింది. గతం పరీక్షా సమయం మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ఉండేది. దానిని ఇప్పుడు ఒక గంట మార్చారు. సోమవారం జారీ చేసిన కొత్త నోటిఫికేషన్ ప్రకారం.. పదో తరగతి ప్రీ-ఫైనల్ పరీక్షలు మధ్యాహ్నం 12.15 గంటల నుంచి మధ్యాహ్నం 3.15 గంటల వరకు ఉంటాయి. భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రం పరీక్షలను గంటన్నర వ్యవధిలోనే నిర్వహించనున్నారు. అంటే ఈ పరీక్షలు మధ్యాహ్నం 1.45 గంటలకు ముగుస్తాయి. సమయం మార్పు దృష్ట్యా మధ్యాహ్నం 12.15 గంటలలోపే పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించబడుతుంది. మార్చి 6వ తేదీ నుంచి ఈ ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమై.. మార్చి 15వ తేదీన ముగియనున్నాయి. ఈ ప్రీ-ఫైనల్ పరీక్షలు ముగిసిన వారం రోజుల్లోనే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఎస్సెస్సీ బోర్డు టైమ్ టేబుల్ ను గతంలోనే విడుదల చేసింది.

# పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం షాక్.. ఫిబ్రవరిలో లక్ష మందికి కట్?



**చెన్నై :** ఏపీ సీఎం చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం పెన్షనర్లకు షాక్ ఇస్తోంది. అధికారం లోకి వస్తే పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చారు చంద్రబాబు. ఆ ప్రకారమే పెన్షన్ పెంచి నప్పటికీ.. లబ్ధిదారుల విషయంలో మాత్రం కోత పెడుతున్నారని వాదనలు వినిపిస్తు న్నాయి. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం పేరుతో దాదాపు 26 రకాల వర్గాల వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోంది. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు... ఇలా పలు కేటగిరీల్లో లబ్ధిదారులు పెన్షన్ పొందుతున్నారు. రీసెంట్ గానే పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల జాబితా నుంచి పెద్ద సంఖ్యలో అనర్హులను తొలగిస్తూ ఉతర్వులు ఇచ్చింది ప్రభుత్వం. ఈ క్రమంలోనే ఫిబ్రవరిలో కూడా పెన్షనర్లలో దాదాపు లక్ష మందికి పైగా కట్ చేయడం చర్చనీయాంశంగా మారుతోంది. ఫిబ్రవరిలో ప్రభుత్వం మొత్తం లబ్దిదారుల సంఖ్యను 63,59,907గా ప్రకటించింది. అయితే ఫిబ్రవరి 3 వరకూ 62,43,436 మంది పెన్షన్ పొందినట్టు వెల్లడించింది. ఈ లెక్కల ప్రకారం ఇంకా దాదాపు 1,16,471 మందికి పెన్షన్ ఇవ్వలేదని తెలుస్తోంది. గత మూడు రోజుల్లో సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్ అందజేశారు. 98.17 శాతం మందికి పెన్షన్స్ ఇచ్చేశామని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు. దీంతో మిగిలిన వారికీ ఇక పెన్షన్ ఇచ్చే అంటున్నారు

# మందుబాబులకు లిక్కర్ సేల్ ఆఫర్ లక్కీడ్రాలో థాయ్ లాండ్ ట్రిప్




**కాకినాడ :**ఇదేందయ్యా ఇది.. నేనెప్పుడూ చూడలే అనే డైలాగ్ తెలుగు రాష్ట్రాల్లో బాగా ఫేమస్. ఇప్పుడు చెప్పబోయే మందు కబురు వింటే.. మందు బాబులు అంతా కూడా యునా నిమస్ గా ఇదే మాట చెప్పడం గ్యారంటీ. వ్యాపారాన్ని పెంచుకోవడం కోసం ఒక్కొక్కరు ఒక్కో విధానాన్ని ఫాలో అవుతూ ఉంటారు. అది ఏ సెక్టార్ అయినా కానీ వారి వారి స్టైల్లో ప్రజలని ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు.బంపర్ ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటిస్తుంటాయి. ఆ పండగ.. ఈ పండుగ అనే తేడా లేకుండా ఫెస్టివల్ సేల్ అని.. సమ్మర్ సేల్, వింటర్ సేల్, అంటూ డిస్కౌంట్లు ఇచ్చేస్తుంటారు. ఇక అప్పుడప్పుడూ లక్కీ డ్రాలు కూడా నిర్వహించడం షరామామూలే. కానీ ఫర్ ది ఫస్ట్ టైమ్.. ఓ మద్యం దుకాణం యజమాని ఇచ్చిన.. ఓ బంపరాఫర్ .. మందుబాబులనే కాదు సామాన్యులను సైతం షాక్ కి గురి చేస్తోంది.

కోర్టు మెట్లు ఎక్కిన ఐశ్వర్య రాయ్..అనుకున్నదే అయిందిగా..!కాకినాడ లోని వినాయక వైన్స్ యజమాని.. కస్టమర్లకు కళ్లు చెదిరిపోయే ఆఫర్ ఇచ్చారు. టికెట్ టు థాయిలాండ్ అంటూ ఆఫర్ ప్రకటించాడు. తన మద్యం దుకాణంలో అన్ని లిక్కర్ బ్రాండ్లు దొరుకుతాయని.. షాపులో మందు కొన్నవారికి టోకెన్లు ఇస్తామని ప్రకటించాడు. ఓ మంచి రోజు చూసి ఆ టోకెన్లను లాటరీ తీస్తామని.. అందులో గెలిచినవారికి ఉచితంగా థాయిలాండ్ వెళ్లే అవకాశం ఇస్తామని అఫిషియల్ అనౌన్స్ మెంట్ ఇచ్చేశాడు. ఈ మేరకు తన షాపు ముందు బోర్డులు కూడా ఏర్పాటు చేయించాడు. ఆ బోర్డుల్లో మందు తాగండి.. థాయిలాండ్ వెళ్లండి అంటూ క్యాప్షన్ కూడా రాసుకొచ్చాడు.మందు తాగండి.. థాయ్‌లాండ్‌కు వెళ్లండి!కాకినాడలో మద్యం వ్యాపారి కిక్ ఇచ్చే ఆఫర్..తన దుకాణంలో అన్ని బ్రాండ్లు దొరుకుతాయని, కొనుగోలు చేసిన మద్యం ప్రియులకు టోకెన్లు పంపిణీ చేస్తామని, లాటరీలో టోకెన్‌దారులు అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చని ప్రకటించిన వ్యాపారి..అంతే కాకుండా ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి.. కారు, బైక్, మొబైల్ ఫోన్ వంటి బహుమతులు కూడా ఇవ్వనున్నట్టు ప్రకటించాడు. ఈ మొత్తం గిఫ్ట్ ల విలువ కూడా దాదాపు రూ. 1.5 లక్షల విలువ ఉంటుందని తెలుస్తోంది. ప్రస్తుతం ఈ బంపర్ ఆఫర్ విషయం సోషల్ మీడియాలో సైతం పోస్ట్ చేయడంతో వైరల్ గా మారింది. ఈ ఆఫర్ చూసి మందుబాబులు అంతా వర్త్.. వర్త్ అంటూ షాప్ ముందు క్యూ కడుతున్నారు. మరి లక్కీ డ్రాలో గెలిచి ఉచితంగా థాయిలాండ్ వెళ్లే లక్కీ ఛాన్స్ ఎవరికి వస్తుందో చూడాలి.

# విజయవాడ, కాకినాడ నుంచి కుంభమేళాకు వెళ్తున్నారా ఇది మీ కోసమే..!



**విజయవాడ :/ఉత్తర్ ప్రదేశ్ :**ఉత్తర్ ప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు వివిధ రాష్ట్రాల నుంచి కోట్ల సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. పుణ్యస్నానాలు చేసేందుకు పోటీ పడుతున్నారు. అమృత స్నానాలకు అయితే రద్దీ మరీ ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తొక్కిసలాట కూడా చోటు చేసుకుంది. ఇందులో 50 మంది వరకూ చనిపోయారు. ఈ నేపథ్యంలో వివిధ రాష్ట్రాల నుంచి కుంభమేళా కోసం వచ్చే రైళ్లలోనూ రద్దీ ఎక్కువగా కనిపిస్తోంది.ఇదే క్రమంలో ఏపీలోని విజయవాడ, కాకినాడ నుంచి కుంభమేళా కోసం ప్రత్యేకంగా నడుపుతున్న రైళ్లలోనూ రద్దీ అంతకంతకూ పెరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ఇవాళ రెండు ప్రత్యేక రైళ్లలో బోగీల సంఖ్యను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే నడుపుతున్న ఈ రెండు రైళ్లలో బోగీల సంఖ్యను తాత్కాలికంగా పెంచుతూ దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఓ ప్రకటన విడుదల చేశారు."వందే భారత్‌కు బూస్ట్: రైల్వే బడ్జెట్ కేటాయింపులు ఇవీ.."దీని ప్రకారం విజయవాడ నుంచి గయ వెళ్లే ప్రత్యేక రైలులో థర్డ్ ఏసీ 2 కోచ్ లు, స్లీపర్ మరో రెండు కోచ్ లు పెంచుతూ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. విజయవాడ నుంచి ఈ నెల 5న బయలుదేరే రైలుతో పాటు గయ నుంచి విజయవాడకు ఈ నెల 8న బయలుదేరే మరో ప్రత్యేక రైలులోనూ ఇలా కోచ్ లు పెంచుతున్నారు. అలాగే కాకినాడ టౌన్ నుంచి గయకు ఈ నెల 8న బయలుదేరే ప్రత్యేక రైలులోనూ థర్డ్ ఏసీ మరో రెండు కోచ్ లు కలుపుతున్నారు. అలాగే గయ నుంచి ఈ నెల 10న తిరిగి బయలుదేరే రైలులోనూ ఇలా థర్డ్ ఏసీ రెండు కోచ్ లు కలుస్తాయి.


# టీడీపీ ఎంపీలతో కలిసి పోరు! పార్లమెంట్లో వైసీపీ ఎంపీ సంచలన ప్రకటన..!



**అమరావతి:** లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తీర్మానంపై చర్చ జరుగుతోంది. ఇందులో భాగంగా వైఎస్ఆర్ సీపీ తరపున చర్చలో మాట్లాడిన ఎంపీ మిథున్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించవద్దంటూ కేంద్రాన్ని వేడుకున్నారు. ఒరిజినల్గా పోలవరం ప్రాజెక్టు సామర్థ్యం 194 టీఎంసీలు అని, ఏడున్నర లక్షల ఎకరాలకు నీరు అందేలా దీన్ని డిజైన్ చేశారని గుర్తుచేశారు. ఇరిగేషన్ తో పాటు తాగునీటి కోసం ఉపయోగించాలనేది దీని ఉద్దేశం అన్నారు.కానీ 41.15 మీటర్లకు ప్రాజెక్టును తగ్గిస్తూ బడ్జెట్లో ప్రతిపాదనలు పెట్టారని మిథున్ రెడ్డి అభ్యంతరం తెలిపారు. దీనివల్ల పోలవరం కెపాసిటీ 194 నుంచి 115 టీఎంసీలకు పడిపోతుందన్నారు. ఇది రైతులకు, రాష్ట్రానికి తీరని అన్యాయం అన్నారు. ఈ అన్యాయం ఎదిరించేందుకు టిడిపి ఎంపీలతో కలిసి పోరాటానికి సిద్ధం అని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. లేకుంటే ఆంధ్ర రాష్ట్ర ప్రజలు క్షమించరన్నారు. 115 టీఎంసీలకు పోలవరాన్ని తగ్గించడం వల్ల కేవలం 3.2 లక్షల ఎకరాలకి నీరు అందుతుందన్నారు.ఇప్పటికే ఏపీకి ప్రత్యేక హెూదా ఇవ్వలేదని, ఇప్పుడు పోలవరం కెపాసిటీని తగ్గించారని మిథున్ రెడ్డి కేంద్రంపై విరుచుకుపడ్డారు. విభజన చట్టం మేరకు ఒరిజినల్ గా ఉన్న పోలవరం సామర్థ్యాన్ని కొనసాగించాలని కోరారు. కెపాసిటీ తగ్గించిన తర్వాత బనకచర్ల కు నీరు ఎలా అందుతుందని ప్రశ్నించారు. రాయలసీమకు నీరేలా ఇస్తారని అడిగారు.మరోట్మవైపు ఏపీ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం మెల్లగా రద్దు చేస్తున్నారని, ఇంగ్లీష్ చదివితేనే విదేశాల్లో కార్పొరేట్ కంపెనీలలో ఉద్యోగాలు దొరికే పరిస్థితి ఉందని మిథున్ రెడ్డి తెలిపారు. ఇంగ్లీష్ మీడియం తో పాటు తెలుగు కొనసాగించాలన్నారు.

ఆర్బీఐ నిబంధనల విరుద్ధంగా మార్గదర్శి 2600 కోట్ల రూపాయల కుంభకోణానికి పాల్పడిందని, ప్రజల డబ్బును ఇతర కంపెనీలకు మళ్ళించారని మిథున్ ఆరోపించారు. సహారా శారద కుంభకోణం కంటే మార్గదర్శి కుంభకోణం పెద్దదన్నారు. మార్గదర్శిపై 1000 కోట్ల రూపాయల జరిమానా విధించారని గుర్తుచేశారు. మార్గదర్శి కుంభకోణం పై దర్యాప్తు జరపాలని కోరారు. డిపాజిటర్ల డబ్బు తిరిగి చెల్లించకుండా వాటిని రెన్యువల్ చేస్తున్నారన్నారు. ఈ అంశంపై ప్రధాని జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ చేయవద్దని, కడప స్టీల్ ప్లాంట్ విషయంలో జిందాల్ గ్రూపును పిలిచి మాట్లాడాలని కూడా కేంద్రాన్ని మిథున్ రెడ్డి కోరారు. విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని, వీటి నిర్మూలనకు కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# తెలంగాణ సచివాలయానికి బాంబు బెదిరింపు



**హైదరాబాద్ :** తెలంగాణ సచివాలయానికి బాంబు పెట్టి పేల్చి వేస్తామంటూ బెదిరింపు ఫేక్ కాల్ వచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులు సీఎం పీఆర్వోపీకి ఫోన్ చేసి బాంబు పెట్టి పేల్చి వేస్తామంటూ గత మూడు రోజుల నుంచి ఫోన్ చేస్తున్న ఆగంతకుడు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో అలర్ట్ అయిన పోలీసులు సచివా లయ ంలో బాంబులు లేవని తేల్చారు.ఎందుకు ఫోన్ చేశాడనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు.ఫోన్ చేసిన వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు.

# అల్లర్ల వేళ మణిపూర్ సీఎం మాటల ఆడియో లీక్



**మణిపూర్ :**ఈ వాదనకు బలాన్ని చేకూర్చేలా ఒక ఆడియో లీకైంది. అందులో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు.. మౌఖిక ఆదేశాలు ఉన్నాయి.షాకింగ్ నిజం ఒకటి వెలుగు చూసింది. రాష్ట్ర పాలకుడిగా.. ముఖ్యమంత్రిగా ఉంటూ హింసాగ్నిని చల్లార్చేందుకు.. శాంతిభద్రతల్ని కాపాడేందుకు తహతహలా డాల్సిన వేళ.. ఒక వర్గానికి కొమ్ము కాస్తూ.. వారి పట్ల సానుకూలతను వ్యక్తం చేసిన వైనం వెలుగు చూసింది. మణిపూర్ లో రెండు వర్గాల మధ్య నెలకొన్న వైషమ్యాలు.. హింస తెలిసిందే. జాతుల మధ్య హింసాకాండ చెలరేగే వేళలో.. మణిపూర్ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చర్యలు మరింత హింసను పెంచేలా చేశాయన్న ఆరోపణలు ఉన్నాయి.ఈ వాదనకు బలాన్ని చేకూర్చేలా ఒక ఆడియో లీకైంది. అందులో ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ చేసిన వ్యాఖ్యలు.. మౌఖిక ఆదేశాలు ఉన్నాయి. "ప్రభుత్వకార్యాలయాల్లో ఆయుధాలను లూటీ చేసేందుకు మైతేయిలకు అవకాశం ఇవ్వండి" అంటూ ఆదేశాలు జారీ చేసిన ఆడియో క్లిప్ ఒకటి బయటకు వచ్చింది. ఈ ఆడియోలోని గొంతు రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ గొంతుకు 93 శాతం సరిపోయినట్లుగా హైదరాబాద్ కు చెందిన ట్రూత్ ల్యాబ్ నివేదిక ఇచ్చినట్లుగా బయటకు వచ్చింది.ఈ రిపోర్టును సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సోమవారం సుప్రీంకోర్టుకు ఈ సంచలన విషయాల్ని వెల్లడించటంతో అందరూ షాక్ తిన్న పరిస్థితి. అయితే.. ఈ నివేదికను మణిపూర్.. కేంద్రం తరపున వాదనలు వినిపిస్తున్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాత్రం అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్రం ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ పరిశీలన జరగాలని.. మూడు వారాలు గడువు కావాలని కోరారు. దీంతో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా.. జస్టిస్ సంజయ్ కుమార్ల ధర్మాసనం విచారణను మార్చి 24కు వాయిదా వేసింది. సీల్డ్ కవర్ లో సమగ్ర నివేదిక అందజేయాలని ఆదేశించింది.గత ఏడాది మే మూడు నుంచి మణిపూర్ లోని మైదాన ప్రాంతాలకు చెందిన మైత్రేయులు.. కొండ ప్రాంతాలకు చెందిన కుకీలకు మధ్య ఘర్షణలు జరగటం.. 200 మంది మరణించటం తెలిసిందే. ఈ హింసతో దాదాపు 70 వేలమంది పౌరులు నిరాశ్రయులయ్యారు. జాతుల మధ్య వైరానికి ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ కారణమయ్యారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ వాదనకు బలం చేకూరేలా తాజా ఆడియో క్లిప్ ను కుకీ ఆర్గనైజేషన్ ఫర్ హ్యూమన్ రైట్స్ ట్రస్ట్ అప్పట్లో సుప్రీంను ఆశ్రయించింది. వీరి తరపు వాదనలు వినిపిస్తున్న న్యాయవాదుల్లో సీనియర్ న్యాయవాది ప్రశాంత భూషణ్ ఒకరు.ఆడియోలో ఉన్న వాయిస్.. ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ వాయిస్ కు 93 శాతం మ్యాచ్ అయినట్లుగా నివేదిక ఇవ్వటం ఇప్పుడు సంచలనంగా మారింది. అయితే.. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభ్యంతరం మరోలా ఉంది. ఈ కేసును మణిపూర్ హైకోర్టు విచారించాలని ఆయన కోరుతున్నారు. దీనికి స్పందించిన సుప్రీం ధర్మాసనం.. కేసును మేము విచారించాలా? మణిపూర్ హైకోర్టా? అనేది తదుపరి విచారణలో నిర్ణయిస్తామని పేర్కొన్నారు. కేసు విచారణ ఎక్కడ జరగాలనే దానికంటే అందరిని సమానంగా చూస్తానని రాజ్యాంగం మీద ప్రమాణం చేసి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నేత.. అందుకు భిన్నంగా ఒక వర్గానికి కొమ్ము కాయటం.. మరో వర్గం మీద కత్తులు జరుగుతుందో చూడాలి.

# వైసీపీకి దూరం జరుగుతున్న సీనియర్ ఎమ్మెల్యే ?



**కర్నూలు :**వైసీపీకి 2024 ఎన్నికల్లో గెలిచిందే అచ్చంగా 11 మంది ఎమ్మెల్యేలు. అందులో కూడా కొందరు అసంతృప్తిగా ఉన్నారు అని వార్తలు రావడం కలవరం కలిగించే విషయమే అని అంటున్నారు.వైసీపీకి 2024 ఎన్నికల్లో గెలిచిందే అచ్చంగా 11 మంది ఎమ్మెల్యేలు. అందులో కూడా కొందరు అసంతృప్తిగా ఉన్నారు అని వార్తలు రావడం కలవరం కలిగించే విషయమే అని అంటున్నారు. రాయలసీమలో వైసీపీ గెలిచిందే తక్కువ సీట్లు అయితే వీరి నుంచి ఒకరిద్దరు ఇపుడు పక్క చూపులు చూస్తున్నారు అని వార్తలు ప్రచారం కావడం విశేషం.వైసీపీ అధినాయకత్వం పోకడలతో విభేదిస్తున్న వారే ఇలా దూరం జరుగుతున్నారని అంటున్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో చూస్తే ఈసారి ఎన్నికల్లో ఇద్దరే ఎమ్మెల్యేలు గెలిచారు. వారిలో ఆలూరు నుంచి విరూపాక్షి మంత్రాలయం నుంచి బాల నాగిరెడ్డి గెలిచారు. ఇందులో విరూపాక్షి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు .ఆయన పార్టీ ఇచ్చిన ఆదేశాలను పాటిస్తున్నారు. అలాగే ప్రభుత్వం మీద పదునైన విమర్శలు చేస్తున్నారు. ఆయన పార్టీ కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు. అయితే మంత్రాలయం ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి మాత్రం గత ఏడు నెలలుగా పెద్దగా పార్టీ కార్యక్రమాలలో కనిపించడం లేదు అన్న విమర్శలు సొంత పార్టీ వారే చేస్తునారు.ఆయన కూటమి ప్రభుత్వాన్ని విమర్శించినదీ పెద్దగా లేదు అని గుర్తు చేస్తున్నారు. ఆయన అధికార పార్టీ పట్ల సానుకూలంగా ఉండడం వల్లనే ఈ విధంగా చేస్తున్నారా అన్నది కూడా చర్చకు వస్తున్న విషయం. ఆయన రాజకీయ ప్రస్తానం చూస్తే ఏకంగా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన సీనియర్ గా ఉన్నారు. 2009లో టీడీపీ నుంచే రాజకీయ అరంగేట్రం చేసిన బాల నాగిరెడ్డి ఆ తరువాత వైఎస్సార్ మీద అభిమానంతో కాంగ్రెస్ లో చేరిపోయారు.అక్కడ నుంచి ఆయన వైసీపీలోకి వచ్చారు. 2014, 2019, 2024లలో ఆయన వరసగా వైసీపీ నుంచి గెలిచారు. అయితే పార్టీ 2019లో అధికారంలోకి వచ్చినపుడు ఆయన మంత్రి పదవిని ఆశించారు. అప్పటికి మూడు సార్లు గెలిచి సీనియర్ గా ఉన్నందువల్ల ఆయన మినిస్టర్ కావాలని కోరుకున్నారు. అయితే వైసీపీ అధినాయకత్వం బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డినే అయిదేళ్ళూ కొనసాగించింది. దాంతో సామాజిక సమీకరణలు సరితూగక ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేకపోయింది.అయితే జిల్లా అధ్యక్ష పదవిని కట్టబెట్టింది. కానీ కొన్నాళ్ళు మాత్రమే చేసి ఆయన దానిని వదిలేశారు. అలా తన అసంతృప్తిని ఆయన అపుడే వ్యక్తం చేశారు. ఇపుడు చూస్తే పార్టీ ఎటూ అధికారంలో లేదు. దాంతో ఆయన విపక్ష ఎమ్మెల్యేగా చేయాల్సింది ఏమీ లేదని భావిస్తున్నారు అని అంటున్నారు. ఇక అసెంబ్లీకి కూడా వెళ్ళకుండా వైసీపీ తీసుకున్న నిర్ణయంతో కూడా ఆయన కొంత అసంతృప్తితో ఉన్నారని అంటున్నారు.ఈ క్రమంలోనే ఆయన పార్టీ ఆదేశాలను పెద్దగా పాటించడం లేదని అంటున్నారు. ఇదిలా ఉంటే తాజాగా కర్నూల్ లో వైసీపీ రాయలసీమ రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా పార్టీ సమావేశానికి కూడా బాల నాగిరెడ్డి గైర్ హాజరు కావడంతో ఆయన వేరే ఆలోచనలు చేస్తున్నారా అన్న చర్చ అయితే పార్టీ వర్గాలలో ఉంది అంటున్నారు.ఇక బాల నాగిరెడ్డి రాజకీయ అరంగేట్రమే టీడీపీ నుంచి కాబట్టి ఆయన మళ్ళీ సైకిలెక్కుతారా అన్నది పుకార్లుగా షికారు చేస్తోంది. దీనికి ఆయన నుంచే స్పష్టత రావాల్సి ఉందని అంటున్నారు. ఆయనతో పాటు రాయలసీమకు చెందిన మరో ఎమ్మెల్యే కూడా వేరే ఆలోచనలు చేస్తున్నారు అని అంటున్నారు. మరె ఈ పుకార్లు అంటున్నారు.

# పోలీస్ నియామకాల్లో అవినీతి బయటపెట్టిన మహిళా ఐపీఎస్‌పై హత్యాయత్నం..!

**చెన్నై :**ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం సంచలనంగా మారింది. తనను హతమార్చే ందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె డీజీపీకి రాసిన లేఖ వెలుగులోకి రావడంతో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. తమిళనాడు జరిగిన ఈ ఘటనపై రాజకీయ దుమారం రేగుతోంది. డీజీపీ శంకర్ జివాల్‌కు అడిషినల్ డీజీపీ కల్పనా నాయక్ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది జులై 29న చెన్నై నగరంలోని తన కార్యాలయం మంటల్లో కాలిబూడిదయ్యిందని, ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ఆ లేఖలో ఏడీజీపీ పేర్కొన్నారు.తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. పోలీసు శాఖలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, జైలువార్డెన్లు, ఫైర్ సిబ్బంది ఉద్యోగాల భర్తీలో జరిగిన అవకతవకలను బయటపెట్టిన కొద్ది రోజులకే ఈ ఘటన జరిగిందని సీనియర్ ఐపీఎస్ అధికారిణి లేఖలో తెలిపారు. కోర్టు ఉత్తర్వులను అధిగమించి ఎంపిక ప్రక్రియను అడ్డుకుని.. దానివల్ల జరగబోయే అప్రతిష్ట నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడానని చెప్పారు. అదే తన ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టిందని కల్పనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన రోజున కొద్ది నిమిషాలకు ముందు కార్యాలయానికి తాను వెళ్లుంటే ప్రాణాలు పోగొట్టుకునేదాన్ని అని చెప్పారు. ఉద్యోగాల ఎంపిక తన ఆమోదం లేకుండానే జరిగినట్లు ఆమె ఆరోపించారు.ఓ సీనియర్ పోలీసు అధికారి ప్రాణాలకే భద్రత లేనప్పుడు, సాధారణ పోలీసుల పరిస్థితి ఏంటి? అని నాయక్ ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన 15 రోజుల తర్వాత ఆగస్టు 15న తాను డీజీపీకి లేఖ రాశానని, దాని ప్రతులను హెూంశాఖ కార్యదర్శి, చెన్నై పోలీస్ కమిషనర్‌కు కూడా పంపినట్లు చెప్పారు. తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంపై విచారణ జరపాలంటూ ఆరునెలల కిందటే ఆదేశించినప్పటికీ నివేదిక ఇంకా బయటపెట్టలేదన్నారు.అటు, ఏడీజీపీ కల్పనా నాయక్ ఆరోపణలపై డీజీపీ వివరణ ఇచ్చారు. ఆమె ఆఫీసులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం వెనుక ఎలాంటి కుట్రలు లేవన్నారు. ఆ సంఘటన ప్రమాదంగానే భావిస్తున్నామని డీజీపీ శంకర్ జివాల్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డీజీపీ ఆఫీసులో ఆమె ఫిర్యాదు చేశారని, దీనిపై ఎగ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని వివరించారు. ఫోరెన్సిక్, అగ్నిమాపకశాఖ నిపుణులు, విద్యుత్ శాఖ అధికారుల ఘటనా స్థలిలో ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు.అటు, ఏడీజీపీ లేఖపై మాజీ సీఎం, ప్రతిపక్షనేత ఎడిప్పాడి పళనిసామి స్పందిస్తూ.. ఉద్యోగ నియమాకాల్లో అవినీతిని బట్టబయలు చేసిన ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం జరగడం దిగ్భ్రాంతికి గురిచేసిందని అన్నారు.

# ట్రైన్‌కు నిప్పుపెట్టిన ముస్లిం యువకులు..

**హైదరాబాద్ :**సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా జూన్ 2022లో హింసాత్మక ఘటన జరిగిన సంగతి తెలిసిందే. ఆ నిరసనకు సంబంధించిన వీడియోను తాజాగా మతపరమైన కోణంతో కొందరు సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. 'ట్రైన్‌ను తగలబెడుతున్న ముస్లింలు' అంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఆ వీడియోలో నిజమెంతో ఇప్పుడు తెలుసుకుందాం.

క్లెయిమ్ ఏంటి..?'ట్రైన్‌ని తగలబెడుతున్న ముస్లింలు.. ఇలాంటి దేశద్రోహాలు లక్షలు చేసినా కోర్టులు వీళ్లను శిక్షించలేవు.' అంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 2022 జూన్‌లో అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఘటనకు ఈ వీడియోను లింకు పెడుతూ ముస్లింలు తగలబెడుతున్నారని వైరల్ చేస్తున్నారు. అసలు వాస్తవం ఏంటి..?వాస్తవాలు తెలుసుకుంటే.. ఈ వీడియో17 జూన్ 2022న తెలంగాణలోని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ ఆర్మీ అభ్యర్థులు చేసిన నిరసనకు సంబంధించింది. 24 జూన్ 2022న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (%ూాఖీ%) వారి అధికారిక ట్విట్టర్‌లో వైరల్ వీడియోలో కనిపిస్తున్న వ్యక్తులను సంతోష్, పృథ్వీగా గుర్తించింది. వారు ముస్లింలు కాదు. కాబట్టి వైరల్ పోస్టు తప్పు.ఈ వైరల్ వీడియోకు సంబంధించిన వివరాల కోసం,



వైరల్ వీడియో యొక్క కీఫ్రేములను రివర్స్ ఇమేజ్ సెర్చ్ చేయగా, ఇదే వీడియోని 'రైల్వే సురక్ష బల్ అనే ఫేస్‌బుక్ పేజీ 25 జూన్ 2022న షేర్ చేసినట్లు గుర్తించాం. దీన్ని బట్టి ఈ వీడియో తాజాది కాదని నిర్ధారించవచ్చు. ఈ వీడియో 17 జూన్ 2022న సికింద్రాబాద్ స్టేషన్‌లో చిత్రీకరించబడిందని, ఈ వీడియోలోని వ్యక్తులను సంతోష్, పృథ్వీగా గుర్తించారని అందులో పేర్కొన్నారు. అలాగే, పోలీసులు చట్టం మరియు రైల్వే చట్టంలోని వివిధ సెక్షన్ల కింద నమోదైన క్రిమినల్ కేసుల్లో ఈ ఇద్దరితో సహా 60 మందిని అరెస్టు చేశారు.దీని ఆధారంగా ఈ వీడియోకు సంబంధించిన మరిత సమాచారం కోసం తగిన కీవర్డ్స్ ఉపయోగించి గూగుల్‌లో వెతికాం. ఇవే దృశ్యాలను రిపోర్ట్ చేస్తూ 'హిందుస్థాన్ టైమ్స్' 23 జూన్ 2022న అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో ప్రసారమైన వీడియో కథనం లభించింది. ఈ కథనం ప్రకారం.. 17 జూన్ 2022న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ ఆర్మీ అభ్యర్థులు చేసిన నిరసన వీడియోను చూపిస్తుంది. అలాగే ఈ వీడియోలో, రైలు సీట్ల మధ్య కార్డ్‌బోర్డ్ పెట్టి రైలుకు నిప్పు పెడుతున్న పృథ్వీరాజ్ అనే వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారని ఆ కథనం పేర్కొంది. ఈ వార్త కథనాలలో వైరల్ వీడియోను 24 జూన్ 2022న రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వారి అధికారిక (ట్విట్టర్)లో చేసిన పోస్ట్ షేర్ చేశాయి. ఈ పోస్ట్‌లో, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ వైరల్ వీడియోలో కనిపిస్తున్న వ్యక్తులను సంతోష్, పృథ్వీగా గుర్తించింది.సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిపథ్ పథకానికి వ్యతిరేకంగా 17 జూన్ 2022న ఆర్మీ అభ్యర్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా హింస జరిగింది. ఘటనపై రైల్వే పోలీసులు నమోదు చేసిన కేసులో ఆదిలాబాద్‌కు చెందిన పృద్విరాజ్‌ను %ూా%2గా, సంతోష్‌ను పేర్కొన్నారు. అలాగే సికింద్రాబాద్ గోపాలపురం పోలీసులు కూడా మరో రెండు కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం వారికి బెయిల్ కూడా లభించింది.తీర్పు..చివరగా, జూన్ 2022లో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిపథ్ పథకాన్ని నిరసిస్తూ ఆర్మీ అభ్యర్థులు చేసిన నిరసనకు సంబంధించిన చేస్తున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ప్రణవ బాబు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సందర్శన హాస్యాస్పదం



హుజూరాబాద్, ఫిబ్రవరి 4: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు డబుల్ బెడ్ రూమ్ లను సందర్శించడం హాస్యాస్పదంగా ఉందనీ బిజెపి జిల్లా కార్యదర్శి కరుణాకర్ మంగళవారం రోజున తెలిపారు. గతంలో ఈటల రాజేందర్ రాష్ట్ర మంత్రిగా ఉన్నప్పుడు రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోగల సర్వే నెంబర్ 212లో 328ఇండ్లు, సర్వే నంబర్ 312లో 170 ఇల్లు నిర్మించారు కానీ ఇప్పటివరకు ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా రాజీనామా చేసి మూడు సంవత్సరాలయినప్పటికీ గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ డబుల్ బెడ్ రూమ్లు పంచడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ, ఎమ్మెల్సీగా పాడి కౌశిక్ రెడ్డి సంవత్సరకాలం సుంకరిల కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు షాదీ ముబారక్ చెక్కులు పంచుకుంట సంవత్సరకాలం గడిపారే తప్ప ఎక్కడ డబుల్ బెడ్రూంలు పేదలకు పంచదామని ఆలోచన చేయలేదు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇంతవరకు ఆ దిశగా ప్రయత్నం చేయకుండా ఈరోజు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు సందర్శించడం హాస్యస్పదంగా ఉందనీ తెలిపారు. దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు వారు ఇల్లు కట్టుకుంటే ఇల్లుకు లేదా వారి ఏదైనా వ్యాపారం చేసుకుంటే వ్యాపారానికి ఎటువంటి నిబంధనలు లేకుండా ఖర్చు పెట్టుకునే విధంగా వారికి అవకాశం ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ది మొత్తం బోగస్ సర్వేనే

**51% ఉన్న బీసీ జనాభా 46% ఎట్లా అయింది ? కాంగ్రెస్ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్ట మనడం అందుకు నిదర్శనం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తరనుకుంటే కామన్‌సెన్స్ లేకుండా మాట్లడుతరా..కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 04. కొత్తగూడెం కాంగ్రెస్ చేపట్టింది మొత్తం బోగస్ సర్వేనే అని, సర్వేల పేరుతో ప్రజలను నానా ఇబ్బందులు పెడుతున్నారు తప్ప ప్రజలకు ఒరిగిందేమీలేదని, నాడు సమగ్ర కుటుంబ సర్వేలో 51% ఉన్న బీసీ జనాభా 46% ఎట్లా అయిందని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టమనడం అందుకు నిదర్శనమని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేస్తరనుకుంటే కామన్‌సెన్స్ లేకుండా మాట్లడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ జనాభాపై మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలకు నమ్మకం లేదన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుంటే, రేవంత్ రెడ్డి ప్రజలకు తమ వివరాలు ఇవ్వద్దని బహిరంగంగా పిలుపునిచ్చారని, 57 రకాల వివరాలను ఎలా ఇస్తాం ? ఎవరికి పడితే వారికి ఎలా ఇస్తాం ? అంటూ మాట్లాడారని, కానీ నేడు ముఖ్యమంత్రి అయ్యాక బోగస్ సర్వేలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో హామీ ఇచ్చిన విధంగా 42% రిజర్వేషన్ అమలు చేయడానికి ఈ ప్రత్యేక శాసనసభ సమావేశాల్లో బిల్లు ఏమైనా తెస్తున్నారేమో అని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బలహీన వర్గాల సోదరులు అనుకున్నారని, కానీ ఆనాటి సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల సంఖ్య 1 కోటి 85 లక్షల 61 వేల 856 అంటే 51%, ముస్లిం బీసీల 10% కూడా కలిపితే, మొత్తం బీసీల సంఖ్య 61% ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వేతో రాష్ట్ర వ్యాప్తంగా బలహీన వర్గాల సంఘాలు 51% ఉన్న బీసీ జనాభా 46% ఎట్లా అయిందని, 1 కోటి 64 లక్షలకు బీసీ జనాభా ఎలా తగ్గిందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీనే సర్వే రిపోర్ట్‌ను తగలబెట్టండి అని ప్రకటించడం కాంగ్రెస్ పార్టీ పనితీరుకు అద్దం పడుతోందని, ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధితెచ్చుకుని మాట్లాడాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి హితవు పలికారు.

# తెలంగాణ అటవిశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య కి వినతి పత్రం ఇచ్చిన జి ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు పాయం



భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 04. భద్రాచలం తెలంగాణ అటవిశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ కి ఇచ్చి అనంతరం మీడియాకు విడుదల తెలియజేస్తూ గోండ్వానా సంక్షేమ పరిషత్తు రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ షెడ్యూల్ ఏరియాలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారే అడవిని ధ్వంసం చేస్తూ అడవి దొంగలతో కుమ్మక్కై నెల నెల మామూలు తీసుకుంటూ అడవిని మొత్తం ధ్వంసం చేస్తున్నారని అలాంటి వారిని తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు ఉన్నతాధికారులు పరిశీలించాలని అలాగే కింది వారి రిపోర్టర్ ను ఏ మాత్రం పాజిటివ్ గా తీసుకోవద్దని ఎందుకంటే తప్పుడు రిపోర్ట్ ఇస్తున్నారు అని అన్నారు ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ పూనం వరప్రసాద్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ జేఏసీ రాష్ట్ర నాయకులు ఇర్పా ప్రకాష్ శరెం సాయికిరణ్ పాల్గొన్నారు

# అభాగ్యులు, నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకుని తన వంతు సహాయ సహకారాలు

**సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 04. జిల్లా కేంద్రం కొత్తగూడెంలోగత కొన్ని నెలలుగా కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి, ఎన్నో ఇబ్బందులు పడుతూ ఫుట్ పాత్ మీద జీవనం సాగిస్తున్న వృద్ధుడు బాబూరావు.అతని దుర్భర జీవితాన్ని, కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి అతను పడుతున్న బాధను గమనించిన జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గత నెలలో ఉచిత వైద్య సేవలు అందేలా సహకరించి,తన స్వంత డబ్బుతో రెండు నెలలకు సరిపడా ఖరీదైన మందులు ఇప్పించాడు అయిన వాళ్లే పట్టించుకోని పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి పలకరిస్తే ఎక్కడ సహాయం అడుగుతారేమోనని పరిచయం ఉన్న వాళ్ళు పక్కకి తప్పుకొని వెళ్తున్న నేటి రోజుల్లో, తనకేమీ కానటువంటి ,తనకు సంబంధం లేని నిర్భాగ్యుల పట్ల కిరణ్ కుమార్ ఔదార్యాన్ని చూపిస్తున్నాడు. చలికి వణుకుతూ ఫుట్పాత్ మీద ఉన్నటువంటి అనాథలకు దుప్పట్లను స్వెటర్లను పంపిణీ చేసి నిర్భాగ్యుల పట్ల తన మానవత్వాన్ని చాటుకున్నాడు.కాళ్లకు ఇన్ఫెక్షన్ అయిన బాబూరావును కిరణ్ స్వయంగా ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి దగ్గరుండి తాను కూడా ఫస్ట్ ఎయిడ్ చేయడంలో సహాయ పడ్డారు.మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పిన మంచి మాటే స్ఫూర్తిగా కిరణ్ కుమార్ సేవలు నిలుస్తాయి.వయస్సులో చిన్న వాడే అయినా కిరణ్ ఆలోచనలు, పనులు గొప్పవి అనడంలో అతిశయోక్తి లేదు.ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలని కిరణ్ కోరుతున్నారు. కిరణ్ కుమార్



# ఆత్మ కమిటీ డైరెక్టర్ వినోద్ కుమార్ ని పోలీసులు తెల్లవారుజామున అక్రమ అరెస్టు చేశారు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 04. లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రెసిడెంట్ కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ పోలీసులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేసినారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం కూనీ చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ అక్రమ అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.బిఆర్ఎస్ పార్టీలక్ష్మీదేవిపల్లి మండలం

# మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వేల గొంతులు భారీ ర్యాలీని విజయవంతం చేయండి

**ఎంజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెంగపొంగు సైదులు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 04. కొత్తగూడెం మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు
ఫిబ్రవరి 7న ఎస్సీ వర్గీకరణ కోసం జరిగే లక్ష డప్పులు.వేల గొంతులు భారీ ర్యాలీ ను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగ సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం రామవరం మాదిగ సంక్షేమ సంఘం కార్యాలయంలో గోడ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.మాదిగల ఆత్మగౌరానికి సంబంధించిన ఈ లక్ష డప్పులు వేల గొంతులో భారీ ర్యాలీని విజయవంతం చేయాలని, ప్రతి మాదిగ జర్నలిస్టు సోదరులు డబ్బుకుతో హైదరాబాద్ రావాలని పిలుపునిచ్చారు. ఇదే మనకు అంతిమ పోరాటమని దీనిపై ఎవరు అశ్రద్ధ చేద్దున్నారు. ఈ పోరాటంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వణుకు పుట్టే విధంగా, డప్పుకుల మోతతో హైదరాబాద్ దద్దరిలే విధంగా రాజకీయ నాయకుల గుండెల్లో డప్పులు మూతలు మూతలతో భయం పుట్టి వర్గీకరణకు ను తక్షణమే చేయాలని చేసే విధంగా అందరు తరలిరావాలని అన్నారు. హాలో ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమం సంఘం అధ్యక్ష కార్యదర్శులు కొయ్యడ వెంకన్న, సామర్ల సమ్మయ్య, మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజెఎఫ్) జిల్లా కార్యవర్గ సభ్యులు బరిగెల భూపేష్,ఈ. మొగిలి, సాక్షి శేఖర్ ,మొగిలి పాక మురళీకృష్ణ ,తాండ్ర రాజకుమార్, దూడపాక వికాస్, మాదిగ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులపై స్పెషల్ ఫోకస్ పెట్టిన హైడ్రా ఈసారి వాళ్లే




హైదరాబాద్: ప్రభుత్వ స్థలాలు, చెరువులు పరిరక్షించటమే లక్ష్యంగా హైడ్రా పనిచేస్తున్న సంగతి తెలిసిందే. చెరువులు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి ఇళ్లు కట్టిన వారిపై ఇప్పటికే హైడ్రా కొరఢా ఝుళిపిస్తోంది. ఎన్నో ఇళ్లను నేలమట్టం చేసి ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలిచింది. అయితే అంత కఠినంగా వ్యవహరించినా అక్రమార్కులు మాత్రం ఆగడం లేదు. హైదరాబాద్ పరిధిలో చెరువులను ఇంకా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారు. రాత్రి సమయాల్లో మట్టిని తీసుకువచ్చి చెరువులను చదును చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారిపై నిఘాపెట్టి చెరువుల్లో మట్టి నింపుతున్న వారిని పట్టుకునే పయత్నాలను హైడ్రా ముమ్మరం చేసింది.తాజాగా హైదరాబాద్ బండ్లగూడ, పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో టిప్పర్లు, జేసీబీల సహాయంతో చెరువుల్లో మట్టి పోస్తున్నట్లు హైడ్రా సిబ్బందికి సమాచారం అందింది. దీంతో వారు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు.
నిందితులు మట్టి చదును చేస్తూ అడ్డంగా బుక్కైయ్యారు. వాటిని వెంటనే అదుపులోకి తీసుకున్న సిబ్బంది కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మరోవైపు చెరువులు, ప్రభుత్వ స్థలాల్లో మట్టి, గృహ సంబంధ వ్యర్థాలు అక్రమంగా డంప్ చేసే వారిపైనా హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. ప్రభుత్వ స్థలాల జోలికి వస్తే వదిలిపెట్టేది లేదంటూ హెచ్చరికలు జారీ చేస్తోంది.

# సామాజిక న్యాయానికి ప్రతీక ప్రజాపాలన తోట దేవి ప్రసన్న



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 04. కొత్తగూడెం సమాజంలో మేము మేము ఎంత మాకు ఇంతకుల జన గణన వల్లనే సాధ్యం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం, రాహుల్ గాంధీ ఆలోచనకు పదును పెట్టి దేశంలోనే ప్రాధాన్యతను సంతరించుకున్న తెలంగాణ రాష్ట్రం కుల జనగణ.తెలంగాణ రాష్ట్రంలో కులజనగణకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి క్యాబినెట్ మంత్రుత్వనికి ప్రత్యేక ధన్యవాదాలుబిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా కుల జనగనన చేపట్టాలని కోరుతున్నము 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ బీసీలను పట్టించుకోలేదు కానీ ఇప్పుడు సవితి తల్లి ప్రేమను వలకబోస్తుంది రిజర్వేషన్కు 33 % ఉంటే దానిని 18% తగ్గించి కెసిఆర్ బీసీలపై వివక్ష చూపించి ఇప్పుడు కవితమ్మ ఏమో బీసీల కోసం ఒక దంపుడు ఉపన్యాసం ఇస్తా ఉన్నది కానీ కుల జనగణ సర్వే చేయించి బీసీలకు 42% శాతానికి తగ్గొద్దు అని చెప్పినటువంటి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జరిగిన మహిళా కాంగ్రెస్ సమావేశంలో పాల్గొన్నమహిళా కాంగ్రెస్ నాయకురాలు రాజేశ్వరి, రాణి,జ్యోతి, పద్మ, సౌజన్య కృష్ణవేణి, శ్రీ లక్ష్మీ, సుశీల,, స్వరూప, రూప, పార్వతి, శాంత కుమారి, జయసుధ, తదితరులు పాల్గొన్నారు

# బాలల రక్షణకే బాల రక్షా భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవరి 04.కొత్తగూడెం బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ మరియు చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు సేవా సహకార సంఘం తనిఖీ ఏ డి ఏ శ్రీలక్ష్మి



**కొండమల్లేపల్లి.** కొండమల్లేపల్లి మం డలంలో గల రైతు సేవ సహకార సంఘ%శీ% ను మంగళవారం రోజున దేవరకొండ ఏ.డి.ఏ శ్రీ లక్ష్మీ తని ఖీ చేశారు. %ఖీంఎం% కొండ మల్లేపల్లి నందు యూరి యా,ఎరువులు అందుబాటులో ఉన్నాయని అవ సరము ఉన్న రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆ ధార్ కార్డు తీసుకొచ్చి యూరియా ను కొనుగోలు చే యగలరని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏ.ఓ జా నకి రాములు,సీ ఈ ఓ తిరుపతి రెడ్డి తదితరులు ఉన్నారు.

# వికారాబాద్ జిల్లాలో వ్యక్తి దారుణ హత్య



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 4 తాండూర్ :**
బండరాళ్లతో మోది ఓ వ్యక్తిని దారుణ హత్య చేసిన ఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలోని నావల్గా గేటు సమీపంలో చోటుచేసుకుంది.నావల్గా గ్రామానికి చెందిన మాల శామప్ప అనే వ్యక్తి (39 )ను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు బండరాళ్లతో మోది దారుణంగా హత్య చేశారు. మంగళవారం ఉదయం గమనించిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న బషీరాబాద్ ఎస్సై పి శంకర్ , తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి, గ్రామీణ సీఐ నగేష్ తన సిబ్బందితో చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించారు.వికారాబాద్ నుంచి క్లూస్ టీం వచ్చి వేలిముద్రలు సేకరించింది. డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు చేశారు. మృతి దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ హత్యకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

# మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

**కాగజ్ నగర్ :** జిల్లా ఎస్పీ శ్రీ.శ్రీనివాస్ ఐపిఎస్ ఆదేశాల మేరకు శ్రీ . ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణలో కాగజ్ నగర్ డివిజన్ పరిధిలో హై స్కూల్ లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది కాగాజ్ నగర్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి, సునిత గారు మాట్లాడుతూ, మహిళలపై హింస ,




ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల అయినా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన గుడ్ టచ్.మరియు బ్యాడ్ టచ్ అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని, సైబర్ క్రైమ్ 1930 కు డయల్ చేయాలని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం కాగాజ్ నగర్ ఫోన్ నంబర్ 8712670565 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అనురాధ గారు మరియు సిబ్బంది షీ టీం సభ్యులు రమాదేవి, సునీత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే తాండూరు ఆస్పత్రి పేరు మార్పు

**- కొడంగల్ జనరల్ హాస్పిటల్గా ఫ్లెక్సీ ఏర్పాటు**

**- ఫ్లెక్సీలను చింపేసిన స్థానిక ప్రజలు**




**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 4 తాండూరు :** ప్రభుత్వ ఆస్పత్రికి రాత్రికి రాత్రే కొడంగల్ జనరల్ హాస్పిటల్గా పేరు మార్చుతూ కొత్తగా ఫ్లెక్సీ ఏర్పాటూ ప్రవేశద్వారానికి ఉన్న బోర్డుపై 'ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి– కొడంగల్' అంటూ ఫ్లెక్సీ కట్టడాన్ని స్థానికులు నిలదీశారు.ఆసుపత్రి వర్గాల నుంచి సరైన సమాచారం లేకపోవడం, ఫ్లెక్సీ కడుతున్న గుత్తేదారు దురుసుగా మాట్లాడటంతో స్థానికులు పెద్దఎత్తున అక్కడికి చేరుకోవడం తీవ్రఉద్రికత్త నెలకొంది.వికారాబాద్ జిల్లా తాండూరు ప్రభుత్వ దవాఖాన ఉన్నట్టుండి కొడంగల్ ప్రభుత్వ దవాఖానగా మారింది. సోమవారం రాత్రి తాండూరు దవాఖాన బోర్డును కొడంగల్ జనరల్ దవాఖానగా మార్చడంతో నియోజకవర్గ ప్రజల భగ్గుమన్నారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్రెడ్డి కుట్రనే అని పేర్కొంటూ దవాఖాన ముందు ఆందోళన చేశారు. తాండూరువాసులకు ఎలాంటి సమాచారం లేకుండా ఒక్కసారిగా పేరు మార్చడంలో ఆంతర్యమేంటని ప్రశ్నించారు.
సీఎం రేవంత్రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్లో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడంలో భాగంగా తాండూరు దవాఖానను దానికి అనుసంధానంగా చేసే కుట్రలో భాగంగానే పేరు మార్చినట్టు ఆరోపించారు. తాండూరు నియోజకవర్గాన్ని కొడంగల్గా మార్చి ఇక్కడి ఎమ్మెల్యేను కొడంగల్ ఎమ్మెల్యేగా చేస్తారా..? ప్రజలను కొడంగల్ వాసులుగా మారుస్తారా..? అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ వివక్షపాలనలో భాగంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేసేందుకే ఇలాంటి పన్నాగాలు పన్నుతున్నారని విమర్శించారు.గత ప్రభుత్వంలో జిల్లాకో మెడికల్ కాలేజ్ మంజూరు కాగా యాదాద్రి భువనగిరి జిల్లాకు మంజూరైన మెడికల్ కాలేజీని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేవంత్ రెడ్డి తన సొంత నియోజవర్గం కొడంగల్కు మార్చుకున్న విషయం తెలిసిందే.దీనికి అనుబంధంగా 220 పడకల ఆసుపత్రిని చూపించాల్సి ఉండగా మరో వారంలో ఢిల్లీ నుంచి జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) బృందం కొడంగల్కు తనిఖీ నిమిత్తం రానున్నట్లు సమాచారం.వారికి చూపించేందుకు తాండూరులోని 200 పడకల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి పేరును కొడంగల్ జనరల్ ఆసుపత్రిగా మారుస్తూ సోమవారం రాత్రి ఫ్లెక్సీ ఏర్పాటు చేయగా.. ఇట్టి విషయాన్ని గమనించిన తాళ్లూరు పట్టణ ప్రజలు ఆగ్రహంతో ఫ్లెక్సీలను చింపేసినట్టు సమాచారం

# పరిగి నియోజకవర్గం అభివృద్ధి టిఆర్ఆర్ కె సాధ్యం

**- వేల కోట్ల నిధులతో పరిగి అభివృద్ధికి శ్రీకారం**
**- ఎమ్మెల్యే చొరవతో త్వరలోనే పరిగి కి రైల్వే లైన్**
**అధికార కాంగ్రెస్ ను విమర్శించడమే పనిగాపెట్టుకుంది. బి ఆర్ ఎస్**
**- కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు ఎండీ ఏజాజ్**



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 4 పరిగి :** పరిగి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి బిఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదా.. వికారాబాద్ జిల్లాకు నేవీ ఆర్డర్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టు తీసుకురావడం వెనకాల ఎమ్మెల్యే కృషి ఎంతో ఉంది. అన్నారు. పరిగి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి ఎజాజ్ మూడో వార్డు ఇంచార్జ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు చేస్తానన్నా రుణమాఫీ పూర్తి అయ్యింది..రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేయడం జరిగింది... కేవలం శివారెడ్డి పల్లి గ్రామానికి ఒక కోటి 66 లక్షల రూపాయల రుణమాఫీ అయింది..మీరు గతంలో పరిగి నియోజకవర్గానికి ఎన్ని కోట్లు రుణమాఫీ చేశారో చూపెటండి...రైల్వే లైన్ కొరకు సర్వే నడుస్తుంది మీరు కావాలంటే ఆర్ టి ఐ లో చూసుకోండి.. ఇచ్చిన మాట ప్రకారం మా ఎమ్మెల్యే ప్రతి క్షణం పరిగి నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ని కలుస్తూ నిధులు మంజూరు చేయిస్తున్నారు.. పరిగి నుండి షాద్ నగర్, వికారాబాద్ పట్టణాలకు 240 కోట్ల నిధులతో 4 లేన్ల రోడ్లు మంజూరు అయ్యి టెండర్ పిలవడం జరిగింది, గడిసింగాపూర్ నుండి రంగారెడ్డిపల్లి వరకు డబల్ రోడ్డు గురించి 100 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మీ కండ్లకు కనిపించడం లేదా. 10 యేండ్లలో ఒక్క రేషన్ కార్డు ఇయ్యని బిఆర్ఎస్ ప్రభుత్వం, నేడు ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుందని తెలిపారు..మీ ప్రభుత్వం 7 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి వారసత్వంగా ఇస్తే కష్టాల్లో ఉన్నప్పటికీ మా ప్రజా ప్రభుత్వం 2 వేల రూపాయలు పెంచుతూ ఎకరాకు 12 వేల రూపాయలు రైతు భరోసాఇవ్వటానికి ప్రజా ప్రభుత్వం సిద్ధం అయిందని తెలిపారు. భూమిలేని నిరుపేదలను పట్టించుకోని మీరు నేడు మా ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కరికి 12 వేల రూపాయలు ఇస్తుందని తెలిపారు. ఇప్పటికే ప్రజా పాలనలో నిరుద్యోగ యువతకు 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని రాబోయే రోజుల్లో భర్తీ చేయబోయే ఉద్యోగాల నియామకానికి క్యాలెండర్ ప్రకటించామని తెలిపారు..కేవలం ఒక్క సంవత్సరంలోనే అద్భుతాలు చేశామని...రాబోయే రోజుల్లో మరిన్ని అభివృధి పనులు చేస్తామని తెలిపారు.. 10 సంవత్సరాల ప్రభుత్వంలో సాగు నూరి ప్రాజెక్టుల గురించి ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా వికారాబాద్ జిల్లాను ఎడారిగా మార్చాలని తెలిపారు. నిధుల పరంగా అత్యధిక స్థానంలో ఉన్న రంగారెడ్డి జిల్లా నుండి వికారాబాద్ జిల్లాను టిఆర్ఎస్ పార్టీ వేరుచేసి నేడు జిల్లాలో అభివృద్ధి లేక ఉద్యోగ అవకాశాలు లేక యువత తల్లడిల్లుతున్నారని తెలిపారు. యువత ఉసురుతలికి మీకు ఒక్క సీటు కూడా ఈ జిల్లాలో రాలేదని అయినా మీకు సిగ్గు లేక ఇంకా మంచి చేస్తున్నటువంటి మా ప్రభుత్వాన్ని మా ఎమ్మెల్యేలను విమర్శిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరిస్తున్నానని తెలిపారు. మీ స్థాయి మరిచి చిల్లర మాటలు మాట్లాడితే తగిన గుణపాఠం చెప్తామని తెలిపారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో మీ పార్టీ గల్లంతు కావడం ఖాయమని ఆయన అన్నారు.

# పదవులకే మాత్రమే వీడ్కోలు - ప్రజాసేవకు కాదు

**- కౌన్సిలర్ గా మీర్ తాహేర్ అలి వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న**

**- పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ఫిబ్రవరి 4.** పరిగి మున్సిపల్ పాలకవర్గం పదవీకాలం ముగిసిన సందర్భంగా 14 వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ కి నిర్వహించిన వీడ్కోలు సమావేశనికి ముఖ్యఅతిథిగా హాజరైన పరిగి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి,ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలంటే పదవులు అవసరం లేదని, సేవ చేయాలనే సంకల్పం ఉంటే సరిపోతుందన్నారు. కరోనా లాంటి క్లిష్టమైన పరిస్థితులు ఎదురైనప్పటికీ పట్టణ అభివృద్ధి కోసం మున్సిపల్ చైర్మన్ సహా పాలకవర్గ సభ్యులు చేసిన కృషి మరువలేనిదని గుర్తుచేశారు.
14 వ వార్డు కౌన్సిలర్ మీర్ తాహేర్ అలీ చేసిన సేవాలు కాలనివాసులో చెరగని ముద్ర వేశారని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఎలాంటి సమావేశాలు నిర్వహించిన 14 వ వార్డు సమస్యల గురించి మాట్లాడేవారని,ఏ సమస్య వున్న నా దృష్టికి కాని మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకుని వచ్చి అది పరిష్కారం అయ్యో విధంగా కృషి చేశారని అన్నారు.పార్టీ లకు అతీతంగా అతని వీడ్కోలు సమావేశానికి ఇంత మంది జనాలు రావడం ఇది మీర్ తాహేర్ అలీ చేసిన సేవలకు నిదర్శనం అని అన్నారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు పరిగి మున్సిపల్ కు 15 కోట్ల మంజూరు చేయించి ప్రతి వార్డు లో అబివృద్ధి చేయించామని, ఎలక్షన్ కోడ్ వచ్చినందున అప్పట్లో కొంత మేరకు పనులు నిలిచిపోయాని తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం లో మున్సిపల్ ఐటి శాఖ మంత్రి గా వున్నా కేటీఆర్ తో 2023 జులై లో పరిగి మున్సిపల్ కు 25 కోట్లు మంజూరు చేయించి వార్డుల వారిగా అభివృద్ధి పనులు చేయించామని అన్నారు. కొత్త పాలకవర్గం వచ్చే వరకు వార్డులలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సూచించారు.మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ మాట్లాడుతూ మీర్ తాహేర్ అలి ఏదైన సమస్య వున్న తక్షణమే స్పందించారని, ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారని అన్నారు. వార్డులో నీటి సమస్య గురించి తెలుపగా గత కొన్ని రోజుల క్రితం బోర్లు వేయించామని, అలాగే 14 వార్డు లో నీటి సమస్య తీర్చడానికి ఒవర్ హెడ్ వాటర్ ట్యాంక్ లను నిర్మాణం కొరకు మంజూరు చేయించి ఆ పనులు ప్రారంభించామని అన్నారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాహేర్ అలి అందరితో కలుపుగోలుగా, ప్రతి కార్యక్రమంలో ముందు వుంటారని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్ అలి కి శాలువా పూల దండాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కాలనీ వాసులు దాదాపు అందరు పూల మాలలతో శాలువా లతో తాహేర్ అలి నీ ఆత్మీయంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ అబ్దుల్ బషీర్, హాషం బాయ్, జలీల్ సాబ్, యూసఫ్ సాబ్, అంజద్, సమీర్, ఇమ్రాన్, అహ్మద్, మజహర్ కాల నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ధూమపానం, గుట్కాలతో క్యాన్సర్

## వాటికి దూరంగా ఉండడమే మేలు

**హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఈ మధ్య క్యాన్సర్ మరణలు పెరిగాయి. . పొగాకు, గుట్కా వంటి అలవాట్లతో పాటు, ఆహార పదార్థాల వల్ల కూడా క్యాన్సర్ వ్యాపిస్తోంది. క్యాన్సర్ ఆస్పత్రులు జనరల్ ఆస్పత్రులకన్నా కిటకిటాడుతున్నాయి. ఇది సోకిన వారు బతికి బట్టికట్టిన దాఖలాలు ఉండడం లేదు. ఏ స్టేజీలో ఉన్న మరణం తప్పడం లేదు. మంగళవారం నాడు ప్రపంచ కాన్సర్ దినోత్సవం. ఈ సందర్భంగా ..స్మోకర్స్ కు పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే అనర్థాల పై అవగాహన కలిగి ఉంటే మంచిది. ప్రధానంగా గుట్కా,ధూమపానం ప్రాణాలను హరించేస్తోంది. ఆరోగ్యవంతమైన జీవనాన్ని ఆస్వాదించాలంటే పొగాకు, గుట్కాలకు దూరంగా ఉండాలి. పొగ తాగడం వ్యసనంగా మారక ముందే ఫుల్ స్టాప్ పెట్టడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. పొగాకు, ధూమపానం అలవాట్లను మాన్పించడంలో సమాజంలో ప్రత ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. పొగాకు ఉత్పత్తులను ముందుగా అమ్మకుండా నిషేధించాలి. వాటిని తయారు చేయకుండా ఆంక్షలు విధించాలి. యువత సైతంచెడు స్నేహం వల్లో, సాంగత్య ప్రభావం వల్లనో పొగాకు ను అలవాటు చేసుకుంటున్నారు.అందుకే కాలేజీల కు వెళ్లే విద్యార్థులపై తల్లి దండ్రులు ఓ కన్నేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరదా గా మొదలయ్యే అలవాటు వల్ల జీవితం అవాంఛనీయ ఘటనలకు దారి తీయటం వాంఛనీయం కాదు. యోగా చేయడం,ఏదైనా ఇతర పనుల పై దృష్టి పెట్టడం ద్వారా కూడా దమ్ము కొట్టాలి అన్న ఆలోచన ను క్రమ,క్రమంగా దూరం చేసుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. .అద్భుత ఫలితాన్ని సాధించవచ్చు అని చెప్పారు. పొగాకుతో క్యాన్సర్ ఎలా వస్తుంది అనే విషయం చెప్పటానికి,తెలుసుకోవటానికి వైద్యం చదవ వసరం లేదు. సిగరెట్, బీడీ తాగితే పొగాకు తో పెనవేసుకున్న రసాయనాలు శరీరం లోకి ప్రవేశించి కణాల డిఎన్ఏను నాశనం చేసే పనిలో పడతాయి. సిగరెట్ అలవాటు కు ముందు ,ఆ తర్వాత ఆరోగ్యం గురించి చెప్పొచ్చు. పొగతాగడం, గుట్కా తినం అంటే మృత్యువుకు 'దగ్గర' అయ్యే అవకాశాలే అధికంగా ఉన్నాయి. సిగరెట్ ,బీడీ కాల్చినపుడు వాటి నుంచే వెలువడే రసాయనాలు ఎంతటి ఉక్కు లాంటి కందరాల్ని ఐనా తుప్పు పట్టించే పనిలో ఉంటాయి. పటిష్ట మైన ఆరోగ్యం పునాదులను దారుణంగా దెబ్బ తీస్తాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## పీ హెచ్ సీ ఆకస్మిక తనిఖీలో
# రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేములవాడ :** ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ, ఇతర రిజిస్టర్లు పరిశీలించారు. ఫార్మసీ నిర్వహణ పై పలు సూచనలు చేశారు. రోజు ఓపీ, ఈ నెలలో అర్బన్ పీ హెచ్ సీ పరిధిలోఎన్ని డెలివరీలు కావాల్సి ఉందో ఆరా తీశారు. ప్రతి రోజూ దవాఖానలో 40 నుంచి 50 మంది వరకు వస్తారని, ఈ నెల లో అర్బన్ పీ హెచ్ సీ పరిధిలో 22 కాన్పులు కావాల్సి ఉందని కలెక్టర్ దృష్టికి వైద్యురాలు సాహితి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అన్ని కాన్పులు సర్కార్ ఆసుపత్రిల్లోనే అయ్యేలా చూడాలని సూచించారు.




రోగులకు కావాల్సిన అన్ని మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

## దాతల సహకారంతో రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, భక్తులకు అన్నదాన వితరణ

**వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుంది 1383 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు, భక్తులకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కుమారుని పుట్టినరోజు సందర్భంగా వరంగల్ వాస్తవ్యులు కాశెట్టి.సంజీవ్ సుజాత దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాల చందర్ రాజు



దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదల అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్టు ఫోన్ నం 92469 39388 ద్వారా సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.

నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, పిన్నింటి హనుమాండ్లు, గుమ్మడి కుమార్, సగ్గు రాహుల్, పిట్టల రాజ్ కుమార్, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ల నిర్లక్ష్యంతో పసికందు మృతి

**మృతదేహంతో నిరసన**
**మృతికి ప్రభుత్వ డాక్టర్ లు కారకులు**
**అంబేద్కర్ చౌక్ లో కుటుంబ సభ్యుల తో నిరసన**

**వేములవాడ :**ప్రభుత్వ డాక్టర్ ల నిర్లక్ష్యంతో పసికందు చనిపోయిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నెలకొంది. దీంతో కుటుంబ సభ్యులు అంబేద్కర్ చౌక్ లో మంగళవారం పసికందు మృతదేహంతో నిరసన తెలిపారు. కుటుంబ సభులు తెలిపిన వివరాల ప్రకారం. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ కు చెందిన రాగట్ల స్వరూప వారం రోజుల క్రితం జిల్లా ప్రధాన ఆస్పత్రి లో మగ శిశువు కు జన్మించింది. ఐదు రోజుల క్రితం పసికందు పరిస్థితి విషమంగా ఉందని కరీంనగర్ హాస్పటల్ కు తీసుకెళ్లాలని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. కరీంనగర్ లో కూడా సరైన వైద్యం అందకపోవడంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స పోందుతున్న క్రమంలో పసికందు సోమవారం




చనిపోయింది. దీంతో ఆవేదన చెందిన తల్లిదండ్రులు ప్రభుత్వ డాక్టర్ ల నిర్లక్ష్యంతోనే చనిపోయిందని ఆరోపిస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి వచ్చి వారికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. కాగా పసికందు జెంటిక్ డిజార్డర్తో జన్మించడంతో మెరుగైన వైద్యంతో కోసం ఇతర హాస్పటల్ కు తీసుకెళ్ళలని సూచించినట్లు ఏరియా హాస్పటల్ డాక్టర్ లు తెలిపారు.

## కోర్టు కేసులో ఉన్న దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు కట్టబెట్టే యత్నం

**దొడ్డిదారిన దర్గా భూమిని విక్రయించే కుట్రలు చేస్తే అడ్డుకుంటాం**
**అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టండి ఎమ్మెల్యేకు, జిల్లా కలెక్టర్కు, వక్ఫ్ అధికారులకు హాఫీజ్ యూసుఫ్ విజ్ఞప్తి**

**కరీంనగర్, ఫిబ్రవరి 4:-**నగర శివారులోని తీగల వంతెన వద్ద కోర్టు కేసులో ఉన్న హజరత్ సయ్యద్ షేర్ అలీ బాబా దర్గా భూమిని, కొందరు అక్రమార్కులు కలిసి ఇతరులకు విక్రయించడానికి కుట్రలు చేస్తున్నారని దర్గా పరిరక్షణ కమిటీ నేత హాఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ యూసఫ్ ఒక ప్రకటనలో ఆరోపించారు. కోట్ల రూపాయల విలువైన 22 గుంటల దర్గా భూమిని అక్రమంగా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి జరుగుతున్న కుట్రలపై దృష్టి సారించి, తక్షణమే శాఖా పరమైన చర్యలు చేపట్టాలని, ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనికీ, జిల్లా కలెక్టర్ ను కోరారు. కేసు ఓ.ఎస్ నెంబర్ 2287/2006, ఓఎస్ నెంబర్ 599/2006, ఓఎస్ నెంబర్ 119/2019 కరీంనగర్ కోర్టు లో, ఓ.ఎస్ నెంబర్ 1335/2012, 1588/2022 ద్వారా వక్స్ ట్రిబ్యునల్ లో ఈదర్గాహ్ భూమికి సంబంధించిన ఒక ఎకరా రెండున్నర గుంటల భూమిపై కేసులు నడుస్తున్నాయన్నారు. అలుగునూర్ కు చెందిన కొందరు



అక్రమార్కులు కలిసి దర్గా కమిటీ మాజీ అధ్యక్షుడు మాజీద్ అలీ మిలాఖాత్ అయి, దర్గా అధ్యక్ష పదవి కోసం ఇటీవల బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరి, అధికార దర్పాన్ని ఉపయోగిస్తూ, స్థానిక ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ దర్గా భూమిని ఇతరులకు అక్రమంగా కట్టబెట్టే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దర్గాహ్ భూమిని పరి రక్షించాల్సింది పోయి, దర్గాహ్ భూమిని లోలోపల విక్రయించడానికి కుట్రలు చేస్తూ కొందరు బ్రోకర్లతో చేతులు కలిపి, లోపాయకారి ఒప్పందం చేసుకొని, కోర్టు కేసుల్లో, వక్స్ బోర్డు ట్రిబ్యునల్ లో ఉన్న దర్గాహ్ భూమిని అక్రమంగా ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించే దుర్మార్గపు ఆలోచనకు దిగడం సిగ్గు చేటన్నారు.

దర్గాహ్ భూమి అన్యాక్రాంతం కాకుండా, అక్రమార్కుల చేతిలోకి వెళ్లకుండా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, వక్ఫ్ అధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. షేర్ అలిబాబా దర్గాహ్ ను, దర్గాహ్ భూమిని తాము కలిసికట్టుగా రక్షించుకుంటామని, మాజిద్ అలీ ఎన్ని కుట్రలు చేసిన, తమ ప్రాణాలు అడ్డం పెట్టుకొని అడ్డుకొని తీరుతామన్నారు. దర్గాహ్ భూమితో చెలగాటం ఆడొద్దని, అక్రమార్కులు తమ తీరు మార్చుకోకుంటే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

# కీలక పత్రాలతో ఐటీ కార్యాలయానికి వెళ్లిన దిల్‌రాజ్

**హైదరాబాద్,ఫిబ్రవరి4:** టాలీవుడ్ ప్రముఖ నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు మంగళవారం ఉదయం ఐటీ కార్యాలయానికి వెళ్లారు. ఇటీవల దిల్ రాజు నివాసంలో ఐటీ తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే. దాదాపు నాలుగు రోజుల పాటు ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. విచారణకు రావాలని ఐటీ అధికారులు నోటీసులు ఇవ్వడంతో వ్యక్తిగత విచారణకు హాజరయ్యారు దిల్ రాజు. డాక్యుమెంట్స్, బ్యాంకు వివరాలతో ఐటీ కార్యాలయానికి నిర్మాత విచారణకు వచ్చారు. వారం క్రితం దిల్ రాజు ఇంటితో పాటు అతని కార్యాలయం, వారి కుటుంబసభ్యుల నివాసాల్లో ఏకకాలంలో ఐటీ శాఖ సోదాలు చేశారు. పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు వివరాలు, ఐదు సంవత్సరాల పాటు చెల్లించిన ఆదాయపు పన్ను వివరాలతో విచారణకు హాజరుకావాలంటూ ఆదేశాలు ఇచ్చింది ఐటీ. ఈ నేపథ్యంలో కొన్ని పత్రాలతో పాటు ఆదాయపు చెల్లింపులపై పూర్తి స్థాయి పత్రాలతో దిల్‌రాజు విచారణకు హాజరయ్యారు. 2023 నుంచి 2025 వరకు సినీ నిర్మాణానికి సంబంధించిన పెట్టుబడులు, వచ్చిన ఆదాయాలకు సంబంధించి పూర్తి వివరాలు తీసుకురావాలంటూ ఐటీ ఆదేశించింది. ఈ నేపథ్యంలో ఐటీకార్యాలయానికి వచ్చిన దిల్‌రాజు విచారణను ఎదుర్కుంటున్నారు. మరో రెండు గంటల్లో విచారణ ముగియనుంది. ఐటీ విచారణ ముగిసిన తర్వాత దిల్ రాజు మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చిన ఆదాయానికి, చెల్లించిన పన్నులకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయనే ఆరోపణలు, అనుమానాలతో ఐటీ శాఖ అధికారులు దాడులు చేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల పాటు సోదాలు జరిగాయి. సంక్రాంతికి వచ్చిన సినిమాల కలెక్షన్లపైనా దృష్టి పెట్టారు ఐటీ అధికారులు. గత రెండేళ్లుగా దిల్‌రాజు బ్యానర్‌లో నిర్మించిన సినిమాలకు సంబంధించి కొంత సమాచారాన్ని ఐటీ అధికారులు రాబట్టారు.

# వెతికి పట్టుకుని మరీ దేశందాటిస్తున్న ట్రంప్

**వాషింగ్టన్,ఫిబ్రవరి4:** అమెరికాలో అధికారం చేపట్టిన తర్వాత, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులను దేశం నుండి బహిష్కరించడానికి కఠినమైన చర్యలు తీసుకుంటున్నారు. నిన్న మొన్నటి వరకు కెనడా, మెక్సికో, కొలంబియా, బ్రెజిల్ దేశాలకు చెందిన వారిని గెంటేసిన ట్రంప్.. తాజాగా భారత్ వంతు వచ్చేసింది. అమెరికాలో నివసిస్తున్న అక్రమ భారతీయ వలసదారులను స్వదేశానికి తిప్పి పంపిస్తున్నారు. అమెరికా మిలటరీకి చెందిన సి -17 ప్రత్యేక విమానం బయలుదేరింది. అమెరికన్ అధికారి ఒకరు ఈ సమాచారం ఇచ్చారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఇమ్మిగ్రేషన్ ఎజెండాను నెరవేర్చడానికి సైన్యం సహాయం తీసుకుంటున్నారు. దీని కింద సైనిక విమానాల సహాయంతో ప్రజలను బహిష్కరించే పని ప్రారంభించారు. అమెరికాలో భారత్‌కు చెందిన దాదాపు 7లక్షల 25వేలకుపైగా మంది సరైన ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఉంటున్నట్టు సమాచారం. వీరిలో 18 వేల మందిని భారత్‌కు తరలించేందుకు జాబితా రూపొందించింది. ఈ విషయంలో భారత్ కూడా తమ స్పందనను తెలియజేసింది. అక్రమ వలసలకు తాము కూడా వ్యతిరేకమని స్పష్టం చేసింది. వీసా గడువు ముగిసినా సరైన పత్రాలు లేకుండా అమెరికా సహా ఎక్కడ ఉన్నా భారతీయులను వెనక్కి తీసుకొస్తామని తెలిపింది. కాగా, మెక్సికో, సాల్వెడార్ తర్వాత అమెరికాలో ఎక్కువగా ఉంటున్నది భారతీయులే అని లెక్కలు చెబుతున్నాయి. అమెరికా చరిత్రలోనే అతిపెద్ద బహిష్కరణ ఆపరేషన్ కొనసాగుతోంది. దేశంలో అక్రమంగా ఉంటున్న వారిని గుర్తిస్తున్న అధికారులు వారిని ఆయా దేశాలకు తరలిస్తున్నారు. అందులో భాగంగా భారత్‌కు ఓ విమానం బయలుదేరింది. సీ17 విమానంలో వీరిని తరలిస్తున్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ఇప్పటివరకు 8వేల మంది వరకు అక్రమ వలసదారులను అరెస్ట్ చేసినట్లు సమాచారం.

## బోనాలతో కిక్కిరిసిన వేములవాడ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయం




**వేములవాడ :** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి అనుబంధ దేవాల యమైన బద్ది పోచమ్మ ఆలయం మంగళ వారం భక్తులతో కిటకిటలాడింది. ఆనవా యితీ ప్రకారం సోమవారం తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న వేలాది మంది భక్తులు మంగళవారం బద్ది పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సంద ర్భంగా వారు తెల్లవారుజామునే భక్తిశ్రద్ధలతో నైవేద్యం వండి బోనం తయారుచేసి ఊరేగిం పుగా ఆలయం వద్దకు చేరుకున్నారు. బద్ది పోచమ్మ అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో క్యూ లైన్లు కిక్కిరిసి పోయాయి. అమ్మవారి దర్శనానికి సుమారు రెండు గంటలకు పైగా సమయం పట్టింది. భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకొని ఆలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

## వేములవాడ నియోజకవర్గానికి 10 కోట్ల 36 లక్షల సిఆర్ఆర్(ఎస్సీపీ) నిధులు మంజూరు



**వేములవాడ :** వేములవాడ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధిలో భాగం గా పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క చొరవతో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కృషితో 10 కోట్ల 36 లక్షల సిఆర్ఆర్ (ఎస్సీపీ) నిధులు మంజూరు కావడం జరిగింది. గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.. కాగానిధులు మంజూరు చేయడం పట్ల పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వేములవాడ శాసనసభ సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

## వేములవాడ పట్టణంలో పంట పోలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు

**వేములవాడ :**వేములవాడ పట్టణంలో వరిపంట పొలాలను మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజు పరిశీలించారు. ఆన్లైన్లో పంట నమోదు చేశారు. వరిలో మొవ్వి పురుగు, అగ్గి తెగులు, జింక్ పోషక లోపం గుర్తించడం జరిగిందన్నారు. దీని నివారణకు కార్తప్ హైడ్రోక్లోరైడ్ 4G గుళికలు 8 kg ఎకరా, క్లోరాంత్రనిలిప్రోలీన్ 4G 4kg ఎకరా,



క్లోరాంత్రనిలిప్రోలీన్ 120 ml ఎకరా పిచికారీ చేయాలనీ,అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోలు 120 gm ఎకరా పాముపుడా తెగులు హేక్సకనాజోలు 200 ml ఎకరా జింక్ లోపం కోసం జింక్ సల్ఫేట్ 500 గ్రాములు / ఎకరా పిచికారీ చేయాలనీ, అలాగే వరి పొలంలో చవుడు ఉంటే మరియు ఎదుగుదల లోపిస్తే N -P-K 19-19-19 2 కేజీ / ఎకరా పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.

## బిహెచ్ఇఎల్ మాదిగ ఉద్యోగుల డప్పుల ర్యాలీ



**పటాన్ చేరు :** మూడు దశాబ్దాలుగా ఎస్సీ జాబితాలో ఉన్న 59 ఉపకులాలకు సమన్యాయం జరగాలని కోరుతూ మంద కృష్ణ మాదిగ లక్ష డబ్బులు వేల గొంతులో కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని బిహెచ్ఈఎల్ కు చెందిన మాదిగ ఉద్యోగ స్తులు పిలుపు నిచ్చారు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు పీహెచ్ఈఎల్ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి చెక్ పోస్ట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వరకు డప్పులతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం రాష్ట్ర ఎంఈఎఫ్ అధ్యక్షుడు దేవేందర్,తెలంగాణ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ బిహెచ్ఈఎల్ అధ్యక్షుడు సురేందర్ మాదిగ మాట్లాడారు ఈ సందర్భంగా ఈనెల 7న హైదరాబాద్లో తలపెట్టిన లక్ష డబ్బులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనకు రాష్ట్ర నలుమూల నుండి లక్షలాదిగా మాదిగ సామాజిక వర్గం సిద్ధమైందని తెలిపారు. తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు ఎస్సీ లో ఉన్న 59 కులాలకు సమన్యాయం జరగాలన్నది ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గత మూడు దశాబ్దాలుగా చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతును ప్రకటించారు ఈ కార్యక్రమంలో భేల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ , ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, హెచ్ఎంఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నరేందర్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ రవికుమార్, ఐఎన్టియుసి నాయకుడు గంగాధర్, కార్మిక నాయకులు వినోద్, కాంట్రాక్ట్ వర్కర్లు ప్రభు లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమం

**సంగారెడ్డి జిల్లా :** సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు నియోజకవర్గం పటాన్ చేరు మండల పరిధిలోని రామేశ్వరంబండలో మంగళవారం నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. గుడి నిర్మాణం కోసం తన తండ్రి కీర్తిశేషులు గూడెం సత్యరెడ్డి



జ్ఞాపకార్థం ఐదు గంటల సొంత స్థలం అందజేయడంతో పాటు, 20 లక్షల రూపాయల సొంత నిధులు అందజేసినట్లు ఎంఎల్ఏ జిఎంఆర్ తెలిపారు. భవిష్యత్తులోనూ దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందజేస్తానని తెలిపారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు.

## ప్రజా నాయకుడు కాసాని అయిలయ్య స్ఫూర్తితో భూమి పోరాటాలు ఉదృతం చేస్తాం

### మచ్చ వెంకటేశ్వర్లు సిపిఎం జిల్లా కార్యదర్శి






**చర్ల, ఫిబ్రవరి 4 :** బ్రతికినంత కాలం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన గొప్ప ప్రజానాయకుడు కాసాని అయిలయ్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు కొనియాడారు, మంగళవారం చర్ల మండల కేంద్రంలో బందెల చంటి అధ్యక్షతన జరిగిన సంస్మరణ సభ లో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి,రేపాకుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కాసాని అయిలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక భూమి,కూలి పోరాటాలునిర్వహించిన చరిత్ర కాసాని దన్నారు,పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప కమ్యూనిస్టు నాయకుడన్నారు,సుజాతనగర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా ప్రజలకు సేవ చేసి వారి మన్ననలు పొందాడన్నారు, కాసాని అయిలయ్య స్ఫూర్తితో విప్లవ కార్యాచరణలో సిపిఎం కార్యకర్తలు కదిలి వచ్చి ప్రజా సమస్యల పై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు బందెల చంటి,పొడుపుగంటి సమ్మక్క,పామర్ బాలాజీ సింగ్,తాటి నాగమణి,ఉడుగుల షారోణి, దొడ్డి హరినాగ వర్మ, శ్యామల చంద్రం,వరదల వరలక్ష్మి, శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు 5% రిజర్వేషన్ ని అమలు చేయాలి



**చర్ల, ఫిబ్రవరి 4 :** చర్ల మండల కేంద్రంలో స్థానిక ఎం.పీ.ఓ కి దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్, విద్యా, ఉద్యోగ, రాజకీయ , ఉపాధి, సంక్షేమ రంగాలలో అమలు చేయాలని దివ్యాంగు ల హక్కుల పోరాట సమితి రేగళ సుధాకర్ అధ్య క్షతన సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. అనంతరంరేగళ్ల సుధాకర్ మాట్లాడుతూ సంక్షేమ రంగాలలో దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వాలని, 100% దివ్యాంగుల రుణాలను చర్ల మండలానికి అత్యధిక కేటాయించాలని, దివ్యంగుల కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు సురేష్ రెడ్డి, సాగర్, సుబ్రహ్మణ్యం, కేశవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇది ప్రజా ఆమోద బడ్జెట్..... హర్షం వ్యక్తం చేసిన చర్ల మండల బీజేపి నాయకత్వం



**చర్ల, ఫిబ్రవరి 4 :** చర్ల మండల బీజేపీ కార్యాలయం లొ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ అన్ని రంగాల వారికీ ప్రయోజన కరంగా ఉండడంతో, సంతో షం వ్యతం చేచిన బీజేపీ కార్యకర్తలు. ఈ కార్యక్రమం లొ మండల అధ్యక్షులు నూప రమేష్ మాట్లాడుతూ ప్రధాన ఆర్థిక వ్యవస్థలన్నింటిలోకి భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతునది ప్రభుత్వ నిర్మాణాత్మక సంస్కరణలు ప్రపంచ దృష్టిని ఆకర్షించాయ్ "ఈ కాలంలో భారతదేశ సామర్థ్యం మరియు సామర్థ్యంపై విశ్వాసం పెరిగింది".రాబోయే ఐదు సంవత్సరాలను ' సబ్ కా వికాస్ ' (అందరికీ అభివృద్ధి) సాకారం చేసుకోవడానికి ఒక "ప్రత్యేక అవకాశం"గా అభివర్ణిస్తూ, "తెలుగులోని గొప్ప కవి మరియు నాటక రచయిత గురజాడ అప్పారావు 'ఒక దేశం అంటే దాని నేల మాత్రమే కాదు, ఒక దేశం అంటే మనుషులు' అని అన్నారు. దీనికి అనుగుణంగా, మనకు, వీక్షిత్ భారత్ పేదరికం లేని దేశం, 100% నాణ్యత, మంచి పాఠశాల విద్య, అధిక-నాణ్యత సరసమైన మరియు సమగ్ర ఆరోగ్య సంరక్షణ, అర్థవంతమైన ఉపాధితో 100% నైపుణ్యం కలిగిన శ్రమ, ఆర్థిక కార్యకలాపాలలో 70% మహిళలు మరియు రైతులు మన దేశాన్ని ప్రపంచానికి ఆహార బుట్టగా మారుస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాకౌన్సిలర్ నెంబర్ బాబా పాహిమ్, సీనియర్ నాయకులు రత్తయ్య , తరుణ్ రెడ్డి , ఇరప్ప సుబ్బారావు, కుప్ప మాధవరావు, మల్లాల ప్రశాంత్, వెంకటేశ్వర్లు, బంధ మధు, చింత సుధాకర్, సీమల మర్రి సాయి, దూడ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తున్న అధికారులు

### గ్రామాలలో దర్శనమిస్తున్న ప్లెక్సీలు




**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 04**
ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా గత రెండు రోజుల క్రితం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమల్లోకి వచ్చింది ఎలక్షన్ కోడ్ అమలైన మరుసటి రోజు నుంచి గ్రామాలలో ఎలాంటి ఫ్లెక్సీలు గాని వాల్ పోస్ట ర్లు గాని ఉండకూడదు ఉంటే మాత్రం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినట్లు అవుతుందని ఎలక్షన్ అధికారులు అన్నారు అయినప్పటికీ వెంకటా పూర్ మండలం నర్సాపూర్ గ్రామంలో ప్రధాన రహదారి పక్కనే పెద్దగా ఫ్లెక్సీ ఉంది ఆ ఫ్లెక్సీని అధికారులు చూసి చూడనట్లు ఉంటున్నారు అందువల్ల అక్కడి నుండి ఫ్లెక్సీని తొలగించలేదు ఎలక్షన్ కొడుకు. వుల్లంగించినట్లు అవుతుందని పలువురు అనుకుంటున్నారు సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం వలన ఫ్లెక్సీలు తొలగించ లేదని సమాచారం ఇప్పటికైనా ములుగు జిల్లాలో ఎలక్షన్ కోడ్ ఉల్లంఘిస్తూ ఫ్లెక్సీలు ఉంటే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు అంటున్నారూ

# గీతంలో త్యాగరాజ ఆరాధన వేడుకలు

**పటాన్ చెరు :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో మంగళవారం ప్రముఖ పురాణ స్వరకర్త త్యాగరాజ ఆరాధనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని కళలు, ప్రదర్శనా కళల విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సంగీతం, నృత్యం ద్వారా త్యాగరాజ వైభవం త్యాగరాజ కృతులు, అనుభూతి, శైలి, ఔన్నత్యాలను మరోసారి మననం చేసుకుని, ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ వేడుకలో గాయకులు డాక్టర్ నిర్మల్ హరీష్, మృదురవళి దర్భల త్యాగరాజ కీర్తనలతో సహా ఆకర్షణీయమైన ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. డాక్టర్ వై.లలిత సింధూరి, పీబీ వైష్ణవిలు కూచిపూడి, అంజు అరవింద్ భరతనాట్యం వంటి శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో త్యాగరాజుకు నివాళులర్పించారు. కాగా, చంద్రకాంత్ మృదంగంపై, మహావాది వాసు విశ్వనాథ్ శాస్త్రి వయోలిన్ తో వారికి సహకారం అందించారు. తొలుత, ఈ కార్యక్రమం గాంధీ కూడలి నుంచి ఉత్సాహభరితమైన పల్లకీ సేవ (ఊరేగింపు)తో ప్రారంభమై, నామ సంకీర్తన యొక్క స్ఫూర్తిని చాటిచెప్పింది. భక్తులు సంగీతం ద్వారా తమ భక్తిని వ్యక్తపరిచే సంప్రదాయం, వారి కళకు గుర్తింపుగా వివిధ రూపాలలో సహకారం, మద్దతు పొందుతారు. ఈ ఆచారం త్యాగరాజ వారసత్వంలో లోతుగా పాతుకుపోయిన ఆయన దివ్య నామ సంకీర్తనలు, ఉత్సవ సంప్రదాయాలతో గౌరవించబడ్డాయి. త్యాగరాజ వైభవం సంగీతం, నృత్యం, సంప్రదాయాన్ని అందంగా మిళితం చేసి, భారతదేశపు గొప్ప సంగీత సాధువులలో ఒకరికి గీతం ఆత్మీయ నివాళి అర్పించింది.





**సైబర్ బెదిరింపులకు నో చెప్పండి' వీధి నాటక ప్రదర్శన**

సైబర్ బెదింపులను ఎదుర్కోవడానికి, సైబర్ నేరాల గురించి సమాజానికి అవగాహన కల్పించడానికి ఒక సృజనాత్మక ప్రయత్నం, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని అప్లైడ్ సైకాలజీ విభాగం చేసింది. 'సే నో టు సైబర్ బుల్లియింగ్' పేరిట వీధి నాటకాన్ని జే-బ్లాక్ ముందు, ప్రధాన ద్వారం ఎదుటి రోడ్డు మీద ప్రదర్శించారు. ఆన్ లైన్ భద్రత గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న పలువురు విద్యార్థులను ఇది ఆకర్షించింది. సైబర్ నేరాన్ని గుర్తించడానికి, నిరోధించడానికి ఆచరణాత్మక దశలను ఈ నాటకం ప్రదర్శించి, అప్రమత్తత, బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తన ప్రాముఖ్యతను నొక్కి చెప్పింది. ఏదైనా సైబర్ బెదిరింపు సంఘటలు జరిగితే, వాటిని ప్రత్యేక హాట్ లైన్ 1930కు ఫిర్యాదు చేయడం, లేదా cybercrime.gov.in ని సందర్శించడం ద్వారా రక్షణ లేదా ఉపశమనం పొందవచ్చని ఆ నాటకం ద్వారా ఇచ్చిన సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసిన విద్యార్థి ప్రతినిధి అఫ్రీన్ మాట్లాడుతూ, 'డిజిటల్ యుగంలో తమను తాము రక్షించుకోవడానికి విద్యార్థులకు జ్ఞానం, సాధనాలతో సాధికారత కల్పించడమే మా లక్ష్యం. సురక్షితమైన ఆన్ లైన్ సంఘాన్ని సృష్టించడానికి ఈ వీధి నాటకం మా చొరవలలో ఒకటి' అని పేర్కొన్నారు. ఈ చొరవ విద్యార్థులు తమ చదువులో రాణించడమే కాకుండా, సమాచారం ఉన్న, చురుకైన పౌరులుగా మారేలా చేయడంతో పాటు, విద్యా నైపుణ్యాన్ని వాస్తవ ప్రపంచ సమస్యలతో అనుసంధానించడంలో గీతం నిబద్ధతను చాటి చెబుతోంది.

## లింగ అసమానతల చట్రంలో బాలికలు, మహిళా క్రీడాకారిణులు

**(05 ఫిబ్రవరి "జాతీయ బాలికలు, మహిళా క్రీడల దినం" సందర్భంగా)**

తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్న భద్రాచలం అమ్మాయి "గొంగడి త్రిష" భారత అండర్19 టి20 ప్రపంచ కప్ క్రికెట్ జట్టులో ఆల్‌రౌండర్‌గా ఇటీవల స్కాట్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆల్‌రౌండ్ ప్రతిభతో 59 బంతుల్లో 110 పరుగులు చేయడమే కాకుండా మూడు వికెట్లను కూడా పడగొట్టి భారత్‌కు తిరుగులేని విజయం తీసుకురావడంతో పాటు తర్వాత మ్యాచీల్లో కూడా తన సత్తా చాటి భరతమాత చేతికి కప్ అందించడంలో ప్రధాన భూమిక పోషించి సగర్వ పుత్రికగా జట్టులో సుస్థిర స్థానంతో పాటు భారతీయుల, ముఖ్యంగా తెలుగు ప్రజల మన్ననలు పొందగలగడం హర్షదాయకం. అదే విధంగా వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన "దీప్తి జివాంజీ" అనేక ఛీత్కారాలు, హేళనలు, ఒడుదుడుకులను అధిగమిస్తూ సెప్టెంబర్-2024లో నిర్వహించిన ప్యారిస్ పారాలింపిక్స్‌లో 400 మీ పరుగు పందెంలో పాల్గొని కాంస్య పతకం గెలిచి తన సత్తా చాటడం, ఇటీవల భారత ప్రభుత్వం చేత పద్మశ్రీ పురస్కారం పొందడం చూసాం. ఈ విధంగా క్రీడారంగంలో రాణించిన బాలికలు, మహిళల సంఖ్య వేళ్ల మీద లెక్కించే విధంగా ఉంటున్నది.

**లింగ అసమానతల వివక్ష - జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం:**

భరతమాత ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యల్లో సామాజిక, లింగ, ఆర్థిక, పెంపక అసమానత కూడా ఉండడం విచారకరం. ఆడ బిడ్డ పుట్టిన క్షణం నుంచి పెంపకం, విద్యాభ్యాసం, ఆదరణ, లైంగిక వేధింపుల సమస్యలు, అవకాశాల కల్పన, ప్రోత్సాహం, సామాజిక గుర్తింపుల్లో తల్లితండ్రులు, పౌర సమాజ అసమానతల వివక్షలో నలిగి వంటింటికి, పిల్లల్ని కనే యంత్రంగా మాత్రమే వినియోగించబడుతున్నది. భారత దేశవ్యాప్తంగా లింగ వివక్ష సర్వత్రా వ్యాపించింది. బాలికలను మహిళా లోకాన్ని క్రీడల వైపుకు ఆకర్షించడానికి ప్రతి ఏట 05 ఫిబ్రవరి రోజున "జాతీయ బాలికల, మహిళా క్రీడల దినం (నేషనల్ గర్ల్ అండ్ వూమెన్ స్పోర్ట్స్ డే)" నిర్వహించడం 1987 నుంచి ప్రారంభం అయ్యింది. క్రీడల పట్ల ఆసక్తి చూపుతున్న బాలికలు, మహిళలను ప్రోత్సహించడం, క్రీడా నైపుణ్యాలను సరైన శిక్షణల ద్వారా పెంపొందించడం, వారిలో దాగి ఉన్న అనంతమైన శక్తియుక్తులను బహిర్గత పరచడం లాంటి అంశాలను చర్చించడం, అవగాహన పర్చడం జరుగుతుంది. క్రీడలతో ఆత్మ గౌరవం, విశ్వాసం, స్థిరత్వం, క్రీడాస్ఫూర్తి, శారీరక - మానసిక పటుత్వం, సంపూర్ణ ఆరోగ్యం, సమాజ గుర్తింపు, ఉద్యోగాలు, అవార్డులు లాంటివి ఒనగూడుతాయి.

**భారత మహిళా క్రీడాకారిణిలు ఎదుర్కొంటున్న సమస్యలు:**

పాఠశాల దశలోనే బాలికలను క్రీడల పట్ల ఆకర్షించడం, వారు చూపుతున్న ఆసక్తిని బట్టి క్రీడల్లో కోచింగ్ ఇస్తూ, వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలకు మెరుగులు దిద్దుతూనే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహిస్తూ అంతర్జాతీయ క్రీడాకారిణిల స్థాయికి తీసుకురావడం మనందరి కర్తవ్యం అని తెలుసుకోవాలి. క్రీడాకారిణిలు ఆట స్థలంలో నేర్చుకున్న క్రీడాస్ఫూర్తి తమ జీవిత కాలంలో కూడా నిలదొక్కుకోవడానికి, విజేతలుగా నిలవడానికి దోహదపడతాయని గమనించాలి. క్రీడారంగంలో చేరిన బాలికలు, మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు, వివక్షపూరిత ప్రవర్తనకు గురికావడం, కుటుంబాల అభ్యంతరాలు, బాడీ షేమింగ్ దురాచారం, నిధుల కేటాయింపులో వివక్ష, కవరేజ్ చేయడంలో తేడాలు, స్పాన్సరర్స్ దొరక్క పోవడం, దాదాపు 65 శాతం వరకు లైంగిక వేధింపులు, బలవంతపు పెళ్లిళ్లు చేయడం, క్రీడాభివృద్ధి వసతుల లేమి లాంటి ప్రతిబంధకాల నడుమ స్త్రీ సమాజం క్రీడల్లో చూపాల్సింతగా ప్రతిభను ప్రదర్శించడం లేదు.


**భారత క్రీడా క్షేత్రంలో మెరిసిన మహిళా క్రీడాకారిణులు:**

భారత క్రీడా క్షేత్రంలో తమ సత్తాను చాటుతూ అంతర్జాతీయ మైదానాల్లో మెరిసి పతకాలతో మురిసిన మహిళామణులు ఎందరో ఉన్నారు. మేరీ కోమ్(బాక్సర్), కరణం మల్లేశ్వరీ(వెయిట్ లిఫ్టింగ్-రాజీవ్ గాంధీ ఖేల్ రత్నా), పి వి సింధూ (బ్యాడ్మింటన్), దూటీ చంద్?(అథ్లీట్), సానియా మిర్జా (టెన్నిస్), సైనా నెహవాల్(బ్యాడ్మింటన్), సాక్షి మల్లిక్(కుస్తీ), మీరాభాయి చాను(వెయిట్ లిఫ్టింగ్), మను బాకర్(షూటర్), పి టి ఉషా (రన్నర్), దీపా కర్మాకర్(జిమ్నాస్టిక్), మిథాలీరాజ్(క్రికెట్), హిమా దాస్(అథ్లెట్) లాంటి ఎందరో క్రీడాకారిణిలు తమ సత్తాను చాటి ప్రపంచ స్థాయి క్రీడల్లో పతకాలు పొందారు. ఆసక్తి, క్రీడా నైపుణ్యాలు మెండుగా ఉన్న ఎందరో మహిళలు, బాలికలు ప్రోత్సాహం కరువై ఇంటికి మాత్రమే పరిమితం అవుతున్నారు. నేటి ఆధునిక సమాజంలో తల్లితండ్రులు, పౌర సమాజం బాలికలను, మహిళలను క్రీడా క్షేత్రంలోకి దించుతూ, తగు సౌకర్యాలను కల్పిస్తూ, మరో పివి సింధు లేదా కరణం మల్లేశ్వరీల వారసులను తయారు చేయడానికి కృషి చేయాలని కోరుకుందాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న పోలీసులు

### - నలుగురి నిందితులపై కేసు నమోదు



**మొగుళ్ళపల్లి పిబ్రవరి 04**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వేములపల్లి గ్రామ సమీపం లోని వాగు నుండి గత కొంతకాలంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకుని, మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి వాటిని సీజ్ చేసినట్లు ఎస్ఐ బి అశోక్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హన్మకొండ జిల్లాలోని వరికోల్ గ్రామానికి చెందిన దొగ్గెల యశ్వంత్, కౌకొండ గ్రామానికి చెందిన మేకల కార్తీక్, వరికోల్ గ్రామానికి చెందిన దొగ్గెల వీరన్న, వరికోల్ గ్రామానికి చెందిన గడ్డం కిరణ్ అను నిందితులు గత కొంతకాలంగా ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా టిఎస్ 24 టి 8037 నంబర్ గల జాండీర్ కంపెనీకి చెందిన ట్రాక్టర్ ద్వారా అలాగే నెంబర్ లేని పవర్ ట్రాక్ ట్రాక్టర్ ద్వారా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని, నమ్మదగ్గ వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం ఉదయం 9 గంటలకు ట్రాక్టర్లను పట్టుకుని నలుగురి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అక్రమ ఇసుక రవాణా దందా చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మా ఇంట్లో రేవంత్‌రెడ్డి ఫొటో లేదు

### ఇంకా కేసీఆర్ ఫొటోనే ఉంది

### హైడ్రా తీరుపై మరోసారి మండిపడ్డ దానం నాగేందర్

**హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన హైడ్రాపై పలు సందర్భాల్లో నోరువిప్పారు. హైడ్రా వల్ల పేదల జీవితాలు ఆగం అవుతున్నాయని, పిల్లల పుస్తకాలు, సామగ్రి బయటపడేయడంతో బాధకలుగుతుందని అప్పట్లో ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తాజాగా మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. "నేను పోలీసులతో, హైడ్రా విషయంలో కాంప్రమైజ్ అయ్యే ప్రసక్తే లేదు. మా ఏరియాకు వస్తే ఊరుకునేది లేదని రంగనాథ్‌కు చెప్పిన. పేదల ఇండ్లను కూలుస్తాం అంటే ఊరుకోను. అవసరమైతే జైలుకు పోతా కానీ కాంప్రమైజ్ కాను. నా ఇంట్లో వైఎస్, కేసీఆర్ ఫొటోలు ఉన్నాయి. రేవంత్ రెడ్డి ఫొటో ఇంకా రాలేదు" అంటూ దానం నాగేందర్ వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సొంత పార్టీలో పెను సంచలనంగా మారాయి. అధికార పార్టీలో ఉండి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దానం వ్యవహరిస్తున్న తీరుపై పార్టీ నేతలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే చింతల్ బస్తీ కూల్చివేతలకు సంబంధించి దానం వ్యవహారతీరును పరిశీలిస్తామని టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ తెలిపారు. తాజాగా మరోసారి అధికారులను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో పాటు రేవంత్ రెడ్డి ఫోటో విషయంలో ఆయన తీరుపై కాంగ్రెస్ పెద్దల నుంచి రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి. కాగా.. ఆపరేషన్ రోప్‌లో భాగంగా ఇటీవలకాలంలో చింతల్‌బస్తీలో అక్రమ నిర్మాణాలను జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు గుర్తించి కూల్చివేతలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న ఎమ్మెల్యే.. అధికారులపై విరుచుకుపడ్డారు. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడి నుంచి ఇక్కడికి బతకడానికి వచ్చి.. ఇక్కడే ఉన్న మమ్మల్ని బతకనివ్వరా అంటూ ప్రశ్నించారు.

## ప్రభుత్వ ఫంక్షన్ హాల్ అక్రమ లీజు గురుంచి కలెక్టర్ కి వినతిపత్రం

**బీఎస్పీ(బిఎస్పి)జిల్లా ఇంచార్జి, పసులాది ముఖేష్, ములుగు జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మలి**

**ములుగు ప్రతినిధి ఫిబ్రవరి 04** చల్వాయి గ్రామం లక్నవరం క్రాస్ వద్ద ఉన్న ప్రభుత్వం గతంలో దళితులకు ఇచ్చిన భూమిని గత ప్రభుత్వం తీసుకొని అక్కడ ప్రభుత్వ వంట శాల నిర్మించారుఅది నిరుపయోగంగా ఉన్నందున గ్రామప ంచాయితి కార్యదర్శి గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీఓ ఆధ్వర్య ంలో గ్రామస్థుల సమక్షంలో ఫంక్షన్ హాల్ గ్రామపంచాయితి ఆధ్వర్యంలో ఉండే విధంగా తీర్మానం చేసినముకానీ వారి అధికార దుర్వినియోగం తో ఎవరికి తెలియకుండా ఒకరికి లీజుకు ఇచ్చినారని అట్టి లీజు విషయం తెలియపరుచాలని సంబంధిత అధికారులను ఆడిగినప్పటికి నెల రోజుల నుండి సమాధానం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ మరోసారి బహుజన్ సమాజ్ పార్టీ(బి ఎస్ పి)ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయమై మా దగ్గరికి వచ్చినారు కానీ ప్రాపర్ గా జరగలేదన్న విషయం నాకు తెలియదు ఇట్టి విషయంపై ఎంక్వయిరీ చేపిస్తామని చెప్పడం జరిగి ంది. అధికార దుర్వినియోగం చేసిన అధికారులపై చర్య తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ(బి ఎస్ పి)జిల్లా అధ్యక్షులు కాడపాక రాజశేఖర్ వర్మ జిల్లా ఇంచార్జి పసులాది ముఖేష్ కలెక్టర్ కోరడం జరిగింది



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దయాపరుడు



**విక్రమార్క చక్రవర్తి అనంతరం ఆయన కుమారుడు కీర్తికేతుడు రాజ్యానికి వచ్చాడు. తండ్రిలా కాకుండా దయాహీనుడై ప్రజలపై ఎన్నో పన్నులు విధించాడు. తన కొడుకైన విజయ భాస్కరుడు పేదలకు దానధర్మాలు చేయడం తట్టుకోలేక కొడుకుతోపాటు భార్యకు కూడా మరణశిక్ష విధించాడు కీర్తికేతుడు. అదృష్టవశాత్తూ మరణం నుంచి తప్పించుకున్న విజయభాస్కరుడు.. దొంగలు ఓ ఆడపిల్లను కాళికాదేవికి బలివ్వడానికి తీసుకురావడం చూశాడు. వెంటనే, ఆ విగ్రహాన్ని నరికేయడానికి కత్తి ఎత్తాడు. "మాతా! నువ్వు మూడులోకాలకూ పూజ్యురాలవు. అటువంటి నిన్ను నేను రక్షించడమేమిటి? నువ్వే మమ్మల్ని చల్లగా చూడాలి. ఇకనుంచి బలులు స్వీకరించనని మాటిచ్చావు. నాకంతే చాలు" అంటూ అమ్మవారికి నమస్కరించాడు విజయభాస్కరుడు. పక్కనే కట్టిపడేసి ఉన్న అమ్మాయిని తీసుకుని అక్కడినుంచి బయటికి వచ్చేశాడు. కొడుకు తీసుకువచ్చిన అమ్మాయితో అనునయంగా మాట్లాడి వివరాలు రాబట్టింది మహారాణి చారుమతీదేవి. ఆ అమ్మాయి పేరు కలభాషిణి. చంద్రగుప్త మహారాజు కూతురు. వాళ్లది చంద్రప్రస్థ నగరం అని తెలుసుకుని, ఆమెను తన తల్లిదండ్రులకు అప్పగించాలనే సంకల్పంతో.. తల్లీ కొడుకులిద్దరూ చంద్రప్రస్థానికి బయల్దేరారు. కొద్దిరోజుల ప్రయాణం తరువాత ఒకనాటి సాయంత్రం వేళకు నగరానికి కొద్దిదూరంలోని ఒక గ్రామానికి చేరుకున్నారు.**

ఒకప్పుడు విక్రమార్క మహారాజు దేశాటన చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు ఒక విప్రుని ఇంట్లో బసచేశాడు. ఆయన చేసిన ఉపచారాలకు సంతోషించి, ఈ అగ్రహారాన్ని రాసిచ్చాడు. క్రమంగా అగ్రహారం పెరిగి పెద్దదైంది. ఇక్కడివారంతా మహాపండితులు, ధనవంతులయ్యారు. ఒక్క గుణసాగరుని కుటుంబమే ఆర్థికంగా వెనుకబడింది. అతనికి ఏడుగురు అన్నలున్నారు. వారంతా కొద్దోగొప్పో చదువుకున్నారు. సంపాదన కోసం దేశాటన చేస్తున్నారు. ఇతనికి మాత్రం చదువు అబ్బలేదు.. ఇంతవరకూ విషయాలన్నీ చెప్పిన తరువాత.. "అన్నా! నన్నూ మీతోపాటు రానివ్వండి. ఏదో పని చేసుకుని బతుకుతాను" అని కోరాడు గుణసాగరుడు.

ఆ మాటలు విని విజయభాస్కరునికి చాలా జాలివేసింది. కానీ, తనకే ఏ దిక్కూ లేనప్పుడు మరొకరిని ఎలా పోషించగలడు?! అందుకనే మిన్నకుండిపోయాడు. భోజనాదికాలు పూర్తయిన చాలాసేపటికి ఆ ఇంటి యజమాని దేవభట్టు వచ్చాడు. ఆయన్ని చూస్తూనే..

"ఇంత ఆలస్యం చేశారేం?!" అని అడిగింది భార్య.

అందుకు దేవభట్టు.. "ఈవేళ ఒక విశేషం చూశాను. నేను రాజవీధిలో ఒక అంగడిలో కూర్చుని ఉండగా భటులు కొందరు ఒక బంగారు విగ్రహాన్ని బండిపై పెట్టి చాటింపు వేసుకుంటూ తీసుకువెళ్లారు. ఆ వింత పూర్తిగా చూసి వచ్చేసరికి ఆలస్యం అయింది" అని ఆగాడు దేవభట్టు. "బంగారు విగ్రహాన్ని ఊరేగిస్తూ చాటింపు వేశారా.. ఏమని?!" ఆసక్తికొద్దీ అడిగింది ఇల్లాలు. అందుకు దేవశర్మ.. "ఆ సంగతి చెప్పాలంటే నీకు మొదటినుంచి కథంతా వివరంగా చెప్పాలి" అంటూ చెప్పడం మొదలు పెట్టాడు. అక్కడికి కొద్దిదూరంలో రత్నకూటమనే నగరం ఉంది. దానిని చంద్రావలోకుడనే రాజు పాలిస్తున్నాడు. ఆయనకు అనేకమంది భార్యలున్నారు. కానీ, వాళ్లలో ఏ ఒక్కరూ ఆయన మనసును గెలుచుకోలేదు. దాంతో చింతాక్రాంతుడై ఉన్న రాజు ఒకరోజు వేటకు వెళ్లారు. అడవి పందిని వేటాడుతూ దారితప్పి తన సైన్యం నుంచి దూరంగా విడిపోయాడు. ఆ కారడవిలో ఒక సుందర తటాకం ఒడ్డున వనకన్యలాంటి ఒక సుందరీమణిని చూశాడు. ఆమె దేవలోక అప్సరస అయిన మేనక కూతురు. పేరు ఇందీవరప్రభ. ఆమెను చూడగానే చంద్రావలోకుడు ప్రేమలో పడ్డాడు. కానీ, ఆమె అభ్యంతరం చెప్పింది. తన పెంపుడు తండ్రి అయిన దేవవ్రతుని అనుమతి లేనిదే పెళ్లాడలేనని చెప్పింది. అప్పుడు చంద్రావలోకుడు ఆ సిద్ధుణ్ని వెతుక్కుంటూ వెళ్లాడు. రాజులోని వినయగుణాన్ని చూసి, సిద్ధుడు మెచ్చుకున్నాడు. "రాజా! క్షత్రియులకు ఆయుధం పట్టడం ధర్మమే! కానీ వాటితో మూగజీవాలను హింసించకూడదు. ఇకనుంచి వేటాడటాన్ని విడిచిపెట్టు" అన్నాడు సిద్ధుడు. రాజు అందుకు అంగీకరించాడు. సిద్ధుడు ఏం కావాలో కోరుకోమనగా, ఇందీవర ప్రభను కోరుకున్నాడు రాజు. అలా వాళ్లిద్దరికీ పాణిగ్రహణం జరిగింది. కొత్తభార్యతో కలిసి రాజధానికి తిరిగివస్తూ చంద్రావలోకుడు అడవిమార్గంలోని ఓ మర్రిచెట్టుకింద తన తొలిరేయిని గడిపాడు. ఆ మర్రిచెట్టు జ్వాలాముఖుడనే బ్రహ్మరాక్షసుడిది. రాత్రంతా ఎక్కడెక్కడో సంచరించి, తెల్లవారబోతున్నదనగా తన నివాసానికి చేరుకున్న జ్వాలాముఖుడు.. ఆ జంటను చూసి ఆగ్రహోదగ్రుడయ్యాడు. "ఎవడురా నువ్వు? నా చెట్టుకిందికి రావడానికి దేవతలు సైతం భయపడతారు. అటువంటి చోటికి నువ్వు రావడమే కాకుండా, స్త్రీతో రమించి నా ప్రదేశాన్ని అపవిత్రం చేశావు. ఇప్పుడే నిన్ను కబళిస్తాను" అని హుంకరిస్తూ ముందుకు రాబోయాడు. చంద్రావలోకుడు గజగజ వణుకుతూ.. "మహాత్మా! నీ ఇంటికి అతిథులుగా వచ్చినవారిని నువ్వే భక్షించడం ధర్మం కాదు. నేను నీ శరణుజొచ్చుతున్నాను. నన్ను రక్షించు" అని వేడుకున్నాడు. దాంతో బ్రహ్మరాక్షసుడి మనసు కరిగింది. "సరే.. నిన్ను విడిచిపెట్టేస్తాను. కానీ, ఒక పక్షం రోజులలోపు నాకో పదహారేళ్ల బ్రాహ్మణ కుమారుణ్ని బలిగా సమర్పించాలి. అతడి కాళ్లను తల్లి, చేతులను తండ్రి పట్టుకుని ఉండగా నువ్వు నీ కత్తితో తల నరికి నాకు రక్తతర్పణం చేయాలి. చెప్పిన గడువు లోపల ఈ షరతు పూర్తి చేయలేకపోయావో ఎక్కడ దాక్కున్నా నిన్ను పట్టి నీ రక్తం పీల్చి తీరుతాను" అని హెచ్చరించాడు. చంద్రావలోకుడు బతుకుజీవుడా అనుకుంటూ రాజధానికి తిరిగి వచ్చాడు. జరిగింది మంత్రులకు చెప్పాడు. "నా ప్రాణాలకోసం వేరొకరిని బలిపెట్టడమా?! అయినా కన్నకొడుకుని చంపుతుంటే దగ్గరుండి సహకరించే కఠినాత్ములు ఎక్కడైనా ఉంటారా?!" అన్నాడు చంద్రావలోకుడు విచారంగా. అందుకు మంత్రులు బాగా ఆలోచించి అతనికో ఉపాయం చెప్పారు. దానిప్రకారం చంద్రావలోకుని ఎత్తుకు సరిపడే బంగారు విగ్రహాన్ని పోతపోయించారు. దాని చేతిలో ఒక దానపత్రాన్ని ఉంచారు. 'బ్రహ్మరాక్షసునికి ఎవరైతే తమ కుమారుణ్ని బలివ్వడానికి సహకరిస్తారో, వారికి ఆ బంగారు విగ్రహం కానుకగా ఇవ్వబడుతుంది' అని అందులో రాసి ఉంచారు. అని కథంతా చెప్పిన తరువాత.. "ఈవేళ ఆ విగ్రహం మన ఊరు వచ్చింది. దాన్ని చూస్తే నాకో మంచి ఊహ తోచింది. మనింట్లో పనికిమాలిన వాడొకడున్నాడు కదా! వాణ్ని బలిచ్చి, బంగారు విగ్రహం పొందితే మన దరిద్రం అంతా వదిలిపోతుంది" అన్నాడు దేవభట్టు.

"ఎవరా పనికిమాలినవాడు?!" అని అడిగిందామె.

"ఇంకెవరూ.. గుణసాగరుడే!" అన్నాడు దేవభట్టు.

ఆ మాట వింటూనే అరుగుమీద విజయభాస్కరునితోపాటు కూర్చుని అంతసేపూ తల్లిదండ్రుల మాటలు వింటున్న గుణసాగరుని గుండెలు అదిరిపోయాయి.

అక్కడ ఒక నిరుపేద బ్రాహ్మణుని ఇంట్లో ఆ రాత్రికి వాళ్లు ముగ్గురూ బస చేశారు. భోజనాలయ్యాక మాటలమధ్యలో ఆ బ్రాహ్మణ దంపతుల దీనగాథ విని, విజయభాస్కరుడు నిలువునా కరిగిపోయాడు. కానీ, వాళ్లకు ఎలా సాయం చేయాలో తోచలేదు.

మరునాడు వీధి అరుగుమీద కూర్చుని ఉండగా విజయభాస్కరునికి ఒక దండోరా వినిపించింది.

"అందరూ వినండహో.. పదిరోజుల కిందట కోటలో దొంగలు పడ్డారు. సొమ్ముతోపాటు యువరాణి వారిని కూడా ఎత్తుకుపోయారు. యువరాణిని తెచ్చి అప్పగించిన వారికి అర్ధరాజ్యంతోపాటుగా, ఆమెనిచ్చి పెళ్లి చేస్తామని రాజుగారు ప్రకటించారహో!"..

అది విన్న విజయభాస్కరుడు ఓ నిర్ణయానికి వచ్చి.. "చాటింపు విన్నారు కదా! ఆ అమ్మాయే యువరాణి కలభాషిణి. ఆమెను తీసుకువెళ్లి రాజుగారికి అప్పగించమని మీ అబ్బాయితో చెప్పండి. మీకు అర్ధరాజ్యం దక్కుతుంది. మీ దారిద్ర్యం తొలగిపోతుంది" అన్నాడు విజయభాస్కరుడు.. ఆ ఇంటి యజమానితో. అతడి మంచిమనసుకు తన కృతజ్ఞత ఎలా చెప్పాలో తెలియక రెండు చేతులూ జోడించాడు బ్రాహ్మణుడు. తన కుమారుడైన నిగమశర్మను పిలిచి, సంగతి సందర్భాలు వివరించి చెప్పాడు. విజయభాస్కరుడు ఇచ్చిన కత్తిని చేతబట్టుకుని, యువరాణిని తీసుకుని కోటకు వెళ్లాడు నిగమశర్మ.

మహారాజుకు యువరాణిని అప్పగించాడు. ఆయన ఆనందం పట్టలేక నిగమశర్మను కౌగిలించుకుని..

"అయ్యా! మీరెవరు? మా అమ్మాయిని మీరెక్కడ చూశారు?! దొంగలేమయ్యారు?! వాళ్లు దోచుకున్న సొమ్ములు దొరికాయా?" అని ప్రశ్నించాడు. "మహారాజా! మాది ఈ పట్టణమే! ఇటీవల నేను ఉత్తరదేశ యాత్రలు చేసి, అడవి మార్గం నుంచి తిరిగి వస్తున్నాను. ఓ పదిమంది దొంగలు ఈ అమ్మాయిని ఎత్తుకుని వెళుతుంటే నా కత్తితో ఎదిరించాను. దెబ్బకు వాళ్లు పారిపోయారు" అని సమాధానం ఇచ్చాడు నిగమశర్మ.

"బ్రాహ్మణుల్లా ఉన్నారు. మీకు సాము చేయడం తెలుసా? కదురు తిప్పగలరా?!" అడిగాడు మహారాజు.

"జంధ్యాలు వడుకుతాను కనుక, కదురు తిప్పగలను. సాము గరిడీలు తెలియవు" అని అమాయకంగా చెప్పాడు నిగమశర్మ.

అతడివంక జాలిగా చూసి.. "జంధ్యాలు వడికే కదురు కాదు స్వామీ! కత్తితో కదురు తిప్పగలరా!? ఏదీ ఆ కత్తి ఓసారిలా ఇవ్వండి" అని అడిగి తీసుకున్నాడు చంద్రగుప్తుడు.

దానిపై 'విక్రమార్క చక్రవర్తి' అన్న పేరు చూసిన తరువాత, ఏదో మోసం జరుగుతున్నదనే అనుమానం అతనిలో బలపడింది. ఆలోచనలో పడ్డాడు.

ఇంతలో నిగమశర్మ కొద్దిగా హడావుడి చేస్తూ.. "మీ కుమార్తెను తెచ్చి ఇచ్చినవారికి అర్ధరాజ్యం, ఆమెనిచ్చి వివాహం జరిపిస్తామన్నారు. తొందరగా పెళ్లి ముహూర్తం పెట్టించండి" అన్నాడు దర్పంగా.

మహారాజు అతడి తీరుకు చిరాకుపడ్డాడు.

"ప్రస్తుతానికి ఈ వెయ్యి వరహాలూ పట్టుకుపో! పెళ్లి సంగతి తరువాత చూద్దాం" అని అతణ్ని పంపించి వేశాడు. కుమార్తె వద్దకు వెళ్లి..

"నిన్ను కాపాడిన వాళ్లెవరమ్మా? ఇప్పుడు వచ్చిన అబ్బాయేనా?!" అని ఆరా తీశాడు. "కాదు నాన్నగారూ!" అంటూ ఆమె జరిగినదంతా పూసగుచ్చినట్లు వివరించింది. వెంటనే సైన్యాన్ని వెంటబెట్టుకుని నిగమశర్మ ఇంటికి వెళ్లాడు చంద్రగుప్తుడు. అక్కడ విజయభాస్కరుణ్ని చూస్తూనే.. 'నా కూతురు చెప్పిన వీరుడు ఇతడే అయి ఉంటాడు' అని ఊహించగలిగాడు. కానీ, నిగమశర్మ కుటుంబానికి సాయం చేయాలని తీర్మానించుకున్నందువల్ల, విజయ భాస్కరుడు తన ఉనికిని దాచిపెట్టాడు. తానో బాటసారిని మాత్రమేనని చెప్పాడు. చేసేది లేక చంద్రగుప్తుడు తిరిగి వెళ్లిపోయాడు. విజయభాస్కరుడు వెంటనే తల్లిని తీసుకుని అక్కడినుంచి నిష్క్రమించాడు. కొన్నిరోజుల ప్రయాణం తరువాత చిత్రకూటమనే అగ్రహారానికి చేరుకున్నాడు. అక్కడ ధనవంతుల ఇళ్లన్నీ విడిచిపెట్టి ఒకానొక పేదగృహాన్ని ఎంపిక చేసుకున్నాడు. గుమ్మం ముందు నిలబడి ఇంట్లో వారిని పిలిచాడు.

యజమానురాలు బయటికి వచ్చింది.

"అమ్మా! మేము పరదేశీయులం. ఈమె మా తల్లి. చాలాదూరం నడిచి రావడం వల్ల అలిసిపోయింది. ఈ పూటకు మీ ఇంట్లో ఆతిథ్యం ఇవ్వగలరా?" అని అడిగాడు విజయభాస్కరుడు.

అందుకామె.. "ఎంతమాట.. రండినాయనా!" అని ఆహ్వానించింది.

చారుమతి లోపలికి వెళ్లింది. విజయభాస్కరుడు స్నానానికి బయల్దేరుతుండగా.. ఆ ఇల్లాలు తన ఆఖరు కొడుకైన గుణసాగరుడిని తోడు పంపించింది. స్నానం చేస్తున్నంతసేపూ గుణసాగరుడు చెప్పిన మాటల్లో విజయ భాస్కరునికి కొన్ని సంగతులు తెలిశాయి.

## శెంబు లింగాన్ని శెంబు ఏదిరా అని అడిగితే దాచిపెట్టిన బంగారాన్ని దొంగోళ్లకు సూపెట్టిండు



ఎన్కట ఒక ఊర్లె శెంబులింగం అనే ఎడ్డోడు ఉంటుండె. ఆనికేం దెల్వది. అంత పిసపిస.. నసనస. ఊర్లె అందరికి ఆడు టైంపాస్. ఈళ్ల ఊరు అడివికి పక్కన్నే ఉంటుండె.


ఎప్పటికి దొంగల భయం ఉంటుండె. అట్లనే ఒకపారి బందిపోటోల్లు ఊరు మీద వడుతండ్లని మత్లావు దెలిశింది. ఊరోల్లంత ఆల్లతాన ఉన్న బంగారం, నగలు, నాణాలు అన్ని ముల్లెలు గట్టి సావిడి కాడున్న గడ్డివాము కింద పొక్క దవ్వి అండ్ల దాశివెట్టిండ్లు. ఓనాడు రాత్రి అనుకున్నట్టె దొంగల గుంపచ్చి ఊరుమీద వడ్డది. ఇల్లిల్లు దేవులాడిండ్లు. ఏద్దొరికితె అది ముల్లె గట్టుకున్నరు.

ఎవ్వల దగ్గర ఎండి బంగారం గనవడకుంటె.. ముచ్చట ముందే దెలిశిందేమోనని ఒక్కొక్కన్ని గొట్టుకుంట అడుగవట్టిండ్లు.

శెంబులింగం దగ్గరికి రాంగనే ఆడెట్లనో అనిపిచ్చిండు. ఆని పిసపిస సూపులు, బట్టలు జూశి జరంత గమ్మతి జేద్దామని.. "నీ పేరేంది?" అంట అడిగిండొకడు. ఎంటనే.. "శెంబులింగం" అంట గట్టిగ జెప్పిండు.. ఇనంగనే అందరు పుసుక్కున నవ్విండ్లు. ఇంకింత మజాక్ జేద్దామని ఇంకోడు.. "శెంబులింగం.. గిలాసలింగం ఏందిరా?! నువ్వు శెంబులింగమైతే మరి నీ శెంబు ఏదిరా?" అంట అడిగిండు.

పేరువెట్టి 'శెంబు.. గింబు' అనంగనే మనోనికి మస్తు రేషమచ్చింది. ఎంటనే.. "నా శెంబా..! అందరు ఆల్ల బంగారం ఏడ దాశిపెట్టిండ్లో నేను గూడ నా శెంబును ఆన్నే దాశివెట్టిన" అంట జెప్పిండు. అసలు ముచ్చట ఎరుకయ్యేటాలకు, దొంగలు గడ్డివామి కింద దాశివెట్టిన ముల్లేమూటా అంత సదుర్కవోయిండ్లు. ఊరోల్లంత నెత్తినోరు గొట్టుకుంట.. "ఓరి పిస్సోడా! నువ్వు జెయ్యవట్టే మా ముల్లెలన్ని వోయినయ్" అంట తిట్టవట్టిండ్లు. మనోడు తక్వ తిన్నడా.. "మీ ముల్లెలే వోయినట్టు ఏడుత్తాండ్లు.. నా శెంబు గూడ వోయింది" అంట లబోదిబోమన్నడు.

## బాబోయ్.. బొంబాయి టైలర్!



మా పాతింటి నుంచి ఊరి పెద్ద చెరువుకు వెళ్లే దారిలో వరమ్మ ఇల్లు ఉండేది. వరమ్మ నడివయసు దాటిన ఇల్లాలు. ఎవరి కులం ఏమిటో తెలుసుకోవాలన్న ఆసక్తీ, తెలుసుకునేనైపుణ్యమూ మాకు అప్పటికీ, ఇప్పటికీ లేవు.

అప్పట్లో ఎవరినైనా కులం పేరుతోనే గుర్తించేవారు, పిలిచేవారు. అదికూడా వాళ్ల వృత్తిని బట్టే ఉండేదనుకుంటా. ఉదాహరణకు అవుసలోళ్లు, శాలోళ్లు, చాకలోళ్లు, కుమ్మరోళ్లు, కమ్మరోళ్లు, వడ్లోళ్లు, కోమట్లు, బామండ్లు.. ఇలా బాహాటంగానే మాట్లాడుకునేవారు. మా ఇంటికి కూడా.. 'గా కర్ణాల ఇంటికి బొయ్యి కల్యమాకు అడుక్కరాపో!' అనో.. 'సల్ల పొయ్యిమను పో!' అనో తమ పిల్లల్ని పంపేవారు. ఆ విధంగానే వరమ్మను ఎప్పుడూ మేర వరమ్మ అనేవాళ్లందరూ. వరమ్మ వాళ్లింట్లో ఓ పాత కుట్టుమిషిన్ ఉండేది. దాని ముందు ఓ చెక్క స్టూల్ మీద కూర్చుని బట్టలు కుడుతూ ఉండేది. పాత తెలుపు - నలుపు సినిమాల్లో తల్లులందరూ అలా కుట్టుమిషిన్లు తొక్కి.. బట్టలు కుట్టి.. తమ కొడుకుల్ని డాక్టర్ లేదా ఐఏఎస్ చదివించడమూ, కూతుళ్ల పెళ్లి చేయడమూ చూశాను. కొన్నిసార్లయితే చెట్టంత కొడుకు వచ్చి.. 'అమ్మా! నేను బియ్యే ప్యాసయ్యానమ్మా!' అని తల్లి నోట్లో స్వీట్ పెట్టబోతుంటే ఆ తల్లి వద్దని గుక్కెడు రక్తం కక్కుకుని చనిపోవడం.. 'ఎంత పని చేశావమ్మా!' అంటూ ఆ కొడుకు నోట్లో పిడికిలి కుక్కుకుని ఏడవడం కూడా చూశాను. ఆ చివరి విషయం నాకు నచ్చకపోయినా.. కుట్టుమిషిన్ అంటే నాకు చాలా క్రేజ్, గౌరవం ఉండేవి. అంత గొప్పదైన ఆ మిషిన్ ఎప్పుడైనా ఓసారి తొక్కాలని అనుకునేదాన్ని. కానీ, ఆ అవకాశం దొరికేది కాదు. మా నానమ్మ ఏ టైలర్‌నీ మెచ్చేది కాదు. ఎవరు కుట్టినా ఆ బ్లౌజ్‌కి రిపేర్ ఉండాల్సిందే! కొన్నిసార్లు తనే మళ్లీ రిపేర్ చేసుకునేది. లేకపోతే వరమ్మకు ఇచ్చేది. అలా ఇచ్చినవి తీసుకురమ్మని మమ్మల్ని పంపేది.

అదేమిటో గానీ మేము ఎప్పుడు వరమ్మ ఇంటికి వెళ్లినా.. ఆ మిషిన్ రిపేర్‌లోనే ఉండేది. బెల్ట్ తెగిపోవడమో, బాబిన్‌లో దారం చిక్కుపడటమో లేదా మిషన్ హార్డ్‌గా తిరుగుతున్నదని నూనె వేసి ఉంచడమో.. జరిగేది.

"బిడ్డా! మీరెందుకు ఒచ్చిన్రు? నేను తీస్కొచ్చి ఇస్త తియ్యి" అనేది వరమ్మ.. ఒక కంటి అద్దంలోంచి చూస్తూ. ఆ రోజుల్లో దారిద్ర్యం ఏ స్థాయిలో ఉండేదో వరమ్మను చూస్తే తెలిసేది. ఆమె కళ్లద్దాల్లో ఒక అద్దమే బాగుండేది. ఇంకో అద్దం పగిలి గీతలు పడి ఉండేది. ఫ్రేమ్ కూడా ఒక పక్క మొత్తం విరిగిపోవడంతో, దానికి ఒక సన్నని పొడవాటి బట్టపేలిక కట్టి చెవి చుట్టూ చుట్టుకుని ఉండేది. "అయ్యో! గంత పాడయింది. ఇంకోటి కొనుక్కోక పోయినవా?!" అని మేము అడిగితే.. "పైసల్ గావొద్దామ్మా?!" అనేది. మేము నిస్సహాయులం అయ్యేవాళ్లం. వాళ్లది చాలా చిన్న ఇల్లు. గోడలకు దేవుళ్ల పటాలూ, క్యాలెండర్లూ, దూలాలకు ఫొటోఫ్రేములూ వేళ్లాడుతూ ఉండేవి. అందులో ఒక ఫొటో మమ్మల్ని చాలా భయపెట్టేది. అది వాళ్ల పెద్ద కూతురిది. పక్కూరి సంబంధమే అని పెళ్లి చేస్తే.. వాళ్లు చిత్రహింసలు పెట్టేవాళ్లట. చివరికి ఆమె ఉరేసుకుని చనిపోయిందట. విషాదం ఏమిటంటే.. అప్పటివరకూ ఆమె ఒక్క ఫొటో కూడా దిగలేదట. శవ పంచనామా సమయంలో వచ్చిన ఫొటోగ్రాఫర్‌ను బతిమిలాడి.. కొన్ని డబ్బులిచ్చి ఆమెది ఒక ఫొటో తీయించి ఫ్రేమ్ కట్టించి పెట్టుకున్నారట. మెడలో ఉరితాడుతో, బయటికి పొడుచుకు వచ్చిన నాలుకతో.. భయంకరంగా ఉండేది.

ఆమె రెండో కూతురు కూడా చాలామంచిది. కానీ పెళ్లయినా వీళ్లింట్లోనే ఉండేది. కుట్టు మిషిన్ మహత్యమో ఏమో గానీ.. తరువాతి ఇద్దరు మగపిల్లల్నీ, ఇద్దరు ఆడపిల్లల్నీ బాగానే చదివించింది వరమ్మ. ఆడ పిల్లలిద్దరూ గవర్నమెంట్ టీచర్లయ్యారు. మగవాళ్లలో పెద్దాయన బొంబాయి వెళ్లి టైలర్ అయ్యాడు. అప్పట్లో బాంబే టైలర్స్ అంటే చాలా క్రేజ్ ఉండేది. ఓసారి మా నాన్న మా పుట్టిన రోజుల గౌన్ల కోసం అప్పుడే కొత్తగా వస్తున్న మంచి ప్రింటెడ్ సింథటిక్ బట్ట తెచ్చాడు. ఆ టైంలో ఈ బాంబే టైలర్ ఎందుకో వచ్చాడు. "నేను బ్రహ్మాండంగా కుడతా!" అని మా అమ్మను కన్విన్స్ చేసి తీసుకెళ్లాడు. మాకు ప్రతిరోజూ ఆ ఫ్రాకులు వేసుకున్నట్టు కలలే! పొద్దున లేవగానే వాళ్లింటికి పరిగెత్తడం.. "ఇవాళ శనివారం, నిన్న అమాశ.. కొత్తబట్టలు కుట్టొద్దు" అంటూ కారణాలు చెప్పి, అతడు పని మొదలుపెట్టకపోవడం.. చూసి నిరాశపడటం జరిగేది. చివరికి అక్క పుట్టినరోజు రేపనగా మొత్తానికి రెండు గౌన్లు కుట్టి తెచ్చాడు. అవి చూసి మేము నీరుగారి పోయాం. అక్క బాగా సన్నం, పొడవు. తనకేమో గౌను పొట్టిగా కుట్టి నడుమూ, చేతులూ కూడా కరెక్టుగా సరిపడేంతగా ఇంక ఏమాత్రం పెంచడానికి వీల్లేనట్టు కుట్టాడు. నేను కొంచెం బొద్దు. నాకు సరిపడేలాగానే కుట్టి.. చేతులు మాత్రం ఒకటి పొడవూ, ఒకటి పొట్టీ.. ఇలా కుట్టాడు. ఒకరిది ఒకరం ఎక్స్‌చేంజ్ చేసుకోలేని పరిస్థితి. మేము గునుస్తుంటే అమ్మ.. "పోనీలే! నేను సరిజేస్త తియ్యండి" అని మమ్మల్ని ఓదార్చింది. అమ్మ జాకెట్లు అమ్మే చేతితో కుట్టుకునేది.

"ఇంతకూ బొంబాయిల నువ్ ఏం జేస్తవయ్యా?!" అని నాన్న అడిగితే.. "అక్కడ బట్టలు అందిస్త! మడుతబెడ్త. అయిన భీ రోజు జూస్త గద! మంచిగనే కుడ్త గనీ, గీడ మా అమ్మ మిషిని మంచిగలేదు" అన్నాడట. అట్లా అయ్యింది మా బొంబాయి టైలర్ పని.

# ఆండ్రీ రస్సెల్: 17 గంటల్లో రెండు దేశాల్లో రెండు టీ20లు ఆడేశాడు !



వెస్టిండీస్ స్టార్ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ రికార్డుల మోత మోగిస్తున్నాడు. టీ20 క్రికెట్ లో అత్యంత వేగంగా 9000 పరుగులు అందుకున్నాడు. టీ20 క్రికెట్ లో ఆండ్రీ రస్సెల్ ఇప్పటివరకు 536 మ్యాచ్‌లు ఆడి 26.79 సగటు, 169.15 స్ట్రయిక్‌రేట్‌తో 9004 పరుగులు చేశాడు. తన ఈ పరుగుల ఇన్నింగ్స్ లో 2 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు బాదాడు. ఇదే సమయంలో మరో రికార్డు కూడా సాధించాడు.అత్యంత వేగంగా 9000 పరుగుల మార్కును అందుకున్న వెస్టిండీస్ స్టార్ ఆండ్రీ రస్సెల్ మరో అరుదైన రికార్డును కూడా సాధించాడు. అతను కేవలం 24 గంటలు కాకముందే రెండు దేశాల్లో.. రెండు వేర్వేరు లీగ్ లలో ఆడాడు. ఫిబ్రవరి 2 న జరిగిన 20 ఎడిషన్‌లో అతను అబుదాబి నైట్ రైడర్స్ తరపున ఆడాడు. అందులో అతను గోల్డెన్ డక్‌గా నిలిచాడు. ఆ తర్వాత అక్కడి నుంచి అతను కేవలం 15 గంటల తర్వాత బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్ లో రంగ్‌పూర్ రైడర్స్ ప్రాతినిధ్యం వహించడానికి ఢాకా వెళ్లాడు.వెస్టిండీస్ స్టార్ ఆండ్రీ రస్సెల్ క్రికెట్ మైదానంలో ముఖ్యంగా ఐపీఎల్‌లో తన ఆల్ రౌండ్ సామర్థ్యాలకు ప్రసిద్ధి చెందాడు. కానీ 37 ఏళ్ల అతను 24 గంటల్లో వేర్వేరు దేశాలలో రెండు మ్యాచ్‌లు ఆడటం ద్వారా అద్భుతమైన క్రికెట్ ఆటతీరును ప్రదర్శించాడు. రస్సెల్ దుబాయ్‌లో తన క్రికెట్ మారథాన్‌ను ఆదివారం రాత్రి 7.30 గంటలకు ప్రారంభించాడు. దుబాయ్ క్యాపిటల్స్‌తో జరిగిన ఇంటర్నేషనల్ లీగ్ 20 మ్యాచ్ తర్వాత అతను ఢాకాలో బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో కూడా ఆడాడు. రంగ్‌పూర్ రైడర్స్‌తో జరిగిన ఎలిమినేటర్‌లో ఖుల్నా టైగర్స్ తరపున రస్సెల్ మైదానంలోకి దిగాడు. అయితే, రెస్ట్ లేకుండా ప్రయాణం చేయడం అతని ఆటతీరుపై ప్రభావం చూపింది. రెండు మ్యాచ్ లలోనూ రస్సెల్ పెద్దగా పరుగులు చేయలేకపోయాడు.ధనాధన్ ఇన్నింగ్స్ లు ఆడే ఆండ్రీ రస్సెల్ తనదైన ఆటతో అద్భుతాలు చాలానే చేశాడు. ఇప్పటికే అనేక రికార్డులు సాధించాడు. అలాంటి సూపర్ ఇన్నింగ్స్ లను అభిమానులు, ఆ ఫ్రాంఛైలు ఆశించాయి. కానీ, అది జరగలేదు. రస్సెల్ ఆ రెండు మ్యాచ్‌లలోనూ మైదానంలో తన వీరోచిత ప్రదర్శనను చూపించలేకపోయాడు. మ్యాచ్‌లో రస్సెల్ మొదటి బంతికే అవుట్ అయ్యాడు. డేవిడ్ వార్నర్ అజేయంగా 93 పరుగులు చేయడం ఇన్నింగ్స్‌లో హైలైట్ గా నిలిచింది. దీంతో రస్సెల్ నైట్ రైడర్స్ టీమ్ 26 పరుగుల తేడాతో ఓడిపోయింది. బీపీఎల్‌లో రస్సెల్ ఆకట్టుకోలేకపోయాడు. రైడర్స్ 85 పరుగులకే ఆలౌట్ అయింది. ఇందులో రస్సెల్ కేవలం నాలుగు పరుగులకే ఆలౌట్ అయ్యాడు. అలాగే, బౌలింగ్ లో కూడా మంచి ప్రదర్శన ఇవ్వలేకపోయాడు. ఒకే ఓవర్ లో 14 పరుగులు ఇచ్చాడు. రస్సెల్ జట్టుపై టైగర్స్ తొమ్మిది వికెట్ల తేడాతో గెలిచింది. 2025లో అబుదాబి నైట్ రైడర్స్ తరపున ఆండ్రీ రస్సెల్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. అతను 10 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసి 18.57 సగటుతో కేవలం 130 పరుగులు మాత్రమే చేశాడు. కుడిచేతి వాటం పేసర్ మూడు ఇన్నింగ్స్‌లలో బౌలింగ్ వేసి 11.42 దారుణమైన ఎకానమీ రేటుతో కేవలం రెండు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఆండ్రీ రస్సెల్‌ఐ కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతున్నాడు.

# ఆ టీమిండియా స్టార్ కు 'ఇగో' ఎక్కువ



ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో సాంజూ శాంసన్ పేలవ ప్రదర్శన కొనసాగింది. అతని నుంచి భారీ ఇన్నింగ్స్ ఆశించిన టీమిండియాకు నిరాశే ఎదురైంది.భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను భారత జట్టు 4-1 తేడాతో గెలుచుకుంది. ఈ సిరీస్‌లో భారత జట్టు వైస్ కెప్టెన్ సంజు శాంసన్ బ్యాటింగ్ దారుణంగా ఉంది. అతని నుంచి భారీ ఇన్నింగ్స్ లను ఆశించారు. కానీ ఫలితం రాలేదు. సంజు శాంసన్ 5 మ్యాచ్‌ల్లో కేవలం 51 పరుగులు మాత్రమే చేశాడు. ఈ 5 మ్యాచ్‌ల్లోనూ అతను ఒకే రకమైన షాట్ పిచ్‌పై ఔటయ్యాడు.అంటే మొదటి మూడు మ్యాచ్‌లలో ఆర్చర్ వేసిన షార్ట్ పిచ్‌లకు, 4వ మ్యాచ్‌లో మమ్మత్ వేసిన షార్ట్ పిచ్‌లకు, 5వ మ్యాచ్‌లో మార్క్ వుడ్ వేసిన షార్ట్ పిచ్ బంతులకు సంజూ శాంసన్ ఔట్ అయ్యాడు. సంజూ ఇలాంటి బంతులను ఆడుతూ నేరుగా ఫీల్డర్ చేతిలో కొట్టి పెవిలియన్‌కు తిరిగి వచ్చాడు. ఈ 5 మ్యాచ్‌లలో అతను ఒక్క ఆటలోనూ షాట్-పిచ్ బంతితో చేసిన తప్పుల దిక్కుకునే ప్రయత్నం చేయలేదు.ఈ సిరీస్‌లో సంజూ శాంసన్ తనకు లభించిన ప్రతి అవకాశాన్ని వృధా చేసుకున్నాడని చెప్పాలి. అతను ఇప్పటికే టెస్ట్‌లు, వన్డేల టీమ్ లో చోటుకోల్పోయాడు. ఇప్పుడు అతను టీ20 మ్యాచ్‌ల్లో పేలవంగా ఆడుతున్నందున, అతను భారత జట్టులోకి వచ్చే అవకాశాలు చాలా తక్కువ. ఇంగ్లాండ్ వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీలో సంజు శాంసన్ లేదు. సంజూను జట్టులోకి తీసుకోకపోవడంతో చాలా మంది భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తీవ్రంగా విమర్శలు గుప్పించారు. అయితే, ఇప్పుడు సంజూ ఫామ్ చూసి అతనిపై విమర్శలు చేయడం మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే తమిళనాడుకు చెందిన భారత మాజీ కెప్టెన్, మాజీ బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ కృష్ణమాచారి శ్రీకాంత్ కూడా సంజూ శాంసన్ ను టార్గెట్ చేశాడు. అతనికి ఇగో ఎక్కువంటూ హాట్ కామెంట్స్ చేశారు. తన యూట్యూబ్ ఛానెల్‌లో శ్రీకాంత్ మాట్లాడుతూ, "ఇంగ్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో బాగా బ్యాటింగ్ చేయడంలో విఫలమైన తర్వాత సంజు శాంసన్ భారత జట్టులోకి రావడం కష్టం" అని అన్నారు.అలాగే, "ఇంగ్లాండ్ తో జరిగిన ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్‌లో సంజూ శాంసన్ వరుసగా 5వ సారి అదే షాట్‌తో ఔటయ్యాడు. అతను తన అహాన్ని చూపించడానికి ప్రయత్నిస్తున్నాడని నేను అనుకుంటున్నాను. అతను ఎన్నిసార్లు షార్ట్ బాల్ లో అవుట్ అయినా, 'వద్దు, వద్దు, నేను ఈ షాట్ ఆడతాను' అని తన అహంకారంతోనే వెళ్ళాడు. అతను తన అహంకార యాత్రకు వెళ్తున్నాడా? లేక భారత జట్టులో స్థానం కోసం పోరాడుతున్నాడా? ఇది తెలియదంటూ" ఘాటు వ్యాఖ్యలు చేశాడు. "ఈ సిరీస్‌లో సంజూ శాంసన్ వరుసగా 5వ సారి అదే షాట్‌తో ఔటయ్యాడు. అతను తన అహాన్ని చూపించడానికి ప్రయత్నిస్తున్నాడని నేను అనుకుంటున్నాను. అతను ఎన్నిసార్లు షార్ట్ బాల్ లో అవుట్ అయినా.. అదే తరహా షాట్ ను ఆడుతున్నాడు. దానిని నుంచి ఏం నేర్చుకోవడం లేదు. అతనికి అహం ఎక్కువతోనే ఇలా ఆడాడు" అని కామెంట్స్ చేశాడు.

"ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులోకి అతన్ని ఎందుకు ఎంపిక చేయలేదని మనం ఇదివరకు మాట్లాడుకున్నాము. అది చాలా చాలా బాధాకరం విషయం... నేను నిరాశ చెందాను. కానీ ఇప్పుడు సంజూ శాంసన్ ఆడుతున్న తీరును చూస్తే అతనికి నమస్తే చెప్పి ఇంటికి పంపేయవచ్చు. అలాగే, యశస్వి జైస్వాల్ తిరిగి వచ్చాడు. ఇక నుంచి అతను టీ20 మ్యాచ్ లు కూడా ఆడుతూనే" ఉంటాడని కృష్ణమాచారి శ్రీకాంత్ చెప్పాడు. సంజూ శాంసన్ ఫామ్ లో లేకపోవడం తనను కలవరపెడుతోందని టీమిండియా మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నారు. ప్రస్తుతం అతను ఈ పరిస్థితి నుంచి బయటపడే మార్గం కనుక్కోవడం చాలా ముఖ్యమైన విషయమని చెప్పాడు. ప్రతిసారి ఒకేరకమైన బాల్ కు ఔట్ అవుతుంటే దానిని అధిగమించే ట్రిక్స్ ను నేర్చుకోవాలని తెలిపారు. సంజూ శాంసన్ ఈ విషయంలో మనస్సు పెట్టాలని సూచించాడు. ఇంగ్లాండ్ పై టీ20 సిరీస్ ను గెలిపించిన కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ పై ప్రశంసలు కురిపించాడు అశ్విన్. "సూర్యకుమార్ యాదవ్ చాలా అనుభవజ్ఞుడైన వ్యక్తి. అతనికి చాలా సామర్థ్యం ఉంది. అతను భారత బ్యాటింగ్‌లో మార్పు తీసుకొచ్చాడని, దారి చూపించాడని చెప్పవచ్చు. కానీ అతను కొంత సమయం కేటాయించి తన విధానాన్ని మార్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది" అని ఆయన అన్నాడు.

# భారత్-ఇంగ్లండ్ వన్డే సిరీస్.. లైవ్ స్ట్రీమింగ్ ఫుల్ డీటెయిల్స్ మీ కోసం..




ఛాంపియన్స్ ట్రోఫీకి సమయం దగ్గర పడుతోంది. అన్ని జట్లు ఈ టోర్నీకి ముందు పలు వన్డేలు ఆడుతూ వాతావరణాన్ని హీటెక్కిస్తున్నాయి. ఇన్నాళ్లూ టెస్టులు, టీ20లు ఆడుతూ సైలెంట్‌గా ఉన్న టీమిండియా కూడా ఒకేసారి టాప్ గేర్ వేసి బరిలోకి దిగుతోంది. ఇంగ్లండ్ జట్టుతో ఫిఫ్టీ ఫిఫ్టీ ఫైట్‌కు రెడీ అవుతోంది. ఫిబ్రవరి 6వ తేదీ నుంచి ఈ రెండు టీమ్స్ మధ్య వన్డే సిరీస్ మొదలవనుంది. ఈ సిరీస్‌లో గెలవడంతో పాటు చాంపియన్స్ ట్రోఫీకి ముందు దీన్ని సన్నాహకంగా వాడుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు అలవాటు పడటమే కాదు.. స్క్వాడ్‌ను పూర్తి స్థాయిలో పరీక్షించుకోవడం, వ్యూహాలకు పదును పెట్టడానికీ దీన్ని సదవకాశంగా భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఇంట్రెస్టింగ్ సిరీస్ ఎక్కడ లైవ్ స్ట్రీమింగ్ కానుందో ఇప్పుడు చూద్దాం.. షెడ్యూల్ ఇదే..భారత్-ఇంగ్లండ్ వన్డే సిరీస్ ఫిబ్రవరి 6న స్టార్ట్ కానుంది. ఈ మ్యాచ్‌కు నాగ్‌పూర్‌లోని వీసీఏ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు మ్యాచ్ స్టార్ట్ అవుతుంది. ఫిబ్రవరి 9వ తేదీన రెండో వన్డే జరగనుంది. కటక్‌లోని బారాబతి స్టేడియం ఈ మ్యాచ్‌ను హోస్ట్ చేయనుంది. ఆ మ్యాచ్ కూడా మధ్యాహ్నం 1.30 గంటలకే మొదలవుతుంది. సిరీస్‌లోని చివరి వన్డే ఫిబ్రవరి 12న జరగనుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఈ మ్యాచ్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మ్యాచ్ కూడా మిగతా వన్డేల మాదిరిగానే మధ్యాహ్నం 1.30 గంటలకు స్టార్ట్ అవుతుంది. అన్ని మ్యాచులు స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ 18 నెట్‌వర్క్ చానల్స్‌లో ప్రత్యక్ష ప్రసారం అవుతాయి.అందులోనే స్ట్రీమింగ్!ఇండియా-ఇంగ్లండ్ వన్డే సిరీస్ మ్యాచులను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ యాప్‌లో లైవ్ స్ట్రీమింగ్ చూడొచ్చు. డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ వెబ్‌సైట్‌లో కూడా ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించొచ్చు. ఇక స్క్వాడ్స్ విషయానికొస్తే.. ఈ సిరీస్ కోసం రోహిత్ శర్మ సారథ్యంలో 14 మంది సభ్యుల టీమ్‌ను ప్రకటించింది బీసీసీఐ. ఈ జట్టులో హిట్‌మ్యాన్‌తో పాటు శుబ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ ఉన్నారు. వీళ్లతో పాటు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్ కూడా స్క్వాడ్‌లో ఉన్నారు. వీళ్లలో నుంచి ప్లేయింగ్ ఎలెవన్‌ను చూడాలి.

# ఫిబ్రవరి 11 నుంచి షురూ !

చైనాలోని కింగ్‌డావోలో ఫిబ్రవరి 11 నుంచి బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్స్ ప్రారంభం కానుంది. కాగా, ఫిబ్రవరి 11 నుంచి 16వ తేదీ వరకు జరుగనున్న ఈ టోర్నీలో పాల్గొనే షట్లర్లను భారత బ్యాడ్మింటన్ సమాఖ్య (బీఏఐ) ఇప్పటికే ఎంపిక చేసింది.



రెండుసార్లు ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు, పారిస్ ఒలింపిక్స్ సెమీ-ఫైనలిస్ట్ లక్ష్యసేన్ 14 మంది సభ్యుల భారత జట్టుకు నాయకత్వం వహించనున్నారు. 2023 టోర్నీలో భారత జట్టు కాంస్య పతకం గెలుచుకుంది. సింధు, లక్ష్యసేన్‌లతో పాటు ఆసియా క్రీడల బంగారు పతక విజేతలు సాత్విక్ సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, ఒలింపియన్ హెచ్ఎస్ ప్రణయ్ తదితరులు ఈ జట్టులో ఉన్నారు.భారత జట్టు..పురుషులు: లక్ష్యసేన్, హెచ్ఎస్ ప్రణయ్, సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి, ధ్రువ్ కపిల, ఎంఆర్ అర్జున్, కె.సతీష్ కుమార్‌మహిళలు: పీవీ సింధు, మాళవిక బన్సోద్, గాయత్రి గోపీచంద్, ట్రీసా జాలీ, అశ్వినీ పొన్నప్ప, తనీషా క్రాస్టో, ఆద్యా వరియాత్

# హైదరాబాద్ కు చేరుకున్న వరల్డ్ కప్ సెన్సేషన్



**హైదరాబాద్ :** మలేసియాలోని కౌలాలంపూర్‌లో జరిగిన అండర్-19 మహిళల టీ20 వరల్డ్‌కప్‌లో తెలుగు అమ్మాయి గొంగడి త్రిష అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్న విషయం తెలిసిందే. టోర్నమెంట్ ఆసాంతం రాణించిన త్రిష ఆల్‌రౌండర్ ప్రదర్శనతో భారత్‌కు రెండోసారి ప్రపంచకప్ అందించడంతో పాటు 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ'గాను నిలిచింది.భారత జట్టు అండర్-19 వరల్డ్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించిన త్రిష తాజాగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆమెకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహన్ రావు స్వాగతం పలికారు.ఆమెతో పాటు క్రికెటర్ ధ్రితి కేసరి, హెడ్ కోచ్ నుషిన్, ట్రైనర్ షాలిన్ కూడా అదే విమానంలో వచ్చారు.. వారికి సైతం సాదరపూర్వక స్వాగతం లభించింది. త్రిషను ఆదర్శంగా తీసుకుని మిగతా క్రికెటర్లు రాష్ట్రం నుంచి సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు.ఇక ఈ వరల్డ్ కప్ లో త్రిష మొత్తం 309 పరుగులు చేసింది. బౌలింగ్ లో 7 వికెట్లు తీసి సత్తా చాటింది. అంతేగాక ఈ టోర్నీలో నమోదైన ఏకైక శతకం చేసింది కూడా మన త్రిషనే. కాగా, త్రిష స్వస్థలం తెలంగాణలోని భద్రాచలం. రెండేళ్ల వయసుకే బ్యాట్ పట్టిన త్రిష 9 ఏళ్లకే హైదరాబాద్ అండర్-16 జట్టుకు ఆడి సత్తా చాటింది. ఆ తర్వాత అండర్-23 కేటగిరీలోనూ ఆడింది. 19 ఏళ్లకే స్టార్ క్రికెటర్‌గా, టీమిండియాలో కీలక ప్లేయర్‌గా ఎదిగిన త్రిష భవిష్యత్తులో భారత జట్టుకు సారథ్యం వహించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

# స్టార్ క్రికెటర్ రిటైర్మెంట్.. చాంపియన్స్ ట్రోఫీకి ముందు షాకింగ్ డెసిషన్



శ్రీలంక సీనియర్ బ్యాటర్ దిముత్ కరుణరత్నే సుదీర్ఘ కెరీర్‌కు గుడ్‌బై చెప్పేశాడని తెలుస్తోంది. ఇంటర్నేషనల్ క్రికెట్ నుంచి తాను తప్పుకుంటానని లంక బోర్డుకు అతడు సమాచారం అందజేశాడట. ఆస్ట్రేలియా జట్టుతో గాలె వేదికగా జరిగే టెస్టే అతడి కెరీర్‌లో ఆఖరి మ్యాచ్ అని సమాచారం. ఫిబ్రవరి 6వ తేదీన మొదలయ్యే ఈ టెస్ట్ కరుణరత్నేకు మైల్‌స్టోన్ మ్యాచ్ కానుంది. గాలె టెస్ట్ అతడి కెరీర్‌లో 100వది. అందుకే ఆటకు గుడ్‌బై చెప్పేందుకు ఇదే సరైన సమయమని కరుణరత్నే భావిస్తున్నట్లు తెలుస్తోంది. అతడి రిటైర్మెంట్ నిర్ణయంపై అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.స్తంభంలా నిలబడిపోయాడు!కుమార సంగక్కర, మహేళ జయవర్ధనే, సనత్ జయసూర్య లాంటి దిగ్గజాల నిష్క్రమణ తర్వాత శ్రీలంక బ్యాటింగ్‌కు మూలస్తంభంగా నిలిచాడు కరుణరత్నే. పరుగుల వరద పారిస్తూ ఎన్నో మ్యాచుల్లో లంకను గెలిపించాడు. చాలా మ్యాచుల్లో టీమ్‌ను ఓటమి కోరల్లో నుంచి బయటపడేశాడు. అయితే గత కొన్నాళ్లుగా ఫామ్ కోల్పోయి ఇబ్బంది పడుతున్నాడు కరుణరత్నే. 14 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు గుడ్‌బై చెప్పేందుకు అదే కారణమై ఉండొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక, కెరీర్‌లో 99 టెస్టులు ఆడిన ఈ బ్యాటర్.. 7172 పరుగులు చేశాడు. ఇందులో 16 సెంచరీలు, 39 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. 50 వన్డేల్లో 1316 పరుగులు చేశాడు. ఇందులో ఒక శతకం, 11 అర్ధశతకాలు ఉన్నాయి. అతడి నిష్క్రమణ లంక క్రికెట్ మీద తీవ్ర ప్రభావం చూపుతుందనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లోటును ఎలా భర్తీ చేస్తారో చూడాలి.

# ఈగో తగ్గించుకోకపోతే కెరీర్ ఫినిష్.. సంజూపై వరల్డ్ కప్ హీరో సీరియస్



భారత టీ20 జట్టు ఓపెనర్ సంజూ శాంసన్ ఒక్కసారిగా ఫామ్ కోల్పోయాడు. నిన్న మొన్నటి వరకు బ్యాక్ టు బ్యాక్ సెంచరీలతో అతడు అదరగొట్టాడు. ఇంగ్లండ్‌తో సిరీస్‌కు ముందు ఆడిన 5 టీ20ల్లో 3 శతకాలు బాదాడు. దీంతో అదే ఫామ్‌ను బట్లర్ సేన మీద కూడా కంటిన్యూ చేస్తాడని.. బిగ్ నాక్స్‌తో చెలరేగు తాడని అంతా భావించారు. కానీ ఒక్కసారిగా అతడి ఫామ్ పడిపోయింది. ఇంగ్లండ్‌తో జరిగిన ఐదు మ్యాచుల్లో కలిపి అతడు చేసిన పరుగులు 51. ఆ సిరీస్‌లో అతడి హయ్యెస్ట్ స్కోర్ 26. దీన్ని బట్టే శాంసన్ ఫెయిల్యూర్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అతడి బ్యాటింగ్‌పై తాజాగా ఓ వరల్డ్ కప్ హీరో స్పందించాడు. ఆయన ఏమన్నాడంటే..ఈగోనే కారణం!సంజూ శాంసన్ బ్యాటింగ్ ఫెయిల్యూర్‌కు అతడి ఈగోనే కారణమని 1983 ప్రపంచ కప్ హీరో కృష్ణమాచారి శ్రీకాంత్ అన్నాడు. ఈగో తగ్గించుకోకపోతే అతడి స్థానాన్ని యశస్వి జైస్వాల్ భర్తీ చేయడం ఖాయమన్నాడు. ఆల్రెడీ టెస్టుల్లో ఆడుతున్న జైస్వాల్.. చాంపియన్స్ ట్రోఫీ స్క్వాడ్‌కూ ఎంపికయ్యాడని గుర్తుచేశాడు. శాంసన్ ఇలాగే విఫలమవుతూ పోతే టీ20 టీమ్‌లో అతడి స్థానంలో జైస్వాల్ వచ్చేస్తాడని హెచ్చరించాడు శ్రీకాంత్. ఈగోకు పోయి అతడు కెరీర్ నాశనం చేసుకుంటున్నాడని సీరియస్ అయ్యాడు. షార్ట్ పిచ్ బంతులకు అదే రకమైన షాట్లు కొట్టి వరుసగా ఐదోసారి వికెట్ సమర్పించుకోవడం ఏంటని ఫైర్ అయ్యాడు.'సంజూ శాంసన్ గాడి తప్పినట్లు కనిపిస్తోంది. సిరీస్‌లో వరుసగా ఐదోసారి అతడు ఒకేరీతిలో ఔట్ అయ్యాడు. అదే షాట్ కొట్టి వికెట్ సమర్పించుకున్నాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మస్తాన్ సాయి కేసులో రోజుకో కొత్త ట్విస్ట్ చనిపోతానని బ్లాక్ మెయిల్



మస్తాన్ సాయి కేసులో రోజుకో కొత్త ట్విస్ట్ బయటపడుతోంది. లావణ్య ఫిర్యాదు మేరకు మస్తాన్ సాయిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేసారు. అయితే విచారణలో నివ్వెరపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే మస్తాన్ సాయి ఉరి వేసుకొని చనిపోతానంటూ మహిళల్ని బెదిరించిన వీడియో వైరల్ గా మారింది.మస్తాన్ సాయి వ్యవహారంలో బాధితులు ఒక్కొక్కరుగా బయటికి వస్తూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు. ఈ తరుణంలో పోలీసులకు కంప్లైంట్ చేయటానికి వెళుతుంటే.. ఫ్యాన్ కు ఉరి బిగించుకుని ఏడుస్తూ వీడియో కాల్స్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో వందల సంఖ్యలో మహిళలను వేధించిన మస్తాన్ సాయి.. వారందరినీ బ్లాక్ మెయిల్ చేస్తూ తన అరాచకాలు కొనసాగించాడు.వంద మందికి పైగా మహిళలను ట్రాప్ చేసిన మస్తాన్ సాయి.. వారిని అనుభవించడమే కాకుండా... వీడియోలను కూడా రికార్డ్ చేశాడు. ఆ వీడియోలతో బ్లాక్ మెయిల్ చేస్తూ పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. అయితే మస్తాన్ సాయితో లావణ్యకు ఎఫైర్ ఉందని రాజ్ తరుణ్ తో సహ పలువురు ఆరోపించారు. కానీ మస్తాన్ సాయి తనకు బెస్ట్ ఫ్రెండ్ అంటూ మొదట్లో చెప్పిన లావణ్య... చివరికి హార్డ్ డిస్క్ తో సహ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ బాగోతం హాట్ టాపిక్ గా మారింది.మహిళల ఫోన్ హ్యాక్ చేసి గూగుల్ అకౌంట్, గూగుల్ ఫొటోస్, ఐ క్లౌడ్ అకౌంట్స్ ను తన ఆధీనంలో పెట్టుకొని వారిని ఎదురు తిరగలేని స్థితికి తీసుకొచ్చాడని పోలీసులకు రాసిన లేఖలో పేర్కొంది. ఒక్కో అమ్మాయి దగ్గర ఒక్కో డ్రామా ప్లే చేస్తూ చచ్చిపోతానంటూ బెదిరించి వాళ్లు పోలీసుల వరకు వెళ్లకుండా చేశాడు అంటూ ఫైర్ అయ్యింది.ఇక తనపై కూడా అత్యాచారం చేసినట్లు ఆరోపించిన లావణ్య.. హార్డ్ డిస్క్ ఇవ్వనందుకు తనను చంపే ప్రయత్నం చేసినట్లు వివరించారు.

# పెళ్లైన రెండు నెలలకే భర్తకు షాకిచ్చిన కీర్తి సురేష్..!





హీరోయిన్ కీర్తి సురేష్ పెళ్లి ఘనంగా జరిగిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 12న అతి కొద్దిమంది సమక్షంలో కీర్తి సురేష్ వివాహం జరిగింది.తన ప్రియుడు ఆంటోనినే కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. తన 15 ఏళ్ల ప్రేమను పరిచయం చేస్తూ మహానటి కీర్తి సురేష్ సర్ ప్రైజ్ ఇచ్చింది. కాలేజ్ డేస్ నుంచే లవ్ స్టోరీ నడిపించిన కీర్తి తాను సినిమాల్లోకి వచ్చి స్టార్ హీరోయిన్ అయినా కూడా ఆ ప్రేమను కొనసాగించింది. తమ ప్రేమను పెళ్లిగా మార్చుకుంది కీర్తి సురేష్. కొద్ది రోజుల క్రితమే తన ప్రేమికుడు ఆంటోనితో కీర్తి తన లవ్ కన్ఫర్మ్ చేసింది. మొత్తానికి గోవాలో డిసెంబర్ 12న ప్రేమించిన ప్రియుడుని కీర్తి సురేష్ వివాహం చేసుకుంది. డిసెంబర్ 11-12 తేదీల్లో గోవాలో వీరి డెస్టినేషన్ వెడ్డింగ్ జరిగింది. పెళ్లికి సంబంధించిన పనులన్నీ కీర్తి సురేష్ దగ్గరుండి చూసుకుంది. మొదట హిందూ సంప్రదాయం ప్రకారం పెళ్లి చేసుకున్న కీర్తి సురేష్, తర్వాత తన భర్త ఆంటోని సంప్రదాయం క్రిస్టియన్ మ్యారేజ్ చేసుకుంది. ఈ సందర్భంగా కీర్తి సురేష్ భర్తకు లిప్‌లాక్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లోని ఈ స్టేషన్లలో కొత్తగా 26 రైళ్లకు హాల్ట్ లు-వివరాలివే..! ఇక పెళ్లి తతంగం ముగియగానే కీర్తి సురేష్ తిరిగి తన సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది. ఈ ఏడాది కీర్తి బాలీవుడ్‌లో అడుగుపెట్టిన సంగతి తెలిసిందే.బాలీవుడ్ యంగ్ హీరో వరుణ్ ధావన్‌తో కలిసి బేబీ జాన్ అనే సినిమాలో నటించింది. అయితే గతేడాది చివర్లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌గా నిలిచింది. దీంతో కీర్తి సురేశ్‌కు నిరాశ తప్పలేదు. అయితే పెళ్లి తర్వాత కొన్నాళ్లు తాళిబొట్టుతో కనిపించింది కీర్తి సురేష్. బాంబ్ పేల్చిన నిర్మాలా సీతారామన్.. మళ్లీ పాత పన్ను విధానమే 5 5 5 5 మోడ్రన్ డ్రెస్‌లో కనిపించిన కీర్తి తన తాళిబొట్టును ప్రదర్శించేందుకు ఆసక్తిని కనబరిచింది.కీర్తి సురేష్ మోడ్రన్ అమ్మాయే అయినా ఇలా తాళిబొట్టును గౌరవించడాన్ని చాలామంది ప్రశంసించారు.అయితే ఇప్పుడు మెడలో తాళిబొట్టుతో కనిపించకుండా అమ్మడు దర్శనం ఇచ్చింది. ఈ మధ్య భర్తతో కలిసి చేసిన ఫొటోషూట్‌ను తన సోషల్ మీడియాలో కీర్తి సురేష్ షేర్ చేయడం జరిగింది. ఈ ఫొటోల్లో కీర్తి మెడలో తాళిబొట్టు లేకుండ కనిపించింది. దీంతో నెటిజన్లు ఆమెపై గట్టిగానే విమర్శలు గుప్పిస్తున్నారు. రెండు నెలలకే మెడలో తాళిబొట్టు బరువైందా అంటూ కీర్తి సురేష్‌ను నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

## ఒకే రోజు హీరోగా.. విలన్ గా.. ఎవరీ రాగ్ మయూర్..?

దర్శకుడు శంకర్, యాక్షన్ హీరో అర్జున్ కాంబోలో వచ్చిన 'ఒకే ఒక్కడు' మూవీలో అర్జున్ ఒక్కరోజు ముఖ్యమంత్రిగా అందర్నీ అలరిస్తాడు. ఇప్పుడు యువ నటుడు రాగ్ మయూర్ కూడా ఒకే రోజు హీరోగా.. విలన్ గా అలరించాడు. అదెలాగా అని ఆలోచిస్తున్నారా..? ఆయన నటించిన సివరపల్లి వెబ్ సిరీస్, గాంధీ తాత చెట్టు సినిమా ఒకే రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. రెండు సినిమాల్లో వైవిధ్యభరితమైన నటనతో ఆకట్టుకున్నాడు రాగ్ మయూర్. ఆ మూవీస్ విశేషాలు తెలియాలంటే ఈ కథనం చదవాల్సిందే. ప్రస్తుతం టాలీవుడ్ లో యువనటుడు రాగ్ మయూర్ పేరు గట్టిగా వినిపిస్తోంది. అందరూ ఆయన గురించే మాట్లాడుకుంటున్నారు. "సినిమా బండి"తో మొదలైన రాగ్ మయూర్ ప్రస్థానం అంచలంచెలుగా సాగుతోంది. తాజాగా రిలీజైన "సివరపల్లి" వెబ్ సిరీస్ లో ఆయన హీరోగా మెరిశారు. "పంచాయత్" అనే హిందీ వెబ్ సిరీస్ ఆధారంగా తెలుగులో "సివరపల్లి" అనే వెబ్ సిరీస్ ను తెరకెక్కించారు.





ఇది రీమేక్ అయినా.. ఎక్కడా హిందీ సీన్లు రిపీట్ కాకుండా జాగ్రత్తగా తీశారు. తెలంగాణలో ఓ పల్లెలో జరిగిన కథగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. %సూశ్రీంశీ =ముు% తెలంగాణకు శుభవార్త చెప్పిన మోదీ, దశ తిరిగినట్టే ఇంజినీరింగ్ పూర్తి చేసి అమెరికా వెళ్లి ఉద్యోగం చేయాల్సిన ఓ యువకుడు పంచాయతీ కార్యదర్శిగా మారితే..? సివరపల్లి అనే గ్రామంలో ఆ యువకుడు ఎలాంటి ఇబ్బందులు పడ్డాడు అనేదే కథ. ఈ వెబ్ సిరీస్ లో పంచాయతీ కార్యదర్శిగా రాగ్ మయూర్ నటన ఆకట్టుకుంది. ఆయన చాలా సహజంగా నటించి నవ్వులు పూయించాడు. ఇక అదే రోజు "గాంధీ తాత చెట్టు" మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సుకుమార్ కుమార్తె సుకృతి ప్రధాన పాత్రలో నటించింది. ఈ సినిమాలోనూ రాగ్ మయూర్ గ్రే క్యారెక్టర్ తో మెప్పించాడు. ఇండస్ట్రియలిస్ట్ గా రాగ్ మయూర్ నటన అందర్నీ ఆకట్టుకుంది. మూవీలో ఆయన నిడివి తక్కువే అయినా క్లైమాక్స్ లో ఆయన సీన్స్ ఉండటంతో బాగా ప్లస్ అయింది. ఇలా ఒకేరోజు రిలీజైన సినిమాల్లో భిన్న పాత్రలతో రాగ్ మయూర్ అంచలంచెలుగా ఎదుగుతున్నాడు. ఇప్పటికే గీతా ఆర్ట్స్ బ్యానర్ లో రాగ్ మయూర్ ఓ మూవీ చేస్తున్నారు. దీనితోపాటు "పరదా", "గరివిడి లక్ష్మీ" సినిమాలూ చేస్తున్నాడు.

# కోర్టు మెట్లు ఎక్కిన ఐశ్వర్య రాయ్..అనుకున్నదే అయిందిగా..!







ఐశ్వర్య రాయ్ అంటే కేవలం ఒక పేరు మాత్రమే కాదు, భారతీయ సినీ పరిశ్రమలో ఒక బ్రాండ్. ఆమె అందం, అభినయం, కెరీర్ అంతా కలిపి ఆమెను ఒక ప్రత్యేక స్థానానికి తీసుకెళ్లాయి.1994లో విశ్వసుందరిగా ఎంపికైన ఐశ్వర్య రాయ్, తన అందంతో ప్రపంచాన్ని మంత్రముగ్ధులను చేసింది. ఆమె విజయం భారతీయ మహిళలకు ఒక స్ఫూర్తిగా నిలిచింది.విశ్వసుందరిగా గెలిచిన తర్వాత, ఐశ్వర్య రాయ్ సినీ రంగంలోకి అడుగుపెట్టింది. తమిళం, హిందీ సినిమాల్లో నటించి, తన అభినయ ప్రతిభను చాటుకుంది.
ఆమె నటించిన చాలా సినిమాలు బాక్సాఫీస్ వద్ద విజయవంతమయ్యాయి. దేవదాస్ చిత్రంలో ఐశ్వర్య రాయ్ పోషించిన పాత్ర ఆమెకు ఎంతో గుర్తింపు తెచ్చిపెట్టింది.జోధా అక్బర్ చిత్రంలో మొగల్ చక్రవర్తి అక్బర్ భార్య జోధాబాయి పాత్రను అద్భుతంగా పోషించింది.సల్మాన్ ఖాన్‌తో కలిసి నటించిన జై హెూ చిత్రం కూడా ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది.ఐశ్వర్య రాయ్ బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్‌ను వివాహం చేసుకుంది. వీరికి ఆరాధ్య అనే కూతురు ఉంది.ఇదిలా ఉంటే ఐశ్వర్య రాయ్ కూతురు ఆరాధ్య గురించి గత కొంతకాలంగా తప్పుడు ప్రచారం జరుగుతోంది.కొన్ని వెబ్‌సైట్స్ ఆరాధ్య ఆరోగ్యం గురించి తప్పుడు కథనాలతో పాటు, అవాస్తవాలను ప్రసారం చేస్తున్నారంటూ గతంలో ఐశ్వర్య రాయ్ కుటుంబం ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై అభిషేక్ బచ్చన్ కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్ట్.. చిన్నారిని గౌరవంగా చూడాలని, ఆరోగ్యానికి సంబధించిన తప్పు వార్తలను పబ్లిష్ చేయరాదని మండిపడింది.

# ఐటీ కార్యాలయంలో దిల్ రాజు



హైదరాబాదులోని ఐటీ కార్యాలయానికి సినీ నిర్మాత దిల్ రాజు వెళ్లారు. ఇటీవల ఆయన ఇంట్లో ఐటీ సోదాలు జరిగిన సంగతి తెలిసిందే. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని ఆయనకు ఐటీ అధికారులు నోటీసులిచ్చారు.
ఈ క్రమంలో డాక్యుమెంట్లు, బ్యాంకు పత్రాలను తీసుకుని ఆయన ఐటీ కార్యాలయానికి చేరుకున్నారు. సంక్రాంతి సందర్భంగా దిల్ రాజు సినిమాలు రెండు విడుదలయ్యాయి. ఈ క్రమంలోనే ఆయనపై ఐటీ దాడులు జరిగాయి. ఆయనతో పాటు పలువురు దర్శక నిర్మాతల ఇళ్లలో కూడా సోదాలు జరిగాయి.

# ఇలాంటి సినిమా ఇండియాలో రాలేదు.. !



ప్రపంచవ్యాప్తంగా సినిమా లవర్స్ ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఈ సినిమా ఇంకా సెట్స్ పైకి వెళ్లకుండానే రూ. 2000కోట్ల బొమ్మ అంటూ అటు ఘట్టమనేని ఫ్యాన్స్ తో మూవీ క్రిటిక్స్ లెక్కలేసుకుంటున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న గ్లోబల్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ కాబట్టి జక్కన్న ఏ రేంజ్ లో తీస్తారో అని సినీ ప్రియులు ఆసక్తిగా ఉన్నారు. ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంక చోప్రా ఓ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.అయితే ఆమె హీరోయిన్ పాత్ర చేస్తుందని వార్తలు వచ్చినప్పటికీ దీనిపై మూవీ టీమ్ ఎలాంటి అధికారిక సమాచారం ఇవ్వలేదు.ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోందన్న వార్తలు ఇప్పటికే ఫిలింనగర్ సర్కిల్ లో చక్కర్లు కొడుతున్నాయి.రాజమౌళి తండ్రి ప్రముఖ రచయిత విజయేంద్ర ప్రసాద్ ఈ సినిమాకు కథ అందించిన విషయం తెలిసిందే. ఎప్పటిలాగే భారీస్థాయిలో ఈ సినిమా స్టోరీని సిద్ధం చేసినట్లు ఆయన పలు ఇంటర్వ్యూల్లో తెలిపారు. దీంతో మూవీపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి.అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో విజయేంద్రప్రసాద్ కొన్ని ఆసక్తికరమైన విషయాలు మీడియాతో పంచుకున్నారు. 29 మూవీ కంప్లీట్ అడ్వంచర్ జోనర్ లో సాగుతుందని .. ఊహకు అందని ట్విస్టులు, మలుపులు ఈ సినిమాలో ఉంటాయన్నారు. ఈ మధ్యకాలంలో ఇండియాలో ఇలాంటి కథతో మూవీ రాలేదని అన్నారు.మహేష్ కెరీర్ లో ఇలాంటి సినిమా చేయడం ఇదే ఫస్ట్ అని అన్నారు. సినిమా కోసం చాలా కసరత్తు చేసి స్టోరీ రాసుకున్నట్లు విజయేంద్ర ప్రసాద్ వివరించారు.

# నెల రోజులు కాకుండానే ఓటీటీలో ప్రత్యక్షమైన 'గేమ్ ఛేంజర్'



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకొచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా మిక్స్‌డ్ టాక్‌ను సొంతం చేసుకుంది.కథ, కథనం ఏమీ బాలేదని ప్రేక్షకులు తేల్చేశారు. ఇక మెగా అభిమానులు సైతం ఈ సినిమాపై పెదవి విరిచారు. సినిమా ఏమాత్రం బాలేదని మెగా అభిమానులు విమర్శలు గుప్పించారు.సరైన కథతో సినిమాను తెరకెక్కించడంలో దర్శకుడు శంకర్ ఘోరంగా ఫెయిల్ అయ్యారనే మాటలు వినిపిస్తున్నాయి. తెలిసిన కథే అయినప్పటికీ, కథను నడిపించడంలో వైవిధ్యం లేకపోవడం సినిమాకు మైనస్‌గా మారింది. ముఖ్యంగా సెకండాఫ్ సినిమాకు మరింత మైనస్‌గా మారిందనే అభిప్రాయం ప్రేక్షకుల నుంచి వ్యక్తం అయింది. దీంతో మెగా అభిమానులు దర్శకుడు శంకర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రామ్ చరణ్ తన పాత్రకు న్యాయం చేసినప్పటికీ, దర్శకుడు శంకర్ తన మార్క్ చూపించలేకపోయారని మెగా అభిమానులు ఫైర్ అవుతున్నారు. 'నానా హైరానా' సాంగ్ కూడా సినిమాలో పెట్టకపోవడాన్ని అభిమానులు తప్పుపట్టారు.దీంతో గేమ్ ఛేంజర్ మూవీ 15 రోజుల్లో బాక్సాఫీస్ వద్ద రూ. 129.01 వసూలు చేసినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. దీని ఫలితంగానే "గేమ్ ఛేంజర్" బాక్సాఫీస్ వద్ద దారుణ ఫలితాన్ని చవి చూసింది.రూ.450 కోట్ల రూపాయిలతో భారీ బడ్జెట్‌తో 'గేమ్ ఛేంజర్'ను నిర్మించారు. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప ఈ సినిమాకు భారీ నష్టాలు తప్పేలా కనిపించడం లేదు.ఎంత తీసేసిన ఈ సినిమా రూ.250 కోట్లకు పైగానే నష్టాలను మిగిల్చేలా కనిపిస్తోంది. గేమ్ ఛేంజర్ విషయానికి వస్తే.. ఫిబ్రవరి 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో కానుంది. దీనికి సంబంధించి అమెజాన్ ప్రైమ్ కీలక ప్రకటన చేసింది. బాక్సాఫీస్ వద్ద దారుణ ఫలితాన్ని చవి చూసిన గేమ్ ఛేంజర్, ఓటీటీలో ఎలాంటి ఫలితాన్ని రాబడుతుందో చూడాలి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861